ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 24 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 126 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### బంగారం, వెండిలపై సుంకం తగ్గింపు

భారీగా తగ్గిన బంగారం ధరలు

బడ్జెట్ ప్రకటనతో 4వేలు తగ్గిన బంగారం



# కొన్ని మెరుపులు..మరికొన్ని విరుపులు..

**కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలు**
**9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్**
**వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తూ నిర్ణయం**
**నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై దృష్టి**
**స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు**
**మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు**
**పన్ను ఆదాయంఅంచనా రూ.28.83 లక్షల కోట్లు**
**ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా**
**అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు**
**అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు కేటాయింపు**
**పోలవరం పూర్తిచేసేందుకు వాగ్దానం**
**బీహార్‌లో మౌళిక వసతుల కల్పనలకు భారీగా కేటాయింపులు**
**బంగారం, ఫోన్స్ యాక్సరీస్‌పై సుంకాలు తగ్గింపు**



న్యూఢిల్లీ,జూలై23: కొన్ని మెరుపులు..మరికొన్ని విరుపులు.. కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలతో ఎప్పటిలాగే ఉద్యోగుల ఇన్‌కమ్ ట్యాక్స్‌పై పెద్దగా సడలింపులు లేకుండా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశ పెట్టారు. కేంద్ర ప్రభుత్వం 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ప్రాధాన్య అంశాలను ఎంపిక చేసుకుంది. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన- నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన- ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాత తరం సంస్కరణలు- ఈ తొమ్మిది అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా

## బడ్జెట్‌లో తెలంగాణపై

# వివక్ష..కక్ష

**తెలంగాణ పదం లేకుండానే బడ్జెట్**
**పలుమార్లు ప్రధానికి కలిసి కోరినా గుండుసున్నా**
**తెలంగాణపై ఉన్న కక్షను బయట పెట్టుకున్న మోడీ**
**పోలవరం కోసం నిధులు ఇచ్చి...పాలమూరుకు ఇవ్వరా**
**విభజన చట్టంలో తెలంగాణకు ఎందుకీ అన్యాయం**
**తెలంగాణకు అన్యాయంపై అసెంబ్లీలో తీర్మానం**
**పార్లమెంటులో ఎంపిలు నిరసన తెలియచేస్తాం**
**కిషన్‌రెడ్డి రాజీనామా చేసి నిజాయితీ నిరూపించుకోవాలి**
**బడ్జెట్ కేటాయింపులపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు**

**హైదరాబాద్,జూలై23(అక్షరం న్యూస్):**
కేంద్రం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ 2047 బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష తో పాటు కక్షను కూడా ప్రదర్శించారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో ఎప్పుడూ ఇంతగా దగా జరగలేదన్నారు. తాము పలుమార్లు ప్రధానిని, కేంద్రమంత్రులను కలసి విన్నివించినా..ప్రధాని
మోడీ పెద్దన్నగా అండగా ఉండాలని కోరినా తీవ్ర నిర్లక్ష్యం చూపారని మండిపడ్డారు. దీనిపై రేపటి శాసనసభలో కేంద్రానికి వ్యతిరేకంగా తీర్మానం చేస్తామని అన్నారు. అలాగే తమ నిరసనలు కొనసాగిస్తా మని అన్నారు. 8 సీట్లు ఇచ్చిన తెలంగాణ ప్రజల పట్ల మోడీ కక్ష సాధింపు చర్యలకు దిగారని, ఇందుకు నిరసనగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం మంత్రులు పొన్నం పరభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులతో కలసి కేంద్ర బడ్జెట్‌పై ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్నే నిషేధించారని మండిపడ్డారు. 'మా ప్రభుత్వంలోని మంత్రులు 18 సార్లు దిల్లీకి వెళ్లారు. తెలంగాణకు అవసరమైన నిధులు ఇవ్వాలని స్వయంగా నేను ప్రధానికి విజ్ఞప్తి చేశా. కానీ, తెలంగాణ పదం పలకడానికి కేంద్రం ఇష్టపడటం లేదు. మొదటి నుంచి ప్రధాని మోదీ తెలంగాణ పట్ల కక్ష కట్టారు. ఇప్పటి వరకు ఆర్‌ఆర్‌ఆర్‌కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఏ రంగానికీ సహకారం అందించలేదు. వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగం కాదని ప్రధాని అనుకుంటున్నారు.
బడ్జెట్‌లో బిహార్, ఏపీని మాత్రమే పట్టించుకున్నారు. ఇతర రాష్ట్రాలను పట్టించుకోలేదు. 8 సీట్లు ఇచ్చి తెలంగాణ ప్రజలు భాజపా పట్ల వివక్ష చూపలేదు. 8 సీట్లు ఇవ్వడం వల్లే మోదీ ప్రధాని కుర్చీలో ఉన్నారు. తెలంగాణకు ఐఐఎం ఇవ్వలేమని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లేఖ రాశారు. అలాంటప్పుడు కేంద్రమంత్రిగా కిషన్‌రెడ్డి ఎందుకు కొనసాగుతున్నారు? కేంద్రమంత్రి పదవి కోసం కిషన్‌రెడ్డి.. తెలంగాణ



## కేసిఆర్ అసెంబ్లీకి వస్తారా..రారా?

ప్రస్తుతం రాజకీయా వర్గాల్లో ఇదే చర్చ

బిఆర్ఎస్ ఎల్పీ భేటీకి ఐదుగురు ఎమ్మెల్యేల డుమ్మా

**హైదరాబాద్,జూలై23(అక్షరం న్యూస్):**
ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా..? లేదా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది. అయితే ఈ సారి అసెంబ్లీకి వస్తారని జోరుగా ప్రచారం జరిగింది. మంగళవారం సమావేశాలు ప్రారంభమయ్యాయి. బీఏసీ సమావేశానికి ఆయనే హాజరవుతారని అంతా భావించారు. అయితే బీఆర్ఎస్ తరఫున మాజీ మంత్రులు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. సమావేశాల ఎజెండాపై చర్చించారు. అయితే కేసీఆర్ మాత్రం మధ్యాహ్నం తర్వాత తెలంగాణ భవన్ లో జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశానికి హాజరై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. కొందరు పార్టీ నేతలు మాత్రం బడ్జెట్ రోజు అసెంబ్లీకి వస్తారని చెబుతున్నారు. అయితే హరీశ్ రావు మీడియాతో చేసిన చిట్ చాట్ లో కేసీఆర్ అసెంబ్లీకి వస్తారో లేదో..? చెప్పం.. అది మా స్ట్రాటజీ అంటూ దాటవేశారు. మధ్యాహ్నం తర్వాత తెలంగాణ భవన్ లో ఎల్పీ మీటింగ్ నిర్వహించిన కేసీఆర్ తొమ్మిది అంశాలపై సభలో చర్చించాలని సూచించారు. అయితే ఈ సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది.



## బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**ఒక్క కేటాయింపు కూడా లేకపోవడం దారుణం**
**ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా మిగిలింది సున్నా**
**స్వీయ అస్తిత్వమే మనకు శ్రీరామరక్ష అన్న కెటిఆర్**

**హైదరాబాద్,జూలై23(అక్షరం న్యూస్):**
తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈసారికూడా ఏమైనా భారీగా నిధులు కేటాయిస్తారని ఆశించాం.. దక్కింది శూన్యం అని కేటీఆర్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై కేటీఆర్ స్పందిస్తూ.. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. రూ. 48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారు. తెలంగాణకు మరొకసారి దక్కింది గుండు సున్నానే అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విజన చట్టంలో దాదాపు 35 హామీల పైన నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అనేకసార్లు అభ్యర్థిస్తూ లేఖలు కూడా రాశాం. ములుగు యూనివర్సిటీకి అదనపునిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేవటం లేదు అని కేటీఆర్ తెలిపారు. ఐఐఎం సహా నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థలను ఇవ్వమని



# కొన్ని మెరుపులు..మరికొన్ని విరుపులు..

ఏడోసారి బడ్జెట్ ప్రవేశపెడుతూ.. ఈ అంశాలను ప్రకటించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్ సభలో ప్రవేశ పెట్టారు. తొమ్మిది సూత్రాల ఆధారంగా బడ్జెట్‌రూపకల్పన చేసినట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన, ఆవిష్కరణలు, తయారీ,సేవలు, తర్వాతతరం సంస్కరణలు.. ఈ తొమ్మిది సూత్రాల ప్రాధాన్యంగా తీసుకుని బడ్జెట్ రూపొందించినట్లు తన ప్రసంగంలో విత్త మంత్రి ప్రకటించారు. ఇక ఈ బడ్జెట్ మొత్తంలో వివిధ రంగాలన్నింటికి కలిపి రూ.48.21 లక్షల కోట్ల కేటాయింపులు చేశారు. అంటే స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు. ఇందులో మొత్తం ఆదాయాన్ని రూ.32.07 లక్షల కోట్లుగా, దానిలో పన్ను ఆదాయాన్ని రూ.28.83 లక్షల కోట్లుగా చూపించారు. ఈ ఏడాది ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా వేశారు. అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లుగా అంచనా కట్టారు. అదేవిధంగా నూతన పింఛన్ విధానంలో త్వరలో మార్పులు చేయనున్నట్లు తెలిపారు. బడ్జెట్‌లో రైతులు,యువతపై ఎక్కువ దృష్టి పెట్టారు. యూత్ కు 2 లక్షల కోట్లు కేటాయించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. మొబైల్స్, బంగారంపై కస్టమ్స్ డ్యూటీని తగ్గించారు. ఆదాయపు పన్ను శ్లాబులను సవరించారు. అయితే ఉద్యోగస్థులకు పెద్దగా ఉరట కల్పించలేక పోయారు. టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు 12 నెలల ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పించేనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్న్ షిప్ భత్యంగా నెలకు రూ.5000, వన్ టైమ్ అసిస్టెన్స్ కింద రూ. 6000 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇక కంపెనీలు ఇంటర్న్ షిప్ వ్యయంలో 12 శాతం భరించాల్సి ఉంటుంది. బీహార్, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూడా దృష్టి సారిస్తామని నిర్మలా సీతారామన్ అన్నారు. బీహార్ లో విమానాశ్రయాలు, మెడికల్ కాలేజ్ లు, క్రీడల మౌలిక వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆందప్రదేశ్ రాష్ట్రాలను అభివృద్ధి పరుస్తామన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15000 కోట్లను కేటాయించారు. మొబైల్ ఫోన్లపై, యాక్ససెరీలపై, ఛార్జర్స్ పై 15 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. ఉన్నత విద్య, దేశీయ సంస్థలకు రూ. 10 లక్ష ల కోట్లు కేటాయించారు. ఇకపోతే స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) లోటు 4.9 శాతం ఉండగలదన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 4.5 శాతం ఆర్థిక లోటుకే చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. వచ్చే రెండేళ్లలో కోటిమంది రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. కూరగాయల ఉత్పత్తి పెద్దఎత్తున చేపట్టేలా క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు భారీగా కేటాయింపులు చేశారు. ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో కోటి మంది రైతులు సేంద్రీయ వ్యవసాయంలోకి ప్రవేశించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యవసాయంలో స్థిరమైన పద్ధతులు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఉత్పత్తి పెంపుదలపై దృష్టి సారించామని.. ఆ దిశగా కార్యక్రమాలు చేపడతున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ తెలిపారు.అంతేకాదు.. వాతావరణ పరిస్థితులను తట్టుకునే, అధిక దిగుబడినిచ్చే ఉద్యానవన పంటలకు సంబంధించి 109 కొత్త వంగడాలను ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యసాయ రంగానికి కేటాయించిన రూ. రాష్ట్రాల భాగస్వామ్యంతో ప్రభుత్వం వ్యవసాయానికి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్టక్చుర్‌ను ప్రోత్సహిస్తుందని ప్రకటించారు. ఇక గ్రామీణాభివృద్ధి కోసం రూ. 2.66 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వ్యవసాయ ఉత్పాదతకు పెంపొందించడానికి, వాతావరణాన్ని తట్టుకోగల రకాలను అభివృద్ధి చేయడానికి వ్యవసాయ పరిశోధన శాలను ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం సమగ్ర సమీక్ష చేస్తుందన్నారు. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బ్జడెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. నూనెగింజల ఉత్పత్తి కోసం ఒక వ్యూహాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. రైతుల ఆదాయం పెంచడం, వ్యవసాయ విలువను పెంచడం దిశగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మద్దతుతో పంట అనంతర కార్యకలాపాలలో పెట్టుబడులను ప్రోత్సహించడం, పాడి రైతులకు సాధికారత, నానో-డిఎపిని అన్ని వ్యవసాయ-వాతావరణ మండలాలకు విస్తరించడం, 5 ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కుల ఏర్పాటు, ఆక్వాకల్చర్‌ను ప్రోత్సహించడానికి బ్లూ ఎకానమీ 2.0 ప్రారంభం, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన అమలును వేగవంతం చేయడం, 11.8 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి. చిన్న రైతును దృష్టిలో ఉంచుకుని ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టారు. చిరు ధాన్యాలను పండించడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడంపైనా ఫోకస్ పెట్టింది.భారతదేశ వ్యవసాయ రంగం వారసత్వ సమస్యలలో కొట్టుమిట్టాడు తూనే ఉంది. ఇప్పటికీ దేశ జనాభాలో అధిక శాతం మంది ప్రజలు దీనిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయినప్పటికీ, వ్యవసాయం సమర్థత లోపించి తక్కువ ఆదాయ వృత్తిగా మిగిలిపోయింది. వ్యవసాయ ఉపాధి అవకాశాలను సృష్టించడంతోపాటు వాణిజ్యీకరణ, వైవిధ్యీకరణ దిశగా పయనించాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. మధ్యతరగతి ప్రజలుపై ప్రధానంగా ఫోకస్ చేయడం జరిగిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దేశ వ్యాప్తంగా 4.1 కోట్ల మంది యువతీ, యువకులకు లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వం ఈ రంగాలపై దృష్టి సారిస్తుందని సీతారామన్ చెప్పారు. ఈ రంగాలలో పథకాలు, చర్యలు - ప్రస్తుతం ఉన్నవి, ప్రకటించబోయేవి అన్నింటికి కలిపి ఐదు సంవత్సరాల వ్యవధిలో రూ. 2 లక్షల కోట్ల నిధులను ఖర్చు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. ÷ూనున్న ఐదేళ్లలో 20 లక్షలమందికి నైపుణ్యాభివృద్ధి సంస్థల ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రాలకు అవసరమైన రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. భారతీయ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు 3 శాతం వడ్డీ రాయితీ కల్పిస్తామన్నారు. స్వయం ఉపాధి పొందుతున్న చేతివృత్తి మహిళలకు రుణ సాయం పెంచుతున్నట్లు ప్రకటించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఎంఎస్ఎంఈ క్లస్టర్లు నూతన సిడ్‌బీ బ్యాంకు బ్రాంచ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. ఎగుమతులు, ఎగుమతుల సేవలకు ప్రత్యేక ప్లాట్‌ఫాం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 500 పెద్ద కంపెనీల్లో కోటి మంది యువతకు ఉద్యోగాల కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలో బీహార్, ఆంధ్రప్రదేశ్‌లకు ఈ బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించారు. ఈ నేపథ్యంలో బుద్ధగయ, రాజ్‌గిర్, వైశాలి, దర్భంగాలలో రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు. బీహార్‌లో వివిధ రహదారుల ప్రాజెక్టుల కోసం రూ.26,000 కోట్లను బడ్జెట్ ప్రతిపాదించింది. బీహార్‌కు బహుపాక్షిక అభివృద్ధి సంస్థల సహాయంతో ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని చెప్పారు. బీహార్‌లో విమానాశ్రయాలు, వైద్య కళాశాలలు, క్రీడా మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. బీహార్‌లోని పీర్‌పైంటిలో 2400 మెగావాట్ల కొత్త పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడంతోపాటు విద్యుత్ ప్రాజెక్టులను రూ.21,400 కోట్లతో చేపట్టనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. రాష్ట్ర రాజధాని ఆవశ్యకతను గుర్తించి, బహుపాక్షిక ఏజెన్సీల ద్వారా ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ. 15,000 కోట్లు కేటాయించబడతాయన్నారు. పోలవరం నీటిపారుదల ప్రాజెక్టుకు నిధులు సమకూర్చి పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి తెలిపారు. ఈ క్రమంలో బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధప్రదేశ్‌ల సర్వతోముఖాభివృద్ధికి కేంద్రం 'పూర్వోదయ' పథకాన్ని కూడా తీసుకురానుంది. తూర్పు ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందని సీతారామన్ చెప్పారు.

## బడ్జెట్‌లో తెలంగాణపై

# వివక్ష..కక్ష

హక్కులను మోదీ వద్ద తాకట్టుపెట్టి ప్రజలను మోసం చేస్తున్నారు. పోలవరానికి నిధులిచ్చిన కేంద్రం.. పాలమూరు-రంగారెడ్డికి ఎందుకు నిధులు ఇవ్వట్లేదు?తెలంగాణపై కేంద్రం చూపించే వివక్ష మంచిది కాదు'అని సీఎం రేవంత్ అన్నారు. తెలంగాణకు ఎలాంటి కేటాయింపులు లేకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపిందని మండిపడ్డారు. తెలంగాణపై కేంద్రం కక్ష సాధించినట్లుందని.. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ' ప్రధాని తెలంగాణకు వస్తే స్వాగతం పలికి పెద్దన్న పాత్ర పోషించమని అడిగాను. పెద్దన్నలా ఉండాల్సిన ప్రధానికి ఇది సరికాదు. ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని నిధులు అడిగాం. ప్రధాని మోదీని నేనే మూడుసార్లు కలిసి అడిగాను. కేంద్ర, రాష్ట్ర సంబంధాలను మెరుగుపరుద్దామని ప్రధానితో చెప్పాను. అయినా తెలంగాణకు అన్యాయం జరిగింది. మా మంత్రులు కూడా కేంద్ర మంత్రులను కలిశారు. 18 సార్లు ఢిల్లీ వెళ్లి నిధులు ఇవ్వాలని కోరాం.. తెలంగాణ ఏర్పాటు పట్ల మోదీకి ఉన్న కక్షను మరోసారి చాటారు' అని రేవంత్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీకి ఎన్నిరకాలుగా కేటాయింపులు చేయాలో అన్ని రకాలుగా కేటాయించారు. ఏపీకి ఎందుకు నిధులు ఇస్తున్నారు..? అని మేం అడగడం లేదు. పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్టు ఏపీకి నిధులు కేటాయించారు. తెలంగాణ విషయంలో ఇంత కక్ష ఎందుకు?. గుజరాత్‌కు ఎలా నిధులు కేటాయించారో,మూసీకి అలా నిధులు కేటాయించామని ప్రధాని మోదీని అడిగాను. హైదరాబాద్‌కు నిధులు ఇస్తే దేశ ఎకానమికి ఉపయోగపడుతుందని మోదీకి వివరించాను. పదేండ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఐటీఐఆర్ కారిడార్ మరుగున పడింది. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ స్లోగన్ బోగస్ అని బీజేపీ నిరూపించింది. వికసిత్ భారత్‌లో మా రాష్ట్రం ఉండదా?' అని కేంద్రంపై రేవంత్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'కేంద్ర బడ్జెట్ కుర్చీ బచావో బడ్జెట్‌లాగా ఉంది. ఇంత కక్షపూరిత బడ్జెట్ గతంలో ఎప్పుడూ లేదు. తెలంగాణ ఓట్లు, సీట్లు మాత్రమే బీజేపీకి కావాలని ఎన్నికల ముందే చెప్పాను. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యత వహించి మోదీ మంత్రివర్గం నుంచి తప్పుకోవాలి. ప్రతి రాష్ట్రంలో ఐఐఎం ఉంది. తెలంగాణకి ఇవ్వండి అని లేఖ రాశాను. తెలంగాణకు ఐఐఎం ఇవ్వము అని ధర్మేంద్ర ప్రధాన్ మూడు రోజుల క్రితం లేఖ రాశారు. కేంద్ర బడ్జెట్ ఏపీ, బీహార్ కోసమే పెట్టినట్టు ఉంది. కుర్చీ లాలూచీలో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. మా ఎంపీలతో పార్లమెంట్‌లో నిరసన తెలియచేస్తాం. తెలంగాణకి అన్యాయం జరుగుతుంటే తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు చూస్తూ ఊరుకోరు. ఏపీ పునర్విభజన చట్టంలో ఏపీకి ఇవ్వాల్సిన అంశాలతో పాటు తెలంగాణకి ఇవ్వాల్సిన అంశాలు ఉన్నాయి. బడ్జెట్ సవరించే అవకాశం ఉంది. బడ్జెట్ సవరించి మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఫార్మా విలేజ్ నిర్మాణం కోసం నిధులు ఇవ్వాలి. బీజేపీ చేతకానీ తనం, బానిస మనస్తత్వం వల్ల తెలంగాణ అన్యాయం అవుతోంది' అని కేంద్రంపై రేవంత్ మండిపడ్డారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

మేము కోరినప్పటికీ ఒక్కటి కూడా ఇవ్వలేదు. తెలంగాణ నుంచి ముంబై- నాగపూర్, బెంగళూరు-చెన్నై వంటి మార్గాల్లో పారిశ్రామిక కారిడార్లకు నిధులు అడిగినప్పటికీ వాటి గురించి స్పందన లేదు. మెగా పవర్ లూమ్ క్లస్టర్‌తో పాటు నూతన హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని అడిగిన కూడా కేంద్రం స్పందించలేదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అడిగిన వాటిని కూడా పట్టించుకోలేదు. తెలంగాణకు మరోసారి ఈ కేంద్ర బడ్జెట్ దక్కింది గుండు సున్నా. తెలంగాణలో 16 స్థానాలను బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలకు ఇస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. 16 స్థానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు, బీహార్‌కి దక్కిన నిధులను చూసైనా తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలి. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అన్న విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. ఎందుకు ప్రాంతీయ శక్తులను బలోపేతం చేసుకోవాలో మరోసారి ఈ బడ్జెట్ తెలియ జేస్తోందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఒక్క మాట కూడా పార్లమెంట్‌లో మాట్లాడలేదు. ఇదే గులాబీ కండువా కప్పుకున్న ఎంపీలు పార్లమెంట్‌లో గనుక ఉంటే కేంద్ర వ్యతిరేక వైఖరిని గట్టిగా వ్యతిరేకించే వాళ్ళు. 8 మంది ఎంపీలను ఇచ్చినా బీజేపీ ప్రభుత్వం గుడ్డు సున్నా నిధులు ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారు. ఆంధ్రప్రదేశ్‌కు నిధులు ఎక్కువ ఇచ్చినందుకు మాకు ఏం బాధ లేదు. సోదర రాష్ట్రంగా వారికి వచ్చిన కేటాయింపులపైన, వారు బాగుండాలని కోరుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన ప్రతిసారి ఎక్కడ కూడా తెలంగాణ అనే పదం ప్రస్తావించలేదు. రాజధాని అమరావతి కోసం, పోలవరంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామని చెప్పారు. ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్లకు ప్రత్యేక నిధులు ఇస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన భారీ నిధుల పట్ల మాకు ఎలాంటి దుగ్ధలేదు.. సంతోషమే. కానీ ఆంధప్రదేశ్, బీహార్‌కు మాత్రమే ఇచ్చి మిగిలిన 26 రాష్ట్రాలను చిన్న చూపు చూడడం నిజంగా బాధాకరం. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన మీరు తెలంగాణ రాష్ట్ర డిమాండ్లను మాత్రం పట్టించుకోలేదు అని కేటీఆర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

## బంగారం, వెండిలపై సుంకం తగ్గింపు

**హైదరాబాద్,జూలై23):**

ఎన్డీయే ప్రభుత్వం మూడో దఫా తొలి బడ్జెట్‌లో బంగారం, వెండికి సంబంధించి కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించారు. దీంతో బంగారం ధర ఒక్కసారిగా పడిపోయింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ముగిసే సమయానికి బంగారం ధర 10 గ్రాములకు దాదాపు రూ.4000 తగ్గింది. ముంబైలో బంగారం ధర రూ.3531 తగ్గింది. పూణెలో బంగారం ధర రూ.3526 తగ్గింది. జలగావ్‌లో బంగారం ధర 3వేలు తగ్గింది. గోండియాలో బంగారం ధర రూ.400, వాషిమ్‌లో రూ.2800 తగ్గింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు బ్జడెట్‌లో బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో బంగారం, వెండి చౌకగా మారాయి. ఎందుకంటే దానిపై కస్టమ్స్ సుంకాన్ని 6శాతానికి తగ్గించారు. ఆ ప్రభావం వెంటనే బంగారం ధరలపై పడింది. బంగారం ధర రూ.4,000 తగ్గగా, వెండి ధర కూడా గణనీయంగా పడిపోయింది. ఓఅచీలో గోల్డ్ ఫ్యూచర్స్ ట్రేడింగ్ సమయంలో, మంగళవారం 10 గ్రాములకు రూ.72,850 స్థాయిని తాకింది. బంగారంపై కస్టమ్ డ్యూటీ తగ్గింపు ప్రకటన తర్వాత బాగా పడిపోయింది. ఇప్పుడు బంగారం ధర 10 గ్రాములు రూ.68,500 స్థాయికి చేరుకుంది.ఇది కూడా చదవండి: ః బీటణ।బి 2024: ఐదు కిలోల ఉచిత రేషన్ గడువు పెంపు.. ఎందుకో తెలుసా?ఓ వైపు బంగారం ధర తగ్గగా, మరోవైపు వెండి ధర కూడా పడిపోయింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో వెండి ధర రూ.89,015కి చేరగా, అకస్మాత్తుగా రూ.4,740 తగ్గింది. ఇప్పుడు కిలో వెండి ధర రూ.84,275 తగ్గింది.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకాన్ని 10 శాతం నుంచి 6 శాతానికి తగ్గించారు. ప్రాథమిక కస్టమ్ డ్యూటీ 5 శాతం, అగ్రి ఇన్‌ఫ్రా అండ్ డెవలప్‌మెంట్ సెస్ 1 శాతం. ఇది కాకుండా, ఎ÷-లాటినంపై ఇప్పుడు సుంకాన్ని 6.4 శాతానికి పెంచారు. దిగుమతి చేసుకునే ఆభరణాలపై కస్టమ్స్ సుంకాన్ని కూడా తగ్గించారు. బంగారం,వెండిపై కస్టమ్స్ సుంకం 6శాతానికి తగ్గించారు. ఇది దేశీయ ధరలను కూడా తగ్గించవచ్చు. ఇది బంగారం డిమాండ్‌ను పెంచుతుంది.

## కేసీఆర్ అసెంబ్లీకి వస్తారా..రారా?

జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అనారోగ్యం కారణంగా గైర్హాజరయ్యారు. ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న ఆలస్యంగా సమావేశానికి వచ్చారు. స్వయంగా పార్టీ చీఫ్ కేసీఆర్ హాజరైన సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు డుమ్మా కొట్టడం బీఆర్ఎస్ పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే, ఎల్పీ సమావేశానికి గైర్హాజరైన వారిలో కొందరు పార్టీ మారబోతున్నట్లు గత కొంత కాలంగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. కేసీఆర్ అధ్యక్షన జరిగిన బీఆర్ ఎస్ ఎల్పీ సమావేశానికి ఎమ్మెల్యేలు మాణిక్యరావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, తలసాని శ్రీనివాస్ గౌడ్ తోపాటు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి డుమ్మాకొట్టారు. సమావేశానికి హాజరుకాని వారు పార్టీ మారుతున్నారా ఏంటీ అనే సందేహాలు, చర్చ మొదలైంది.

## ఎలక్ట్రిసిటీ బిల్ పేరుమీద సైబర్ నేరగాళ్ల దోపిడీ

జ్యోతి నగర్ జులై 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ హైటెక్ సిటీ కాలనీ, మంచిర్యాల కు చెందిన ఎల్ఐసి ఏజెంట్ అయిన వనం రఘు అనే వ్యక్తి కి ఈనెల 15 న ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ (%+చీూణజూ%) నుండి ఒక లింక్ అతని మొబైల్ ఫోన్ కి మెసేజ్ రావడంతో తను అట్టి లింక్ కు ను ఓపెన్ చేయగా ఒక ఓటిపి వచ్చినది, వెంటనే సైబర్ నేరగాడు రఘు కు కాల్ చేసి తాము ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుండి కాల్ చేస్తున్నామని అతని ఎలక్ట్రిసిటీ బిల్ వెరిఫై చేస్తున్నాము అట్టి ఓటిపి ను మెసేజ్ వచ్చిన నెంబర్ కు మెసేజ్ చేయమని చెప్పగా, వెంటనే రఘు అట్టి ఓటిపి ని సైబర్ నేరగాడి నెంబర్ కు మెసేజ్ చేసినాడు. ఆతరువాత రఘు యొక్క అకౌంట్ నుండి 5,23,000/- రూపాయలు సైబర్ నేరగాడి అకౌంట్ కు ట్రాన్స్ఫర్ అయిపోయినాయి. ఈ తరహా కొత్త నేరాలకు సైబర్ నేరగాళ్ళు తెరలేపినారు. రఘు తనకు జరిగిన సైబర్ మోసం నకు సంబంధించి మంచిర్యాల పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేయగా, ఇట్టి కొత్త తరహా సైబర్ మోసం పై కేసు నమోదు అయినది.సైబర్ నేరగాళ్ళు రోజురోజుకి కొత్త తరహాలో జనాలను మోసం చేస్తూ టెక్నాలజీ ని ఉపయోగిస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారూ. కావున ప్రజలు అపరచిత వ్యక్తులు పంపే మెసేజ్ లకు రెస్పాన్స్ ఇవ్వడం గాని లేదా వారు పంపే లింక్ లను ఓపెన్ చేయడం గాని చేయరాదు. బ్యాంకు వారు గాని ఇతర డిపార్ట్మెంట్ వారు గాని ఎవ్వరు మెసేజ్ రూపంలో ప్రజలు ఎవ్వరిని సంప్రదించరు అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలి. ఈ రోజుల్లో సైబర్ నేరగాళ్ళు ప్రజల అమాయకత్వం ను ఆసరాగా చేసుకొని కొత్త తరహా సైబర్ నేరాలకు పాల్పడుతూ ప్రజల అకౌంట్ ల నుండి డబ్బును కాజేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. కాబట్టి ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి తమ విలువైన డబ్బును పోగొట్టుకోవద్దని మంచిర్యాల పోలీస్ వారు సూచించారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ముందే నిర్ణయించుకోవాలి

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి-కలెక్టర్ మను చౌదరి


కోహెడ/సిద్దిపేట,జూలై 23 (అక్షరం న్యూస్) కోహెడ మండలంలోని శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోహెడ ఉన్నత పాఠశాల మరియు శనిగరం, కాచాపూర్, సోమరంపల్లి ప్రాథమిక పాఠశాలలను సిద్దిపేట జిల్లా కలెక్టర్ శ్రీ ఎం.మను చౌదరి గారు సందర్శించడం జరిగింది, సందర్శనలో భాగంగా తరగతి గదులలో విద్యార్థుల యొక్క విద్యా ప్రగతిని పరిశీలించడం జరిగింది, శనిగరం హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ పైన కొన్ని ప్రశ్నలు వేయడం జరిగింది, పార్ట్స్ ఆఫ్ స్పీచ్ అని వేటిని అంటారని, నౌన్, ప్రొనౌన్, వర్బ్ మొదలైనవి అంటే ఏమిటని, మీకు ఏ, ఏ సబ్జెక్ట్స్ అంటే ఇష్టం అని, భవిష్యత్తులో మీరు ఏం కావాలనుకుంటున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులు చాలా చక్కగా సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు . విద్యార్థులు ఇంగ్లీష్ చక్కగా నేర్చుకోవడానికి గ్రామర్ బుక్స్ ను మెయింటైన్ చేసుకోవాలని, నేను మాత్రం (వెన్ అండ్ మార్టిన్ ఇంగ్లీష్ గ్రామర్ బుక్ ను ఉపయోగించుకునే వాడినని తెలుపుతూ, విద్యార్థులు ఇంగ్లీష్ నేర్చుకోవడానికి చక్కని గ్రామర్ బుక్ ను వినియోగించుకునేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. మీరంతా భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నారో ముందే నిర్ణయించుకొని ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రణాళికాబద్ధంగా చదివి ఆ లక్ష్యాన్ని చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. శనిగరం అంగన్వాడి, ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో మాట్లాడి వారితో కూడా ఫ్లాష్ కార్డ్స్ ను, బుక్స్ ను చదివించి వారి విద్యా స్థాయిని కూడా తెలుసుకున్నారు శనిగరం హైస్కూల్లో నిర్మాణం పూర్తయిన డైనింగ్ హాల్, అడిషనల్ క్లాస్ రూమ్స్, టాయిలెట్స్ ను కాంట్రాక్టర్ పాఠశాలకు హ్యాండోవర్ చేసేలా చూడాలని పాఠశాలకు కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్ ను మంజూరు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం సరళ కలెక్టర్ ను కోరారు.



అదేవిధంగా కాచాపూర్, సోమారపల్లి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని తెలియజేశారు, పాఠశాలలకు అవసరమైన కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, తదితర ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను, అదేవిధంగా ఉపాధ్యాయులను కూడా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు రామస్వామి, రంగనాథ్ లు, మండల విద్యాధికారి యాదవ రెడ్డి, ఎంఎన్ఓ పద్మయ్య, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం.సరళ, ఎండి మెహమూద్, కే.కన్యాకుమారి, మరియు వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సి ఆర్ పి లు పాల్గొన్నారు.

# వరద బాధితులకు 24 గంటలు అందుబాటులో కంట్రోల్ రూమ్

**ఐటీడీఏ పీవో రాహుల్**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జులై 23/ అక్షరం న్యూస్ : గోదావరి వరదల వలన ముంపునకు గురి అయ్యే గ్రామాల ప్రజలకు గోదావరి వరదకు సంబంధించిన హెచ్చరికలను తెలియజేయడానికి, ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేస్తున్నది, లేనిది ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మరియు సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్ ఆదేశానుసారం పరిశీలించడం జరిగిందని డీఎస్ఓ ప్రభాకర్ రావు అన్నారు. మంగళవారం నాడు ఉదయం ఐటీడీఏ కార్యాలయంలో ని వరదలకు సంబంధించిన కంట్రోల్ రూమ్ లోని సిబ్బంది పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరదలకు సంబంధించిన కంట్రోల్ రూమ్ కు గోదావరి వరదల హెచ్చు,తగ్గుల వివరాలు తెలుసుకోవడానికి ముంపునకు గురి అయ్యే వివిధ మండలాలు, గ్రామాలు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వరద తాకిడి గురి అయ్యే జిల్లాల ప్రజలు ఫోన్ ద్వారా తెలుసుకుంటూ ఉంటారని, సిబ్బంది ప్రతీది వారి యొక్క ఫోను నంబరు, సమయము, వారి యొక్క పేర్లు, గ్రామము, మండలం, జిల్లా, తప్పనిసరిగా రిజిస్టర్లో నమోదు చేయాలని, వారు కోరిన గోదావరి యొక్క హెచ్చు,తగ్గుల వివరాలు తప్పనిసరిగా వారికి తెలపాలని, అలా చేస్తున్నది లేనిది రిజిస్టర్ ను పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. సిబ్బంది మాత్రం ఫోన్ చేసిన ప్రతి ఒక్కరికి ఓపికతో గోదావరి యొక్క హెచ్చు, తగ్గుల సమాచారము తెలియజేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విధులలో ఉన్న సిబ్బంది రాజశేఖర్, భాస్కర్, శ్రీనివాస్, బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులకు ఇంటింటా ఇన్నోవేటర్ అవగాహన సదస్సు

**చొప్పదండి /కరీంనగర్,జులై 23 (అక్షరం న్యూస్ )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేక చొరవతో మంగళవారం రోజున సైనిక పాఠశాల రుక్మాపూర్ విద్యార్థులకు కలెక్టర్ సిబ్బంది ద్వారా ఇంటింటా ఇన్నోవేటర్ ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు తమ స్వీయ నైపుణ్యాలను ఉపయోగించుకొని స్థానికంగా ఉన్న వివిధ సమస్యలను అధిగమించేలా ముఖ్యంగా సూక్ష్మ, మధ్యతరహా మరియు వ్యవసాయ పరిశ్రమ రంగాల్లో పురోగతి సాధించేలా నూతన ఆవిష్కరణలను చేపట్టే విధంగా సూచించారు.అంతేకాకుండా ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉండి విద్యార్థులలోని సృజనాత్మకతను గుర్తించి ఔత్సాహికమైన విద్యార్థులకు తగు శిక్షణ ఇచ్చే ఒక ఉపాధ్యయుడిని అంబాసిడర్ గా నియమించాలని సూచించారు.ఈ విధంగా విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసేటువంటి సదుద్దేశ్యంలో భాగంగా కార్యక్రమాన్ని చేపడుతున్న చేపడుతున్న కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి కి,డైరెక్టర్, ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపారు.



# ఖమ్మం నగర సమస్యలు పరిష్కరించాలి...

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్

ఖమ్మం/ తల్లాడ జూలై 23 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని కుక్కలు బెడద విపరీతంగా పెరిగింది రోడ్ల పై విపరీతంగా తిరుగుతూ పాదా చారులను. సైకిల్ మోటార్ సైకిల్ పై వెళ్లే వారిని వెంబడించి గాయపరుస్తున్నాయి చిన్నపిల్లలపై స్కూల్ కి వెళ్లే పిల్లలపై దాడి చేసే కరుస్తున్నాయని కుక్కల బెడదను నివారించాలని ఖమ్మం నగరంలో అనేక రోడ్లు దెబ్బతిన్నాయని గుంటలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే వీటి మరమ్మతులు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పూనుకోలు
నీరజ కు విజ్ఞప్తిచేశారు. మంగళవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కు సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం ఖమ్మం నగర సమస్యలపై మెమోరాండం అందజేశారు.

ఖమ్మం నగరంలో అనేక ప్రాంతాలలో రోడ్లన్నీ గుంటలుగా ఏర్పడ్డాయని వాహనదారులు ప్రమాదాన్ని గురవుతున్నారని వెంటనే మరమ్మతు చేయాలని మరోవైపు కుక్కలు బెడద పందుల బెడద తీవ్రంగా ఉందని కుక్కలు నగరంలోని
అన్ని ప్రమాదకరంగా మారాయని పిల్లలు ప్రజలపై దాడి చేస్తున్నాయని దీని కారణంగా అనారోగ్యానికి ప్రజలు గురవుతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని కుక్కలను పట్టుకొని దట్టమైన అడవి ప్రాంతంలో వదిలి పెట్టాలని యుద్ధ ప్రాతిపదికపై ఈ చర్యలు చేపట్టాలని కుక్కలు పట్టే వారిని గెలిపించాలని కోరారు ఖమ్మం నగర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక
దృష్టి పెట్టి అధిక నిధులు కేటాయించి సుందరమైన నగరంగా తీర్చిదిద్దాలని పారిశుద్ధ్యన్ని పరిరక్షించాలని వర్షాకాలం కారణంగా దోమ కాటుతో విష జ్వరాలు డెంగు మలేరియా వచ్చే ప్రమాదం



ప్రమోదం ఉన్నదని దోమల నిర్వహణకు చేతులు చేపట్టాలని డ్రైన్లు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు మేమో రాండంఇచ్చిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు
వై .విక్రం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు. ఖానాపురం హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు మండల నాయకులు ఎస్ కే వి ఏ మీరా టూ టౌన్ కార్యదర్శి బోడబట్ల సుదర్శన్ 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి...



ఖమ్మం/తల్లాడ జూలై 23 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలో మయూరి సెంటర్ అమరవీల స్తూపం వద్ద నిరుద్యోగ ఉద్యమ కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు అనువోజు వెంకన్న పిలుపుమేరకు సమావేశమై ఉద్యమకారులు మాట్లాడారు . గత తెలంగాణ మలిదశ ఉద్యమంలో యావత్ తెలంగాణ వ్యాప్తంగా
స్వ రాష్ట్ర సాధన కోసం కళాకారుల పాత్ర మరవలేనిదని అన్నారు . కాలికి గజ్జ కట్టి డప్పు సంకనేసుకుని పిల్ల పాపలను భార్యను వదిలి అనేక పట్టణాలలో పల్లెలలో ఆటపాటల ద్వారా దూం దాం చేసి ప్రజలను చైతన్య పరిచి మేల్కొల్పి తెలంగాణ ఉద్యమం వైపు పరుగులు పెట్టించినటువంటి వారు తెలంగాణ ఉద్యమ కళాకారులు . ముఖ్యంగా ప్రతి సభలలో , రాష్ట రోకల్లో , రైలు రోకల్లో వంట వార్పులో తెలంగాణ మార్చ్ అనే పిలుపులో ముఖ్యపాత్ర పోషించారు . తెలంగాణ ఏర్పడ్డాక కళాకారులను గుర్తించి గత ప్రభుత్వం 550 మందికి సాంస్కృతిక సారధిని ఏర్పాటు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా ఇచ్చింది . కానీ తెలంగాణ రాష్ట్రంలోనే ఉద్యమానికి ముఖ్యపాత్ర వహించింది ఖమ్మం జిల్లా కళాకారులు . ఇట్టి జిల్లాకు అన్ని జిల్లాల కంటే తీవ్ర అన్యాయం జరిగిందన్నారు . కేవలం కొద్ది మందిని మాత్రమే గుర్తించి ఉద్యోగాలనుచ్చింది . నిజమేనా కళాకారులకు నిరాశ మిగిలింది . గత పది సంవత్సరాలు పాలించిన పాలకులకు మరియు ప్రభుత్వం వారికి ఎన్ని మాలు మా మోర విన్నవించుకున్నా మాకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు . అందుకు గతంలో 10 సంవత్సరాలు ఉన్న ప్రతిపక్ష నాయకులకు కూడా మా కళాకారుల బాధలు గురించి విన్నవించావు . ఈనాటి ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలకు మరియు ముఖ్యముగా ప్రస్తుత ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేసినప్పుడు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు . మా యందు దయవుంచి మన ప్రభుత్వం పాలనలో మిగిలిన ఉద్యమ నిరుద్యోగ కళాకారులను గుర్తించి సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు ఇప్పించి మా కళాకారుల కుటుంబాలను ఆదుకొని తగిన న్యాయం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో గుడిపల్లి పుల్లారావు , ఆరెంపుల సతీష్ , పత్తిపాటి లక్ష్మీకాంతమ్మ , పాతి కోటి నరసింహారావు , ఎస్.కె ఫక్రుద్దీన్ , పుల్లూరు రాము , నరాటి చంద్రమోహన్ , కొచ్చర్ల గురువయ్య , పెద్దపాక విజయ్ మరియు అనేకమంది నిరుద్యోగ ఉద్యమ కళాకారులు పాల్గొన్నారు .

## తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఎందుకు?

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్



**నల్గొండ/ అడవి దేవులపల్లి/ జూలై 24 /అక్షరం టౌన్ న్యూస్ :**
కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ ప్రాంతం పై వివక్ష చూపించడం పట్ల మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నాడు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై వివక్ష చూపించడం ఆవేదన కలిగిస్తుందని అన్నారు. మూసి రివర్ డెవలప్మెంట్ కొరకు నిధులు అడిగితే అవి కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో ఎక్కడ కూడా తెలంగాణ పదం ఉపయోగించకుండా వివక్షతకు దారి చూపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టుకి లక్షల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేస్తే మా రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టు ఏం పాపం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై ఇంత వివక్ష చూపటం ఆందోళన కలిగించే విషయమని మా ప్రభుత్వం ఎంతసేపు కేంద్రంతో సన్నిహితంగా ఉండాలని చూస్తున్నా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తో మేము స్నేహంగా ఉండాలని చూస్తున్న ఆయన మా తెలంగాణ రాష్ట్రాన్ని దూరం పెట్టడం మా రాష్ట్రాన్ని అవమానపరిచినట్లుగా భావిస్తున్నామని మా నిరసన వ్యక్తం చేస్తామని ఆయన అన్నారు. మా ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంతో సఖ్యతగా ఉండాలని చూసినా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై వివక్ష చూపించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

## కొనిజర్లలో బోలోరో వాహనం అదుపుతప్పి బోల్తా..

### కూరగాయల వ్యాపారి మృతి..



**ఖమ్మం/ వైరా జూలై 23 (అక్షరంన్యూస్)**
కొనిజర్ల మండల కేంద్రం సమీపంలో కూరగాయల లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం ఎదురుగా వస్తున్నా వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో బొలెరో వ్యాన్ లో ప్రయాణిస్తున్న ధర్మయ్య అనే కూరగాయల వ్యాపారి మృతి చెందాడు. మధిర కూరగాయల మార్కెట్లో వ్యాపారం చేస్తున్న ఎర్రబోయిన ధర్మయ్య అనే వ్యాపారి బొలెరో వాహనంలో ఖమ్మం హొల్సేల్ కూరగాయల మార్కెట్ నుంచిమధిర మార్కెట్ కు కూరగాయలు తీసుకుని వెళుతుండగా కొనిజర్ల మండల కేంద్రం సమీపంలో వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు పక్కన పల్టీ కొట్టడంతో ప్రమాదంలో కూరగాయల వ్యాపారి ధనుంజయ అక్కడికక్కడ మృతి చెందాడు. బొలెరో వాహనం డ్రైవర్ కు గాయాలు అవటంతో స్థానిక పోలీసులు 108 లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కొనిజర్ల ఎస్ఐ శంకర్రావు కేసు నమోదు చేశారు.

## తెల్లవారితే పందుల గోల..

## రాత్రి అయితే కరెంటు "గోలా"

### -స్పందించని మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూలై 23 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం పద్మనగర్ లోని ఉదయం లేవగానే ఊర పందులు దర్శనమిస్తున్నాయి. రాత్రి అయ్యిందంటే వీధిలైట్ల వెలుతురుకు కనబడుతున్నాయి. వీటివలన విష జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున పద్మానగర్ వార్డ్ ప్రజలు మున్సిపల్ అధికారులకు ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేసిన ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని ప్రజలు ఆరోపించారు. మున్సిపల్ సిబ్బందికి చెప్తే మున్సిపల్ ఆఫీస్ కి దరఖాస్తు చేసుకోండి అంటూ దురుసుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మరి ఎవరికి చెప్పుకోవాలో తెలియక వార్డు ప్రజలు సతమతమవుతున్నారు. ప్రతి వార్డులలో గోడల మీద వీధిలైట్ల సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ఫోన్ నెంబర్లు ఉంటాయి. కానీ ఆ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేస్తే ఉలుకు పలుకు ఉండదని వార్డు ప్రజలు వాపోయారు. ఇకనైనా మునిసిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు స్థానిక కౌన్సిలర్ నిద్రమత్తును వీడి కట్టుదిట్టమైన తగు చర్యలు తీసుకోవాలని పద్మనగర్ వార్డు ప్రజలు కోరుతున్నారు.

## ఖానాపురంలో రైతులకు సూచనలు చేసిన జెడిఎ విజయనిర్మల..



**ఖమ్మం/వైరా జూలై 23 (అక్షరంన్యూస్)**
వైరా మండలంలోని ఖానాపురం గ్రామంలోజిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల రైతు వేదిక నందు దృశవాణి మాధ్యమం ద్వారా రైతులకు సలహా ఇచ్చే కార్యక్రమాన్ని పర్యవేక్షించి రైతులతో ముఖాముఖి నిర్వహించారు.అదేవిధంగా ఎరువుల దుకాణాలు తనిఖీలు రుణమాఫీ లబ్ధిదారుల తో చర్చ కార్యక్రమ%శీ% లో పాల్గొన్నారు. రైతు బీమా న్యూ పట్టాదారులందరూ కూడా అదేవిధంగా రెన్యువల్ డేటా లో ఏమన్నా తప్పులు నామిని మార్పులు ఉన్న వెంటనే సంబంధిత రైతు వేదికలోని ఏఈఓ తో మండల వ్యవసాయ అధికారితో దరఖాస్తు చేసుకొని బీమా అర్హులుగా పొందవలసిందిగా కోరారు. రైతు వారిగా ముచ్చటించి వెంటనే సకాలంలో తిరిగి లోన్ పొందారా రుణమాఫీ అయిన తర్వాత బ్యాంకు వారి దగ్గర నుంచి సక్రమమైన పద్ధతిలో వ్యవసాయ పెట్టుబడికి అనుకూలంగా బ్యాంకు నుంచి కొత్త లోన్ పొందారా లేదా అని వాకప్ చేశారు. ఎరువులు విషయానికొస్తే యూరియా డిఏపి నిలువలు సమృద్ధిగా ఉన్నాయా లేదా అనేది చూసుకోవడం, పైర్లు వచ్చేటువంటి చీడపీడల సమస్యపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, ఏఈవోలు అదేవిధంగా ఏ డి ఆఫీస్ టెక్నికల్, వాహిని రైతులు పాల్గొన్నారు రుణమాఫీ లబ్ధిదారుల ముఖాముఖిలో తాటిపూడి గ్రామస్తులు మాజీ సర్పంచ్ జయరాజు, జువాజీ నాగేశ్వరావు, రైతులు పాల్గొన్నారు.

## తల్లాడ మండలంలో సీజనల్ వ్యాధులపై ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు..





**ఖమ్మం/ తల్లాడ జూలై 23 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలంలోని ఆరోగ్య కేంద్ర పరిధిలోని వివిధ గ్రామాలలో వైద్యాధికారి డాక్టర్ ఐ. రత్న మనోహర్ ఆధ్వర్యంలో బాలపేట, అన్నారుగూడెం, నారాయణపురం, వెంకటాపురం, రామచంద్రపురం, కేశవాపురం, బస్వాపురం గ్రామాలలో ఆరోగ్య శిబిరంలు నిర్వహించారు. ఈ కేంద్రాలలో హాజరైన ప్రజలకు వర్షాకాలంలో నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలలో దోమల యొక్క వృద్ధి పెరిగి జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నది, ప్రజలు ఇంటి పరిసరాలలో నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని తెలియజేసినారు. అదేవిధంగా ఇంటి పరిసరాలలో నిల్వ నీరు ఉన్నట్లయితే ఆ నీటిలో నూనె లేదా వాడిన మడ్డి ఆయిల్ ను వేసినట్లయితే నేటి నిల్వలలో ఉన్న దోమల యొక్క లార్వాలు చనిపోయి వాటి యొక్క ఉధృతి తగ్గిపోతుంది అని తెలియజేశారు. ఈ శిబిరాలలో వైద్యాధికారులు డాక్టర్ శ్రీకాంత్ గోపి, మహేష్, విజయ్, నీష్మ, హెల్త్ సూపర్వైజర్లు ఎం.ఎల్.హెచ్.పీలు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**ఖమ్మం/ తల్లాడ జూలై 23 (అక్షరంన్యూస్)**
తల్లాడ: మండలం మల్లవరం గ్రామానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు కటిక కిరణ్ కుమార్ మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తల్లాడ మండల ప్రధాన కార్యదర్శి అయినాల రామలింగేశ్వరావు , మల్లవరం ఎంపిటిసి కటికి ,భారతమ్మ, కిసాన్ సెల్ అధ్యక్షుడు, ఎర్రి కృష్ణారావు మాజీ సర్పంచ్ ,మేడి సీతారాములు, పంచాయతీ సెక్రెటరీ సురేష్. పాల్గొన్నారు .

## విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూలై 23 :**
మండలంలోనికంచనపల్లి ప్రాథమిక పాఠశాల లో రాపోలు రామ్మూర్తి కుమారులైన నవీన్, పృథ్వి పిల్లలకు నోటుబుక్కులు పంపిణీ చేయడం జరిగి%శీ%ది, గతంలో విద్యార్థులు లేక పాఠశాల మూసివేయబడినది, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూసివేసిన పాఠశాలలను తిరిగి ఏర్పాటు చేయాలని ప్రభుత్వా ఆదేశాల మేరకు, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిఆదేశాల మేరకు టీచర్లను కేటాయించి తిరిగి పాఠశాల ప్రారంభానికి సహకరించినారు ఈ స్కూల్లో విద్యుత్ సరఫరా లేనందున సంబధిత అధికారులతో సంప్రదించి కరెంటు పునరుద్ధరణ చేయడం జరిగినది విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ కార్యక్రమానికి గ్రామంలో పార్టీలకతీతంగా గ్రామస్తులతో సమస్యలను చర్చించి, మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరిదృష్టికి తీసుకొని తీసుకెళ్లి పాఠశాల మరమ్మత్తుల కోసం, పిల్లలకు మంచి విద్య అందించడానికి మేమందరము కలిసి పని చేస్తామని ముందుకు రావడం జరిగింది, వారిలో ఐత జయరాములు, ప్రస్తుతం తాత్కాలిక మరమత్తులు గురించి 5000 రూపాయలు విరాళం ప్రకటించినారు అదేవిధంగాపకిడా ఎల్లాజీ 5000 రూపాయలు, తుమ్మ విజయ మేరీ- జోజీ రెడ్డి పిల్లలకు స్కూల్ యూనిఫాం ప్రకటించినరు, అనంతరం స్కూల్ ఆవరణలో చెట్లు నాటి వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు కార్యక్రమంలో ఎంఈఓ రఘునందన్ , మాజీ సర్పంచి హరినాథ్, గోపు షోరెడ్డి,కారంపూడి వెంకటన్నర్సు, బాలపురి రాజేందర్,బుర్ర రవి, ఇల్లెందుల బిక్షపతి, టీచర్ సునీత, కందుకూరి మల్లేష్, కొలిపాక శ్రీనివాస్, గడ్డం సందీప్ గారు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రుణమాఫీ రైతులకు వరం

### మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి

**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 23(అక్షరం న్యూస్):**
రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే న్యాయం జరిగిందని, రుణమాఫీ రైతులకు వరం లాంటిదని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. మంగళవారం సంఘ భవనంలో రైతులకు రుణమాఫీ డబ్బులను, నగదు రూపంలో పంపిణీ చేశారు. ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘంలో 2698 మంది సంఘ సభ్యులకు రూ. లక్షలోపు రుణమాఫీ వర్తించినట్లు తెలిపారు. రూ.16 కోట్ల 36 లక్షల 16 వేల రుణమాఫీ నగదును సంఘ సభ్యుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి జి. నాగేశ్వర్ రావు, సంఘ జనరల్ మేనేజర్ యం. రాం రెడ్డి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 23(అక్షరం న్యూస్):**
యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న చిట్కూరి అనిల్ అన్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికల బరిలో నిలుస్తున్న తన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసినట్లు తెలిపారు.ఆగస్టు 5 నుంచి యూత్ కాంగ్రెస్ సభ్యత్వాల నమోదు చేపడుతున్నట్లు తెలిపారు. యువత పెద్ద సంఖ్యలో మెంబర్ షిప్ క్యాంపెన్ లో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. కాగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి జక్కుల అనిల్, గుడికందుల రాజు, ఆదరి రాజేందర్, బుర్ర రమేష్, మర్రి దేవరాజు, రొడ్డ అజయ్ లు సైతం బరిలో నిలుస్తున్నారు. ఈ మేరకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి పోటీ తీవ్రతరం కానుంది.

# గత పాలకులవి పచ్చి అబద్ధాలు

**గోదావరి ముంపుకు శాశ్వత పరిష్కారం చూపుతామని మోసం**
**కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కార మార్గాలు చూపాలి**
**పెద్దవాగు ప్రాజెక్టు గండి బిఆర్ఎస్ తప్పిదమే**
**వరదలు, వర్షాలతో నష్టపోయిన ప్రజలు, రైతులను ఆదుకోవాలి**
**కాలనీల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలి.**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జులై 23/ అక్షరం న్యూస్ :**
పదేళ్లపాటు పరిపాలన సాగించిన గత పాలకులు పచ్చి అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేశారని, ప్రధానంగా గోదావరి ముంపు ప్రాంతాలకు ప్రత్యేక కాలనీలు కట్టించి శాశ్వత పరిష్కారాన్ని చూపుతామని హామీ ఇచ్చి వంచనకు గురిచేశారని, 2022 గోదావరి వరదల సమయంలో వరద బాధితులను పరామర్శించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్ తన నోటిద్వారా ఇచ్చిన వాగ్దానాన్ని కూడా నెరవేర్చలేకపోయారని సిపిఐ జిల్లా కార్యదర్శిఎస్ కె సాబీర్ పాషా అన్నారు. గోదావరి వరదలు, వర్షాల కారణంగా ఇబ్బందుల్లో పడిన భద్రాచలం, బూర్గంపాడు మండలాల్లోని పలు గ్రామాల్లో ఆయన సిపిఐ ప్రతినిధి బృంధంతో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సుభాష్నగర్ కాలనీ శివారు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. పలువురు ప్రజలు వచ్చి సమస్యలను ఎకరవు పెట్టారు. వరదలు, వర్షాలు వచ్చి ఈ ప్రాంతం బురదమయంగా, రాత్రిపూట భయానకంగా మారుతోందని, దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు ఎవ్వరూ గా పట్టించుకోవడం లేదని వా పోయారు. దీంతో స్పందించిన పాషా అక్కడి నుండే నేరుగా గ్రామపంచాయితీ ఇఓ శ్రీనివాసరావుకు ఫోన్ చేసి డ్రైన్లు, రోడ్లు, విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయాలని చెప్పడంతో త్వరలో నివేదికలు తయారు చేసి పనులు ప్రారంభిస్తామని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి ముంపుకు గురయ్యే కాలనీలను మెరక ప్రాంతంలో అత్యాధునిక జం హంగులతో నిర్మిస్తామని చెప్పారని, ఆ మాట వారు అధికారంలో ఉన్నంత కాలం నెరవేర్చలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. శివారు ప్రాంతాల్లోనికి నీరు వస్తుందని, స్లూయూస్ల లీకుల వల్ల నీరు కాలనీల్లోకి ప్రవేశిస్తుందని చెప్పారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మీ ప్రభుత్వానికి కోరారు. ముంపు కాలనీల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పరిష్కార మార్గాలు చూపాలన్నారు. బూర్గంపాడు, అశ్వాపురంతో పాటు దుమ్ముగూడెం,చర్ల మండలాల్లో వరదలు, వర్షాల వల్ల పత్తి, వరి పంటలు దెబ్బతిన్నాయని, నష్టపోయిన రైతాంగాన్ని, ఇళ్ల దెబ్బతిన్న పేద 1. ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అశ్వారావుపేట మండలంలోని పెద్దవాగు ప్రాజెక్టు గండి పడిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం దానిని సరైన పద్ధతిలో నిర్వహణ చేయక పోవడంతోనే ఈ దుస్థితి ఎదురైంది. వారి తప్పిదం వల్ల కోట్లాది రూపాయల నష్టం వాటిల్లడంతో పాటు ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పాలయ్యారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం పెద్దవాగు ప్రాజెక్టు మరమ్మత్తులు చేయించి తిరిగి ఉపయోగం లోనికి మీ తేవాలని పాషా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, ముత్యాల విశ్వనాథం, జిల్లా సమితి సభ్యులు మువ్వా వెంకటేశ్వరరావు, పేరాల శ్రీనివాస్,నలజాల సత్యనారాయణ, ఎస్ సుబ్బారెడ్డి, పట్టణ నాయకులు మారెడ్డి శివాజీ, సాధనపల్లి సతీష్, గా చిట్టిపోతుల కృష్ణయ్య, పితాని మనస్సే, కొక్కిరేణి అశోక్, శ్రీను, మహేష్, శంకర్,

## భద్రాచలం గుడి సమీపంలో గుర్తు తెలియని మగ శవం లభ్యం :



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జులై 23 /అక్షరం న్యూస్ : గుడి సమీపంలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి చనిపోయి ఉండి అతని వయస్సు సుమారుగా 60 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల మధ్యలో కలిగి ఉండి చామనచ్ఛాయా శరీర రంగు కలిగి తెలుపు రంగు జుట్టు మరియు తెలుపు రంగు గడ్డం కలిగి ఉండి కాషాయ రంగు చొక్కాని ధరించి మరియు గడల లుంగీ తో ఉన్నాడు ఇతను గత కొంత కాలం నుండి గుడి సమీపంలో బిక్షాటన చేస్తూ గుడి పరిసర ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు ఎవరు అయినా పైన పేర్కొన్న వ్యక్తి యొక్క తాలూకా కుటుంబసభ్యులు కానీ, బంధువులు అతనికి కావాల్సిన స్నేహితులు కానీ గుర్తు పట్టిన యెడల భద్రాచలం పోలీస్ స్టేషన్ యొక్క క్రింది నెంబర్ ని సంప్రదించగలరు 8712682106

## లహరి బస్సును ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ..



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 23/ అక్షరం న్యూస్ :**
భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ లో నూతనంగా ప్రారంభమైన లహరి ఏపీ స్లీపర్ అండ్ సిట్టర్ బస్సును ప్రారంభించడానికి విచ్చేసిన ముఖ్య అతిథి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని డిపో మేనేజర్ శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా బస్సు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ బస్సు సేవలు భద్రాచలం టు బిహెచ్ఇయల్ వరకు కొనసాగుతాయని తెలియజేశారు. ప్రయాణికులు వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్,కొండశెట్టి కృష్ణమూర్తి, ఎండి నవాబ్, నర్రా రాము, అరికెల తిరుపతిరావు, భీమవరపు వెంకటరెడ్డి, కడియం రామాచారి, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు...

## ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉండాలి



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 23/ అక్షరం న్యూస్ :**
భద్రాచలం గోదావరి ముంపు పరివాహక ప్రాంతాలలో 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యులు, స్థానికతను పాటించి అప్రమత్తంగా ఉండి 24 గంటలు ముంపునకు గురి అయ్యే ప్రజలకు సేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అదనపు సంచాలకులు (మలేరియా మరియు ఫైలేరియా) గోదావరి స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ అమర్ సింగ్, వైద్యులకు సూచించారు.
మంగళవారం నాడు ఐటిడిఏ కార్యాలయంలోని అదనపు వైద్య శాఖ అధికారి చాంబర్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా ముంపు ప్రాంతాలలో పనిచేసే డాక్టర్లకు, వైద్య సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద తాకిడికి మరియు ముంపునకు గురి అయ్యే గ్రామాల గిరిజన ప్రజలను ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ఇబ్బంది కలగకుండా వారిని ముందుగానే గుర్తించి, దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చేర్పించి డెలివరీ అయ్యే వరకు తగు జాగ్రత్తలు తీసుకొని వైద్య పరీక్షలు చేస్తూ ఉండాలని అన్నారు. అలాగే గ్రామాలలోని గిరిజన ప్రజలకు వైరల్ ఫీవర్ పట్ల అలసత్వం వహించకూడదని, అందరికీ రక్త పరిక్షలు చేసి తగినన్ని మందులు అందించాలని, పునరావాస కేంద్రాలలో ఉండే కుటుంబాలకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన డాక్టర్లకు ఆదేశించారు. వరద తాకిడికి గురి అయిన గ్రామాలలో తప్పనిసరిగా బ్లీచింగ్ పౌడర్ చెల్లించాలని, అలాగే దోమల మందు పిచికారి చేయాలని, గ్రామాలలో మురికి నీరు నిలువ ఉండకుండా చూసే విధంగా ప్రజలకు తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలాజీ, డాక్టర్ చైతన్య, డాక్టర్ స్పందన తదితరులు పాల్గొన్నారు.

## వృత్తికి న్యాయం చేసిన ఎమ్మెల్యే..

**ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీ కి ఆపరేషన్ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 23/ అక్షరం న్యూస్ :**
భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో గైనకాలజిస్ట్ డాక్టర్ కొరత ఉండడంతో గర్భిణీ స్త్రీ పురిటినొప్పులతో ఇబ్బంది పడుతుందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దృష్టికి రాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి వెళ్లి గర్భిణీకి సంబంధించి రిపోర్ట్స్ పరీక్షించి వారికి ఆపరేషన్ చేయాలని డ్యూటీ డాక్టర్ తెలియజేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆపరేషన్ చేసి పండంటి బిడ్డకు జన్మనిచ్చారు. ఎమ్మెల్యే నన్న హోదా మరిచిపోయి తను చదువుకున్న చదువుకి నమ్ముకున్న వృత్తికి గౌరవిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించిన శాసనసభ్యులు వెంకట్రావు ని పలువురు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలం ఏరియా హాస్పిటల్ లో వైద్యుల కొరత ఉన్న విషయాన్ని ఇప్పటికే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లామని వీలైనంత త్వరగా భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నియామకం పూర్తిచేసి పూర్తిస్థాయిలో ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అవకాశం ఉన్న మేరకు తన జీవితం ఏ రూపాలోనైనా ప్రజాసేవకే అంకితం ఇచ్చేందుకు సిద్ధపడే రాజకీయాల్లోకి వచ్చానని ఎమ్మెల్యేగా ఉన్న ఇంకా ఉన్నత పదవిలో ఉన్న ప్రజలకు సేవలు అందించడం కోసమేనని ఆయన స్పష్టం చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్యులు, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బడ్జెట్ 2024లో తెలంగాణ కు నిల్..

# ఆంధ్రకు ఫుల్ కేటాయింపులు

**తెలంగాణ ప్రజలకు మొండిచెయ్యి చూపిన**
**తెలుగు కోడలు నిర్మలా సీతారామన్**
**నిర్మలమ్మ ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజలకు తీవ్ర నిరాశకు గురిచేసింది**

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జులై. 23/ అక్షరం న్యూస్బీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇవాళ వరుసగా ఏడోసారి పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. లోక్ సభలో ఉదయం 11 గంటల తర్వాత ప్రవేశ పెట్టిన బడ్జెట్ తెలంగాణ కు నిల్ ఆంధ్రకు ఫుల్ కేటాయింపు లు చేస్తూ ముందుకు సాగింది. తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కూడా ఏమైనా భారీగా బడ్జెట్ లో నిధులు కేటాయిస్తారని అంతా ఆశించిన చివరకు నిరాశే మిగిలింది. కేంద్రం నుంచి ఈసారైనా ఆశించిన స్థాయిలో నిధులు దక్కుతాయని ఆశించిన రాష్ట్ర ప్రభుత్వంకు నిరాశే మిగిలింది. బీజేపీ మిత్రపక్షమైన ఆంధ్రప్రదేశ్ రాష్టానికి రాజధాని నగరం, పోలవరం ప్రాజెక్టు, పారిశ్రామిక నోడ్లు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించి 2024-25 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్లో రాష్ట్ర అవసరాలను తీర్చేలా బడ్జెట్ లో భారీ కేటాయింపు చేసేలా ప్రణాళికలు చేశారు.

### తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండు సున్నానే మున్సిపల్ చైర్ పర్సన్ : కాపు సీతాలక్ష్మి




రూ. 48,21,000 కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారని, బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండు సున్నానేనని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో దాదాపు 35 హామీల పైన నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారని, అనేక సార్లు అభ్యర్థిస్తూ లేఖలు కూడా రాశారని అయినా పట్టించుకోలేదన్నారు. ములుగు యూనివర్సిటీకి అదనపు నిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదని, రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అడిగిన వాటిని కూడా పట్టించుకోలేదన్నారు.

### ఉపాధి కల్పన, ఎరువులు, ఆహార సబ్సిడీలకు కోతపెట్టడం దారుణం సిపిఐ జిల్లా కార్యదర్శి :ఎస్.కె.సాబీర్ పాషా



కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజలను తీవ్ర నిరాశపర్చిందని, ఇది కక్షసాధింపు చర్యేనని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కేంద్ర బడ్జెట్ పై అయన స్పందిస్తూ విభజన హామీల్లో భాగమైన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటును ఎప్పటినుంచో తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని, వాటికి నిధులు ఇవ్వకుండా మొండిచేయి చూపారన్నారు. పోలవరం ప్రాజెక్టుపై మక్కువ చూపిన కేంద్రం తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి ఇరిగేషన్ ఎలాంటి నిధులివ్వకుండా అన్యాయం చేశారని అన్నారు. విద్యారంగానికి ఆరు శాతం నిధులు కేటాయించాలని విద్యారంగ నిపుణుల, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేవలం 3.25శాతం నిధులు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. కీలకమైన రంగాలైన ఉపాధి కల్పన, ఎన్ఆర్ఇజిఎస్, ఆహార సబ్సిడీ, ఎరువుల సబ్సిడీపై భారీ కోతలు విధించారని, గత ఏడాదికంటే ఎన్ఆర్ఇజిఎస్ పథకానికి రూ.4,806కోట్లు, ఆహార సబ్సిడీకి రూ.66,750 కోట్లు, ఎరువుల సబ్సిడీకి రూ.87,000కోట్లు, ఉపాధి కల్పనకు రూ.433కోట్లు కోతపెట్టి రైతులను, పేదలను, కూలీలను, నిరోద్యోగ యువతను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. అధికారాన్ని పదిలం చేసుకునేందుకు ఎన్డీయే పాలిత రాష్ట్రాలకు భారీ కేటాయింపులు చేసి, విపక్ష పాలిత రాష్ట్రాలకు మొండిచేయి చూపిందని ఆరోపించారు. కేంద్రబడ్జెట్టులో అన్యాయం జరుగుతున్నా రాష్ట్రానికి చెందిన బిజెపి మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ నోరుమెదపకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.

### కేంద్ర బడ్జెట్ లో మైనారిటీలకు అన్యాయం మైనారిటీ జిల్లా అధ్యక్షులు : యాకూబ్ పాషా



భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో మైనారిటీ మంత్రిత్వ శాఖకు కేవలం 574 కోట్లు కేటాయించి మైనారిటీలకు తీవ్రమైన అన్యాయం చేసారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యండీ. యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనారిటీలను ఆర్థికంగా, విద్యాపరంగా తొక్కి పెట్టాలనే ఉద్దేశంతో 2023లో మైనారిటీ ఉపకార వేతనాలను రద్దు చేయటంతో పాటు మౌలానా ఆజాద్ ఫెలోషిప్ ను కూడా రద్దు చేయటం జరిగిందని అన్నారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణ రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం కోసం ఒక్క పథకం కూడా అమలుకు నోచుకోలేదని విమర్శించారు.

### తెలంగాణలో ఉన్న పది వెనుకబడిన జిల్లాలకు నిధులు లేవి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యెర్రా కామేష్



నేడు ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు మళ్ళీ మొండిచేయి చూపారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ విమర్శించారు. మంగళవారం బడ్జెట్ పై స్పందించిన ఆయన మాట్లాడుతూ ఆంధ్రాలో వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు ఇచ్చారని..మరి తెలంగాణలో ఉన్న పది వెనుకబడిన జిల్లాలకు నిధులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఎన్నో ఏళ్ళుగా ఊరిస్తున్న బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ,కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఊసేలేదన్నారు. ఐటిఐఆర్, ఐసర్, నవోదయ విద్యాలయాలు ఇవ్వలేదని, గిరిజన విశ్వవిద్యాలయం పేరుకే ఏర్పాటు చేశారని, తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా కల్పించలేదని, పునర్విభజన చట్టంలోని హామీలను ప్రస్తావించలేదని, బడ్జెట్ లో తెలంగాణ పేరు కూడా ప్రస్తావించలేదని,తెలంగాణకు బడ్జెట్ లో కేంద్రం ఇచ్చింది గుండుసున్నానే అన్నారు.

## కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్

### రాష్ట్ర విభజన హామీల ఊసేలేదు
### – సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం /తల్లాడ జూల్కె 23 (అక్షరంన్యూస్)**

పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని, ఈ బడ్జెట్ వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలకు వ్యతిరేకమైన
బడ్జెట్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. బడ్జెట్లో కార్పొరేట్ శక్తులను, విదేశీ పెట్టుబడిదారులను సంతృప్తిపర్చడం తప్ప దేశంలో వున్న ప్రజల కష్టాలను తీర్చే బడ్జెట్ కాదని అన్నారు. మొత్తం మీద ఈ బడ్జెట్ సంపన్నులను మరింత సంపన్నులను చేయడం, పేదలను పేదరికం చేయడం లక్ష్యంగా ఉందన్నారు. భారతదేశంలోని అత్యంత సంపన్నులపై సంపద లేదా వారసత్వ పన్ను ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకోవడానికి ప్రజలపై పరోక్ష పన్ను భారంపై ఎలాంటి ఉపశమనాన్ని పొందేందుకు నిరాకరించిందన్నారు. ప్రజలు మరియు
ఆర్థిక వ్యవస్థ యొక్క ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడంలో బడ్జెట్ విఫలమైందని అన్నారు. ఒకవైపున జనాభా పెరుగుతుండగా ఆహార ధాన్యాల ఉత్పత్తి పడిపోవడంతో దిగుమతులు పెరుగుతున్నాయన్నారు. అలాగే 20 లక్షల కోట్ల విదేశీమారక ద్రవ్యాన్ని ఏటా కోల్పోతున్నామని, నిరుద్యోగం విపరీతంగా పెరిగిందన్నారు. గ్రామీణ ఉపాధిహామీ దెబ్బతింటుందన్నారు. ద్రవ్యోల్బణం పెరిగి నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయని దీనిపై ఎటువంటి కార్యాచరణ బడ్జెట్లో లేదని తెలిపారు. బడ్జెట్లో కార్పొరేట్ విధానాలను అమలు చేస్తున్నారని, తెలుగు రాష్ట్రాల విభజన హామీల అమలు జరపడానికి కేంద్ర బడ్జెట్లో ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి హామీ ఇచ్చిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఊసేలేదని అన్నారు. కేటాయింపులు కూడా వీటికి చేయలేదన్నారు. గిరిజన యూనివర్శిటీ ములుగులో ఏర్పాటు చేసినప్పటికీ, అందుకు తగిన నిధులు కేటాయించలేదని తెలిపారు. పాలమూరు ఎత్తిపోతలను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించలేదని, మూసీ ప్రక్షాళన గురించి రాష్ట్ర ప్రభుత్వం మొర పెట్టుకున్నా స్పందించలేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్యాస్ సబ్సిడీ, జల్ జీవన్ మిషన్ క్రింద తెలంగాణకు 16,100 కోట్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినప్పటికీ, ఈ బడ్జెట్లో ఎలాంటి కేటాయింపులు లేవని అన్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు కేంద్రం మొండిచెయ్యి చూపిందని నున్నా తెలిపారు.



## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి భారీ స్పందన



**పెద్దపల్లి టౌన్ జూలై 23 అక్షరం న్యూస్ :** లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఉదయం 10గంల నుండి మ.2.00 గం వరకు పెద్దపల్లి జెండా చౌరస్తా దగ్గర ఉన్న అమర్ చంద్ కల్యాణమండపంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది ఈ కార్యక్రమం విజయవంతం అయిందని రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రి కరీంనగర్ వారి సహకారంతో నిర్వహించిన ఈ నేత్ర వైద్య శిబిరంలో 140 మంది కి పైగా హాజరయ్యారు వైద్య బృందం కంటిలో శుక్లాలు ఉండి కంటి చూపు మందగించిన 85 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు గుర్తించి వారిలో నుండి మొదటి బ్యాచ్ లో 44 మందిని బస్సులో రేకుర్తి తరలించారు త్వరలో మిగిలిన 41 మందిని రెండవ బ్యాచ్ గా రేకుర్తి కంటి హాస్పిటల్ కు పంపించి వారికి ఆపరేషన్ చేయించబడనని తెలపడం జరిగింది ఇట్టి ఉచిత నేత్ర వైద్య శిభిరానికి హాజరైనా 140 మందికి మరియు వారితో వచ్చిన సహాయకులకు మధ్యాహ్నం ఉచితంగా భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాగే పెద్దపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలోని అధిక వర్షాలకు నిరాశ్రయులు అయినా 25 మందికి లయన్ వేల్పుల ప్రశాంతి ఆర్థిక సహాయంతో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది ఈ క్యాంపు లో రేకుర్తి హాస్పిటల్ సిబ్బంది ప్రభాకర్ లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు వేల్పుల రమేశ్ సెక్రటరీ లయన్ బోడకుంట రాంకిషన్.ట్రెజరర్ లయన్ మీసాల సత్యనారాయణ రిజియన్ చైర్మన్ వేల్పూరి సంపత్ రావు మీల్స్ ఆన్ వీల్స్ కన్వీనర్ లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ కావేటి రాజగోపాల్ లయన్ కె.మహేందర్ రావు లయన్ దొమ్మటి కనకయ్య విమెన్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ బాధ్యులు ఎస్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ తల్లినీ దర్శించుకున్న మాజీ కార్పొరేటర్





**శేరిలింగంపల్లి జూలై 23 అక్షరం ప్రతినిధి :** గచ్చిబౌలి డివిజన్ మధురనగర్ కాలనీ లో బోనాల పండుగ సందర్భంగా శ్రీశ్రీశ్రీ ఎదురుగడ్డల మైసమ్మ తల్లి దేవస్థానంలో ముఖ్య అతిథిగా హాజరైయి ప్రత్యేక పూజలు నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కార్యక్రమంలో గ్రామస్తులు రమేష్ గౌడ్, శామ్లెట్ శ్రీనివాస్ నాయకులు గొర్రెంక సతీష్ ముదిరాజ్, దారుగుపల్లి నరేష్, మిద్దెల మల్లారెడ్డి, తిరుమలేష్ గ్రామస్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ కు శుభాకాంక్షలు



**శేరిలింగంపల్లి జూలై 23 అక్షరం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న తదనంతరం నగరిగారి ప్రీతం ని మర్యాదపూర్వకంగా వారి అధికారిక కార్యాలయంలో కలిసి అభినందనలు తెలియజేసిన టిపిసిసి కార్యదర్శి, 106 శేరిలింగంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ సామ్యూల్ కార్తీక్, యువజన నాయకులు రవీందర్, వినోద్ తదితరులు.పాల్గొనడం జరిగింది.

## రుణమాఫీ వర్తించలేదు...

**- ప్రభుత్వం, ఎస్బిఐ బ్యాంకు అధికారులు గానీ రైతులకు న్యాయం చేయాలి**




**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జూలై 23 అక్షరం న్యూస్:** ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ ఎన్ శ్రీకాంత్ మేనేజర్ రాహుల్ కుమార్ రైతుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో చాలామంది రైతులు రుణమాఫీకి దూరంగా ఉండవలసిన పరిస్థితి వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో డిసెంబర్ 9వ తారీకు చివరి డేట్ గా నిర్ణయించిన విషయం అందరికీ తెలిసిందే కాగా ఎస్బిఐ అధికారులు క్రాప్ లోన్ రెన్యువల్ చేసుకోవాలని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు సూచించడం జరిగింది అలాగే రైతుల కూడా దాదాపుగా ఎన్నికలకు ముందు ఆరు నెలల నుండి డబ్బులు కట్టి మళ్లీ తీసుకోవడానికి ప్రయత్నం చేశారు కానీ కాల్వ శ్రీరాంపూర్ ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్ మాత్రం ఇదిగో ఇస్తాం అదిగో ఇస్తాం రెండు నెలలకు రండి నెలకు రండి 15 రోజులు ఆగండి వారం రోజులు ఆగండి నాలుగు రోజులు ఆగండి అని రైతులను మభ్యపెడుతూ ఎలక్షన్ వచ్చేంతవరకు కూడా రైతులకు క్రాప్ లో ఇవ్వలేదు కొంతమంది రైతులు ఎన్నికలు పది రోజుల్లో వస్తున్నాయని రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ ప్రకటించాడని మాకు క్రాప్ లోను ఇవ్వాల్సిందేనని గట్టిగా అడిగారు మీకు రుణమాఫీ వస్తుంది ఆగండి ఎన్నికల తర్వాత డబ్బులు ఇస్తామని మభ్యపెట్టి ఎన్నికల తర్వాత పది రోజులకు 20 రోజులకు క్రాప్ లోను ఇవ్వడం జరిగింది తీరా చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో రుణమాఫీలో వారి పేర్లు లేకపోవడంతో ఆ యొక్క రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అటు ప్రభుత్వాన్ని నిందించలేము ఎవరిని అడగాలో తెలియని పరిస్థితిలో అయోమయంలో ఉన్నారు రైతులు ..కేవలం ఎస్బిఐ బ్యాంకు అధికారుల మూలంగానే రుణమాఫీకి దూరమయ్యామని ప్రభుత్వం గానీ ఎస్బిఐ బ్యాంకు అధికారులు గాని రైతులకు న్యాయం చేయాలని కోరుచున్నారు న్యాయం చేయని పక్షంలో రాస్తారోకోలు ధర్నాలు చేస్తామని రైతులు హెచ్చరించారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే లక్ష్యంగా కెపాసిటర్లు

**- ఓవర్ లోడ్ ను నియంత్రించేందుకు 600 కెవిఆర్ కెపాసిటర్లు ఏర్పాటు**
**- టీజీఎన్పీడీసీఎల్ సూపెరింటెండింగ్ బొంకూరి సుదర్శన్**



**పెద్దపల్లి టౌన్ జూలై 23 అక్షరం న్యూస్:** వినియోగదారులకు మరింత మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే లక్షంగా పెద్దపల్లి సర్కిల్ పరిధిలో కెపాసిటర్ బ్యాంకులు 64 నెం ఎస్ పెట్టినట్లు సూపెరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ తెలిపారు అలాగే మరిన్ని 2కెపాసిటర్ బ్యాంకులు పెట్టనున్నట్లు వివరించారు వోల్టేజ్ లో హెచ్చు తగ్గులు లేకుండా ఎంతగానో కెపాసిటర్ బ్యాంకులు ఉపయోగపడుతాయని అన్నారు కెపాసిటర్ బ్యాంకులు పెట్టడం వలన సబ్ స్టేషన్ లైన్లలో విద్యుత్ సరఫరాలో ఓవర్ లోడ్ కాకుండా నియంత్రస్తున్నదన్నారు సబ్ స్టేషన్ లలో 1ఎంవిఏఆర్ 2. ఎంవిఏఆర్ కెపాసిటర్లు పెడుతున్నామని తెలిపారు అలాగే 11 కెవి లైన్లలో 600 కెవిఆర్ కెపాసిటర్లు అమర్చడం వలన పవర్ ఫాక్టర్ మెరుగు పడుతుందని అన్నారు వ్యవసాయ పంపుసెట్లకు పారిశ్రామిక ఫీడర్లకు లోవోల్టేజ్ వలన మోటార్లు కాలిపోకుండా ఉండేందుకు కెపాసిటర్ బ్యాంకులు దోహద పడుతాయన్నారు విద్యుత్ సరఫరా వ్యవస్థలో రీయాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫ్యాక్టర్ ఘననీయంగా మెరుగు పరచడానికి కెపాసిటర్ బ్యాంకులు దోహద పడుతున్నాయని అన్నారు టెక్నికల్ నష్టాలు ఘననీయంగా తగ్గుతాయాని పరికరాల మన్నిక కూడా చాల కాలం పెరుగుతుందని అన్నారు పారిశ్రామిక వినియోగదారులకు కెపాసిటర్లు పెట్టుకోవడానికి ప్రోత్సహిస్తున్నామని అన్నారు వీటివలన ట్రాన్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలిపారు

# రానున్న కాలం దేశ భవిష్యత్తుకు సవాల్

**- నోట్లో బెల్లం పెట్టి, కంట్లో కారం కొట్టిన.! కేంద్ర బడ్జెట్**
**- యంసిపిఐ (యు) రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్**




**శేరిలింగంపల్లి జూలై 23 అక్షరం ప్రతినిధి:** యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ రెండు రోజుల సమావేశం మియాపూర్, ముజఫర్ అహ్మద్ నగర్ తాండ్ర రామచంద్రయ్య స్మారక భవన్ లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ తుడుం అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యంసిపిఐ (యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రాష్ట్రాలకు సమానమైన పద్ధతుల్లో ఆయా రాష్ట్రాల ఆదాయం ప్రాతిపదికన నిధులు కెటాయించలేదని, బిజెపి పాలిత బిజెపి కి మద్దతు ఇస్తున్న రాష్ట్రాలకు అదిక నిధులు కెటాయించి, బిజెపి పాలన లేని రాష్ట్రాలకు అరకొర నిధులు కెటాయించటం కేంద్ర బిజెపి పాలనలో పక్షపాత, సాచివేత, రాష్ట్రాల హక్కులను, రాజ్యాంగ స్ఫూర్తిని పూర్తిగా దెబ్బకొట్టడమే అని అన్నారు. బడ్జెట్ లో అన్ని వర్గాలకు సమాన నిష్పత్తిలో కెటాయింపులు జరుగలేదని డెబ్బై శాతం ఉన్న వ్యవసాయ రంగానికి బడ్జెట్ లో 40%, నిధులు కెటాయించాలసి ఉండగా 1.52 లక్షల కోట్లను కెటాయించటం, విద్యారంగానికి బడ్జెట్లో 30%, బడ్జెట్ కెటాయించాలసి ఉండగా కేవలం 1.48 లక్షల కోట్లు కెటాయించటం సబబు కాదని ఈ బడ్జెట్ నోట్లో బెల్లం పెట్టి, కంట్లో కారం కొట్టిన చందంగా ఉంది. ఇది పెట్టుబడిదారీ, కార్పోరేట్ వర్గాల ప్రయోజనం కోసం ఈ బడ్జెట్ కెటాయింపులు ఉన్నాయి అని ప్రజలు ఎక్కడికి అక్కడ ప్రజా ఆందోళనలు చేయాలని అని పిలుపునిచ్చారు.

**నోట్లో బెల్లం పెట్టి..కంట్లో కారం కొట్టిన.! బిజెపి..**

బిజెపి కేంద్రంలో నిన్న విడుదల చేసిన జీవో ప్రభుత్వ ఉద్యోగస్తులు ఆర్ యస్ యస్ లో పని చేయ వచ్చు అని జీవో విడుదల చేయడం అప్రజాస్వామిక చర్య అని రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తి భిన్నం ఐన చర్య అని ఇది అనేక త్యాగాలు చేసి నిర్మించు కొన్న లౌకికవాదం, ఫెడరల్ స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అని తక్షణమే జీవో ను రద్దు చేయాలని అన్నారు. ఒక వైపు మోడీ కి వ్యతిరేకంగా ఆర్ యస్ యస్ పేరుతో మీడీయాలో జోరుగా కార్పోరేట్ మనువాద మీడియా చేస్తున్న ప్రచారం అంతా ఉత్తినే అని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో తేటతెల్లం అయిపోయింది అని అన్నారు. ఇటీవల పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి సీట్లు తగ్గినప్పటికీ తెలుగుదేశం, జనతా దళ్ (యు) అండతో కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న తీరు దానికి బాబు, నితీష్ మద్దతు ఇస్తున్న తీరుపై ప్రజలు ప్రజా తంత్ర శక్తులు సంపూర్ణంగా వ్యతిరేకించాలని అన్నారు.

**మధ్యతరగతి వారికి గుదిబండలా మారిన బడ్జెట్?..**

సమావేశంలో యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం చేసింది అని బడ్జెట్ లో బయ్యారం స్టీల్ ప్లాంట్, కాజిపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కు జాతీయ హోదా కల్పించలేక పోవటం, జాతీయ రహదారులపై నిర్లక్ష్యం వహించటం, ఇంకా రాష్ట్ర విభజన హామీలను విస్మరించి కేంద్ర ప్రభుత్వం సవితి ప్రేమ వ్యక్తం చేయటం జరిగింది అని రాష్ట్ర అభివృద్ధి చేస్తాం అని ఫోజులు పెట్టి పార్లమెంటు కు తెలంగాణ నుంచి గెలిచిన 8 మంది పార్లమెంటు సభ్యులు ఏమి చేస్తున్నారని, ఎందుకు పార్లమెంటు లో ఉండటం వెంటనే రాజినామా చేయాలని ఈ సమావేశం ద్వారా డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర కమిటీ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్లు వల్లెపు ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్, కుంభం సుకన్య, వరికుప్పల వెంకన్న, ఎన్ రెడ్డి హంసా రెడ్డి,పెద్దారపు రమేష్, యస్ కే నజీర్, వాంకుడోతు తుకారాం నాయక్, గోనె కుమారస్వామి,మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోతు జబ్బర్ నాయక్, మైదం శెట్టి రమేష్, నర్రా ప్రతాప్, కంచ వెంకన్న, గుండె బోయిన చంద్రయ్య, కుసుంబ బాపురావు, పల్లె మురళి, కర్ర రాజిరెడ్డి, వంగాల రాగసుధ, తాండ్ర కళావతి, అంగడి పుష్ప, పి. బాగ్యమ్మ, కనుకం సంధ్య, గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి గార్లు పాల్గొన్నారు.

# సింగరేణి వాడుకొని రాజకీయ జోక్యం పెంచి కార్మికులను ఇబ్బందులకు గురి చేసింది టీబీజీకేఎస్

**- అధికారులు స్విఫ్ట్ చేంజ్ చేస్తే ఐఎన్టియుసిని అనడం హాస్య పదం**
**-సెంట్రల్ కమిటీ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 24 అక్షరం న్యూస్:** సింగరేణి వాడుకొని రాజకీయ జోక్యం పెంచి కార్మికులను ఇబ్బందులకు గురి చేసింది టీబీజీకేస్ యూనియన్ అని మేనేజ్మెంట్ షిఫ్ట్ చేంజ్ చేస్తే ఐ ఎన్ టి యు సి యూనియన్ అనడం హాస్యస్పందంగా ఉందని సెంట్రల్ కమిటీ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి అన్నారు. మంగళవారం సింగరేణి కోల్ మెన్స్ లేబర్ యూనియన్ - ఐ ఎన్ టి యు సి, ఆర్జి-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఓసిపి టు లో ఏర్పాటుచేసిన గేటు మీటింగ్ లో ముఖ్యఅతిథిగా సెంట్రల్ కమిటీ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి పాల్గొని మాట్లాడుతూ ఐ ఎన్ టి యు సి, సింగరేణిలో ఆరు ఏరియాలో గెలిచినటువంటి మా యూనియన్ కార్మికుల సమస్యల గురించి సింగరేణి భవిష్యత్తు గురించి, మా యూనియన్ సెక్రటరీ జనరల్, మినిమం వెజ్ బోర్డ్ కమిటీ చైర్మన్ బి జనక్ ప్రసాద్ డిపెండెంట్ ఉద్యోగాల కొరకు ఏజ్ అయిపోతున్న పిల్లల గురించి, 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క , శ్రీధర్ బాబు తో మాట్లాడి చేపియడం జరిగింది, కొత్త బొగ్గు గనులు కొరకు నూతన రిక్రూట్మెంట్ కొరకు సీఎం తో మాట్లాడినటువంటి ఘనత ఐ ఎన్ టి యు సి ది అన్నారు, కార్మికులకు ఇండ్ల స్థలాలతో పాటు 20 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం ఇప్పించే విధంగా ఐ ఎన్ టి యు సి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు, ఈ విధంగా కార్మికుల సంక్షేమ కొరకు మా యొక్క ఆలోచన విధానం ఉంటుందే గానీ, బిఆర్ఎస్ పార్టీ టీబీజీకేస్ యూనియన్ నాయకులు గత పది సంవత్సరాలు సింగరేణిలో ఉన్న ఆర్థిక వ్యవస్థను నాశనం చేసి సింగరేణి వాడుకొని రాజకీయ జోక్యం పెంచి కార్మికులను ఇబ్బందులకు గురి చేసింది, మీ యూనియన్ మీ పార్టీ కాదా అని చెప్పి అన్నారు,

కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ జి త్రి ఏరియాలో కార్మికులు పనిచేస్తున్నటువంటి పని స్థలాలు, రీసెల్టర్స్, రోడ్లు, కార్మికుల నివసించే క్వార్టర్లలో కార్ షెడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, స్టేడియం పరిసర ప్రాంతాలు, కార్మికులకు ఆధునికమైన పనిముట్లుతో పాటు, ఆపరేటర్లు పనిచేస్తున్నటువంటి డంపర్ లో ఏసీలు, సస్పెన్షన్ అంత కూడా మంచి ఉండాలని వీటిని సరి చేయాలని ఎప్పటికప్పుడు యజమాన్యం దృష్టికి తీసుకు వెళ్ళేది ఐఎన్టీయూసీ, అనుక్షణం కార్మికుల గురించి ఆలోచించేది మా యూనియన్ మా పార్టీ, ఈ మధ్యలో ఆపరేటర్ ఆంజనేయులు , ఫిట్టర్ వెంకటేశ్వర్లు , విద్యాసాగర్ మృతి చెందడం, బాధాకరమైనటువంటి విషయం మేము వారి కుటుంబానికి మెయిల్ చేసే విధంగా ఆలోచిస్తున్నాం, కానీ బిఆర్ఎస్ పార్టీ మరియు టీబీజీకేఎస్ యూనియన్ వాళ్లు శవ రాజకీయం చేస్తున్నారు, వాళ్ల మరణానికి ఐఎన్టీయూసీ మరియు కాంగ్రెస్ పార్టీ కారణమని వాళ్ల కుటుంబాలలో విష బీజాలు నూరుతూ, తప్పుడు ప్రచారం చేస్తున్నటువంటి స్థానిక మాజీ శాసనసభ్యులు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు, మేనేజ్మెంట్ షిఫ్ట్ చేంజ్ చేస్తే ఐ ఎన్ టి యు సి యూనియన్ అనడం హాస్యస్పందంగా ఉందన్నారు, మీ పార్టీ అధికారంలో ఉండగా సింగరేణిలో రాజకీయ జోక్యం పెంచినారు మరియు ఇష్టానుసారం మీ యూనియన్ కు సంబంధించిన వాళ్ళు మాస్టర్ పడి మీదనే తిరుగుతూ పని చేయకుండా తిరిగేవాళ్లు, మీ పార్టీ అధికారం లో ఉండగా షిఫ్ట్ చేంజింగ్లకు, ప్లేడేలకు కూడా మేనేజ్మెంట్ కు ఫోన్ చేసి ఇబ్బంది పెట్టే వాళ్ళు కానీ మా నాయకుడు రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఎప్పుడు కూడా ఆ విధంగా మేనేజ్మెంట్ కు ఫోన్ చేయలేదు, ఐ ఎన్ టి యు సి యూనియన్ చూసుకోవాలని మా యూనియన్ కి చెప్తున్నారు, మేము కార్మికుల శ్రేయస్సు కోరి సింగరేణి భవిష్యత్తు గురించి మా పార్టీ మరియు మా యూనియన్ పనిచేస్తుంది అన్నారు, ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు చేయడం మానుకొని బుద్ధిగా ఉండాలని చెప్తున్నాను,ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్ , అసంఘటిత జిల్లా కార్మిక ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు, దాసు , బ్రాంచ్ కార్యదర్శి సత్రం సమ్మయ్య , పిట్ కార్యదర్శులు రామిండ్ల మనోహర్ గారు, కే ఎన్ చారి , ఏ ఎల్ పి పిట్ కార్యదర్శి మందల కొమురయ్య , బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సందెల కుమార్ , మద్ది రాజకుమార్ , మందల రమేష్,అబ్దుల్ ఖాసిం, ఓడేటి చంద్రశేఖర్, బిక్ష నాయక్,బుచ్చన్న , మంగయ్య , తాటికొండ మొగిలి, బత్తుల రమేష్ , రహీముద్దీన్ , బుద్దే సదానందం, సత్తన్న, సుగుణాకర్, పులిపాక శ్రీనివాస్, సురేష్,లక్ష్మీనారాయణ, శ్రీనివాస చారి, రాజేశ్వరరావుగారు, అజయ్,మరియు ముఖ్య కార్యకర్తలు, కార్మిక సోదరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షర%శీ% న్యూస్) జులై 23 :** ప్రతి ఒక్కరికి సేవా గుణం ఉండాలని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ లయన్ యాదిరెడ్డి అన్నారు మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ వ్యవస్థాపక సభ్యుడు లయన్ మారుజోడు రాజు జన్మదినం సందర్భంగా రీజియన్ చైర్మన్ లయన్ మార్కాల యాదిరెడ్డి నేతృత్వంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికీ సేవా గుణం ఉండాలని ఆ ద్యేయంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ తమ కార్యకలాపాలను సాగిస్తూ అందరికీ స్ఫూర్తి నింపుతుంది అని అన్నారు. లయన్ మారుజోడు రాజు తమ క్లబ్ వ్యవస్థాపక సభ్యుడు అనీ తాను ప్రస్తుతం అమెరికాలో ఉన్నప్పటికీ తన సొంత ఊర్లో అన్నదాన కార్యక్రమం తన జన్మదినం సందర్భంగా చేయటం సంతోషంగా ఉందని అన్నారు. అన్నదాన కార్యక్రమం లో సుమారు 200 మందికి ఉచిత భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ లయన్ కూరెళ్ళ ఉపేందర్ గుప్త, అధ్యక్షుడు కందుల అనిల్ కుమార్, క్లబ్ కార్యదర్శి ప్రదీప్, కోశాధికారి రాజు గౌడ్, తాటి రవికుమార్, సురేష్, కర్ణాకర్, కడారి శ్రీనివాస్, దుద్దిళ్ళ రాజేందర్, శ్రీమతి త్రెసారెడ్డి, చింతకింది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందనున్న అధికారులకు ఆత్మీయ సన్మానం




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 24 అక్షరం న్యూస్:** జీ.ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో మంగళవారం ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పోరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.గురువయ్య, కార్పోరేట్ ఎన్విరాన్మెంట్ జనరల్ మేనేజర్ జె.వి.ఎల్.గణపతి లను ఆర్.జి-3 ఏరియా ఇంచార్జ్ జి.ఎం. ఎన్.రాధాకృష్ణ ఏరియాలోని వివిధ గనులు విభాగధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె.గురవయ్య సింగరేణి సంస్థలో సుమారు 42 సంవత్సరాల పాటు, జె.వి.ఎల్ గణపతి సుమారు 40 సంవత్సరాల పాటు వివిధ హోదాలలో, వివిధ గని విభాగాలలో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. గురువయ్య ఇదివరకు ఎప్పుడూ లేని విధంగా భద్రతా విభాగంలో ఎన్నో సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. అదేవిధంగా గణపతి వివిధ గనులకు సంబంధించి కేంద్ర పర్యావరణ విభాగం నుండి రావాల్సిన అనుమతులు తీసుకురావడంలో ఎంతో కృషి చేశారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్.జీ -2 ఏరియా జీ.ఎం ఎల్.వి.సూర్య నారాయణ, రామగుండం రీజియన్ సేఫ్టీ జి.ఎం. కె.హెచ్.ఎన్.గుప్తా, రెస్క్యూ విభాగం జీ.ఎం కె.శ్రీనివాస రెడ్డి, ఫైనాన్స్ ఎ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, ఎస్వోటుజీఎం జి.రఘుపతి, ప్రాజెక్ట్ అధికారులు కె.రాజేందర్, ఎన్.రమేష్, మధుసూధన్, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, అధికారులు కె.చంద్ర శేఖర్, బి.కర్ణ,రాజా రెడ్డి, ముప్పిడి రవీందర్ రెడ్డి, కాశీ విశ్వేశ్వర రావు, కె.ఐలయ్య, ఈ.లక్ష్మి నారాయణ ,బి.వి.సత్య నారాయణ, రాజేంద్ర ప్రసాద్, రాజేశ్వరీ తో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డుపై రాంగ్ సైడ్ వెళితే కఠిన చర్యలు

**- మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు**



**శేరిలింగంపల్లి జూలై 23 అక్షరం క్రైమ్ ప్రతినిధి:** దీప్తి శ్రీనగర్ యు-టర్న్ రోడ్డు, మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు అనగా మియాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, ఎస్ఐ పి మల్లేష్, ఎఐపి సుభాస్, పిఎస్ సిబ్బందితో కలిసి రాంగ్ సైడ్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో 10 టూవీలర్ వాహనాలను సీజ్ చేసి, లా అండ్ ఆర్డర్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రోడ్డుపై రాంగ్ సైడ్ లో వాహనాలు నడిపి ప్రజలకు హాని కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జీ.ఎం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 23 అక్షరం న్యూస్:** ఇటీవల ఓసిపి-2 గనిలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఉప్పుల వెంకటేశ్వర్లు, గాదం విద్యాసాగర్ కుటుంబ సభ్యులను సోమవారం ఆర్.జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకరరావు పరామర్శించారు. ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, సంతాపాన్ని ప్రకటించారు.(సింగరేణి సంస్థ పరంగా అండగా ఉంటామని అధైర్య పడవద్దని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు వై.వి రావు, జూపాక రామచందర్, ఎం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఈ.లక్ష్మీనారాయణ, సీనియర్ పిఓ బి. మురళి తదితరులు ఉన్నారు.

## రఘునాథపల్లి మండల కబడ్డీ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జులై 23 :** మండలకేంద్రంలో మంగళవారం కబడ్డీ అసోసి యేషన్ సభ్యులంతా కలిసి కబడ్డీ అసోసియేషన్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరి గింది.అందులో భాగంగా రఘు నాథపల్లి మండల కబడ్డీ అసోసి యేషన్ చైర్మన్ గా గంగిడి నరసిం హారెడ్డి,కబడ్డీ అసోసి యేషన్ మండల ప్రెసిడెంట్ గా ఎర్రోళ్ల కుమార్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ లుగా మినుముల వెంకట్ రెడ్డి, కౌడగాని మోహన్ రావు, మహమ్మద్ యాకూబ్,చీమలపాటి శ్రీనివాస్, సెక్రటరీగా తోటకూర గట్టయ్య యాదవ్, జాయింట్ సెక్రటరీలుగా ఏదునూరి ఉప్ప లయ్య,గాదె మహేందర్ రెడ్డి, మహ్మద్ సర్వర్, తోటకూరి మహేష్,కోశాధికారిగా చీమలపాటి రవీందర్ జీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా తోటకూరి అనిల్, రంగు రాజు, బండి కుమార్,నూనెముంతల యాకస్వామి, బిర్రు మధు,వంగ శ్రీనివాస్, ముప్పిడి సాంబ, పండుగ శ్రవణ్, కాయితోజు భద్రయ్య,కడారి శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

## మానవత్వం చాటుకున్న పెద్దపల్లి ఎంపీ, చెన్నూరు ఎమ్మెల్యే



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జూలై 23 అక్షరం న్యూస్:** మండలంలోని ఆశన్నపల్లి గ్రామానికి చెందిన మంద ఐలయ్య ఏడు నెలల క్రితం మరణించగా ఇటీవల సోమవారం రోజున వాళ్ళ భార్య మంద భాగ్య మరణించినారు. ఆ గ్రామంలోని మంద అన్వేష్, మాజీ సర్పంచ్ మంద వెంకన్న ఆధ్వర్యంలో ఈ విషయాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి ఈ సమాచారాన్ని చేరవేయగా వెంటనే స్పందించి ఆ కుటుంబం నిరుపేదం కావడంతో వారి యొక్క కుమారునికి , కుమార్తెకి ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వం చాటుకున్నారు.

## ప్రమాదానికి కారణమైన సింగరేణి అధికారులపై హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలి

**- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ డిమాండ్**



**రామగిరి, (పెద్దపెల్లి జిల్లా) జూలై 23 అక్షరం న్యూస్:** ఆర్జీ-3 ఏరియాలోని ఒసిపి-2లో జరిగిన ప్రమాదానికి కారణమైన సింగరేణి అధికారులాపై హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలనీ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సెంటినరీ కాలనీ లో ఒసిపి-2లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఉప్పు వెంకటేశ్వర్లు కుటుంబాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డిలతో కలిసి పరామర్శించారు. సింగరేణి అధికారుల తప్పిదలవల్లే ప్రమాదం జరిగిందని, సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి తప్ప కార్మికుల రక్షణ, సంక్షేమాన్ని యాజమాన్యం మరిచిందన్నారు. కార్మికుల ప్రమాదానికి సింగరేణి అధికారులు బాధ్యత వహించాలని, బాధ్యులపై హత్య నేరం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు సింగరేణి వ్యాప్తంగా ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు వారి అర్హతకు తగ్గ ఉద్యోగం కల్పించాలన్నారు. బీజేపీ పార్టీ తరఫున ఈ సంఘటనను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఆయన వెంట పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్, గొట్టముక్కల సురేష్ రెడ్డి, మెరుగు హనుమంతు గౌడ్, క్యాతం వెంకటరమణ, పెద్దపల్లి రవీందర్, రామగిరి మండల పార్టీ అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్, తీగల శ్రీధర్, తోట్ల రాజు, కందుల రమేష్, రసూరి అరుణ్ తదితరులు పాలుగోన్నారు.

# ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**-అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి...**





**భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/జూలై23/అక్షరం న్యూస్ :** మహిళల రక్షణ కోసం వారి హక్కుల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద మహిళా సంఘం గా ముందుకు సాగుతూ సమానత్వం స్త్రీ విముక్తి సాధన కోసం ఐక్య పోరాటాలు చేస్తూ మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం పట్టణంలో అక్టోబర్ 22, 23 ,24 తేదీలలో నిర్వహించబోతున్నట్లు మల్లు లక్ష్మి ప్రకటించారు. ఈ మహాసభల జయప్రదం కోసం మేధావులు, అభ్యుదయవాదులు, మహిళ సంఘాల నాయకురాలు, శ్రామికులు ,కర్షకులు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. మంచి కంటి భవన్లో మంగళవారం ఐద్వా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి విస్తృత సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా కెప్టెన్ లక్ష్మీ సెహగల్ 12వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. కెప్టెన్ లక్ష్మీస్ చేసిన కృషి త్యాగాలపై ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి సాధించాలని తెలిపారు. లక్ష్మీ సేయాలి ఆశయ సాధన కోసం ప్రతి మహిళ ఉండాలని మల్లు లక్ష్మి కోరారు. సమాజంలో పురుషాధిక్యత అధికంగా కొనసాగుతున్న నేటి సమయంలో, మహిళా శ్రమను చిన్నచూపు చూస్తూ వారి హక్కులకు భంగం కలిగే విధంగా వ్యవహరిస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలపై ఐద్వా నికరంగా పోరాటం చేస్తుందని ఆమె అన్నారు . మహిళను ఒక సరుకుగా చిత్రీకరిస్తూ మహిళల శ్రమను అగౌరవ పరుస్తూ సమానత్వం లేకుండా చేసి మహిళలను కేవలం రెండవ తరగతికి చెందిన వ్యక్తిగా చిత్రీకరిస్తున్న పాలకవర్గాల విధానాలపై మహిళల సమానత్వం కోసం దేశవ్యాప్త ఉద్యమాన్ని కొనసాగిస్తున్నామన్నారు. మహిళల హక్కుల కోసం పోరాటాలు చేస్తున్న ఐద్వా సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కోసం ఐద్వా తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కొత్తగూడెం పట్టణంలో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ మహాసభలో 600 మంది ప్రతినిధులతో పాటు, ఐద్వా జాతీయ నాయకురాళ్ళు, రాష్ట్ర నాయకత్వం ప్రతినిధులు పాల్గొనబోతున్నారని రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అరాచకత్వాలు దాడులపై క్షుణ్ణంగా చర్చించి భవిష్యత్తు పోరాటాలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు మహిళలను ప్రజలను చైతన్యం చేసి నూతన సమాజం నిర్మించే దానికోసం అభ్యుదయ భావాలతో కలిగిన వ్యవస్థను నిర్మించడానికి ఈ రాష్ట్ర మహాసభల్లో చర్చించబోతున్నట్లు తెలిపారు. అనంతరం ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మహిళల సాధికారత కోసం 6 గ్యారంటీలు అమలు చేస్తామని మంచి పాలన అందిస్తామని ఒక వైపు చెబుతూనే మరోవైపు నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి మహిళల పైన తీవ్ర భారాన్ని మోపి ప్రజా వ్యతిరేక విధానాలు ఆలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనపై నికార్సైన ఉద్యమాలు నిర్మించడానికి ఈ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆమె అన్నారు. వంటింటికే పరిమితం కావాలని మహిళలకు రాజకీయాలు వద్దని బానిసలాగా చాకిరి చేయాలని బిజెపి ప్రభుత్వం చేస్తున్న వాదనపై ప్రత్యేకంగా ఈ మహాసభలో చర్చించబోతున్నట్లు రాజ్యాంగ అమలులో మహిళలకు పాత్ర చాలా హీనంగా ఉందని మహిళలకు అన్ని రకాల చట్టాలు అనుకూలంగా ఉన్నప్పటికీ దాని అమలులో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమాలు నిర్మిస్తామని ఆమె ప్రకటించారు. ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షురాలు డి లక్ష్మి అధ్యక్షత వహించగా 5వ జిల్లా కార్యదర్శి మండలపు జ్యోతి జిల్లా సహాయ కార్యదర్శి సందకూరి లక్ష్మి, ఉపాధ్యక్షురాలు లీలావతి, వాణీ , కున్సోత్ లక్ష్మి, జిల్లా జిల్లా కమిటీ సభ్యులు, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# మెడికో విద్యార్థికి అండగా శ్రీ సీతారామ సేవా సమితి

**- 10వేలు ఆర్థిక సహాయం అందజేసిన సభ్యులులి**
**- ప్రతీ ఏడాది 10వేలు అందజేస్తామని హామీలి**



**జ్యోతి నగర్ జులై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఉత్తమ మార్కులు సాధించి, మెడికల్ సీటు పొందినందుకు సంతోషపడాలో.. ఎంబీబీఎస్ చదువులు చదివించడానికి ఆర్థిక స్థోమత సరిపోదని బాధపడాలో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఓ విద్యార్థికి... రామగుండం ఎన్టీపీసీలోని అన్నపూర్ణ కాలనీకి చెందిన శ్రీసీతారామ సేవా సమితి సభ్యులు అండగా నిలిచారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంకు చెందిన కొత్తూరు ఆదిత్య అనే నిరుపేద విద్యార్థి, ఎంబీబీఎస్ సెకండియర్ చదువుతున్నాడు. వైద్య విద్య చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. విషయం తెలుసుకున్న శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ స్పందించి, అదిత్యకు చేయూతనివ్వడానికి తోటి సభ్యులను కదిలించారు. సభ్యుల నుంచి సేకరించిన 10,000 వేల రూపాయలను, మంగళవారం నేరుగా ఆదిత్య ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆదిత్య మెడికల్ చదువు పూర్తయ్యేవరకు ప్రతీ సంవత్సరం సంవత్సరానికి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని కుటుంబానికి భరోసా ఇచ్చారు. వైద్య విద్య పూర్తి చేసిన తర్వాత భవిష్యత్తులో తను కూడా ఆదిత్య పేదవారికి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య తల్లి సంధ్య, సేవా సమితి సభ్యులు గోలివాడ చంద్రకళ, శ్రీరామోజు చంద్రమౌళి, కంది సుజాత, మండల రమాదేవి, మెడగొని స్వప్న, గాదం సరిత, లక్ష్మి, పిట్టల చంద్రకళ, ఆదిత్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.



# రూపేకార్డులను మాయం చేసిన దొంగలపై చర్యలు తీసుకోవాలి

**- తల్లాడ సొసైటీ సీఈఓకు వినతి అందజేత..**



ఖమ్మం/ తల్లాడ జూలై 23 (అక్షరంన్యూస్): గత ప్రభుత్వ హయాంలో తల్లాడ సొసైటీ పరిధిలో రూపేకార్డులు మాయం చేసిన తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన దొంగలపై తగిన చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన నాయకులు తల్లాడ సొసైటీ సీఈవో నాగబాబుకు మంగళవారం వినతిపత్రం అందించారు. రైతులకు సంబంధించిన రూపే కార్డులు దొంగిలించి లక్షలాది రూపాయల సొమ్మును దోచుకున్నారని పేర్కొన్నారు. దుగ్గిదేవరా వెంకటకృష్ణారావు, బెల్లంకొండ చిన్న సైదులు పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతిలో పేర్కొన్నారు. సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు తెలియజేయాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో మల్లవరం గ్రామానికి చెందిన నాయకులు ఎర్రి నరసింహారావు, అయినాల రామలింగేశ్వరరావు, భూక్య అంజి, రామ అప్పారావు, తదితరులు ఉన్నారు.

# బీజేఎంసీలో అధ్వాన్న స్థితిలో రోడ్లు







**- సాక్షాత్తు శాసనమండలి మాజీ చైర్మెన్ నివాస సమీపంలోనే ప్రయాణాలు సాగించలేని రీతిలో రోడ్డు**
**- పట్టించుకోవడంలో విఫలమవుతున్న అధికారులు**
**- పరిష్కరించాలని కోరుతున్న ప్రజలు**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 23/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రోడ్లు అధ్వాన్నంగా మారిపోతున్నారు. కురుస్తున్న వర్షాలకు రోజురోజుకు రోడ్లు ప్రయాణాలు సాగించేందుకు వీలు లేకుండా తయారవుతున్నాయి. సాక్షాత్తు శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ నివాసానికి సమీపంలోని కిస్మత్పూర్ నుంచి బండ్లగూడ వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డు దయనీయమైన స్థితిలో ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రయాణాలు సాగించే క్రమంలో ఎక్కడ కింద పడి ప్రమాదాలు జరుగుతాయోనని ఆందోళన చెందుతున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు, ప్రజా ప్రతినిధులు సైతం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రయాణాలు కష్టతరంగా మారాయని ప్రయాణికులు, పాదాచరులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ రోడ్డు గుండా నిత్యం వేల సంఖ్యలో ప్రజలు ప్రయాణాలు సాగిస్తుంటారు. గత కొన్ని సంవత్సరాలు రోడ్డు ఇలానే ఉంది. స్థానికులు తెలిపారు. అధ్వానంగా కేకే నగర్ 1 రోడ్లుబండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఫీల్డ్ గూడ్ హెూమ్స్ వద్ద కూడా రోడ్డు అద్వానంగా తయారైందని స్థానికులు పేర్కొన్నారు. ఫీల్డ్ గుడ్ హెూమ్స్ నుంచి శ్రీనివాస నగర్, మరియు భైరగి గూడా కు వెళ్లే ప్రధాన రహదారి గుంతలతో కూచించుకుపోయిందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఇక్కడ వాహనాలు వెళ్లే సమయంలో బైక్ పై వెళ్లే వారు కింద పడిపోతున్నారని స్థానికులు తెలిపారు. ఈ రోడ్డు గురించి చాలా సార్లు ఫిర్యాదులు చేశామని, ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు తెలుపుతున్నారు. కాగా గతకొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఈ రోడ్డంతా ప్రయాణాలు సాగించేందుకు వీలు లేకుండా తయారైందని, తక్షణమే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. బోనాల ఉత్సవాలు సైతం సమీపిస్తున్నాయని అధికారులు స్పందించి రహదారిని బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

# రైతు వేదిక లో జరిగిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్



చొప్పదండి /కరీంనగర్,జులై 23 (అక్షరం న్యూస్ )

చొప్పదండి రైతు వేదిక లో మంగళవారం రోజున వ్యవసాయ శాఖ కమీషనరెట్,ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ వారు నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో రైతుల కు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటల పైన రైతులకు శాస్త్రవేత్తల ద్వారా రైతులకు పంటల సాగు మేలుకవలు,ఎరువుల యాజమాన్యం పద్ధతులను వివరించారు.ఈ కార్యక్రమం లో చొప్పదండి మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## వైద్యాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన సేవలు అందించాలి ...





అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్

ఖమ్మం /తల్లాడ జూలై 23 (అక్షరంన్యూస్)

వైద్యాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన సేవలు అందించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్, తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యాధికారులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. అందుబాటులో ఉన్న మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్రానికి వైద్య పరీక్షలకు సేకరిస్తున్న నమూనాలను గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ అన్నారు.

## సబ్బండ వర్గాలకు సంక్షేమ బడ్జెట్..

బీజేపీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు

ఖమ్మం /తల్లాడ జూల్కై 23 (అక్షరంన్యూస్)



కేంద్ర ఆర్దిక మంత్రి నిర్మలమ్మ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ సబ్బండ వర్గాలకు సంక్షేమ బడ్జెట్ అని బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్ధి తాండ్ర వినోద్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 8 నెలల కాలానికి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టి అందరి మన్ననలూ అందుకుంటున్నారని వినోద్‌రావు అన్నారు. ఈ బడ్జెట్ లో కీలక రంగాలన్నిటికీ పెద్దపీట వేశారని, ముఖ్యంగా యువత కు స్కిల్ డెవలపెంట్, ఉద్యోగ అవకాశాలు పెంచటం, వ్యవసాయానికి పెద్ద పీట వెయ్యడం, వచ్చే 2 సంవత్సరాలలో కోటి మంది రైతులు సహజ వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, 10000 బయో ఇన్పుట్ రిసోర్స్ సెంటర్స్ నెలకోల్పోడానికి చర్యలు, టూరిజం, మౌళిక సదుపాయాలు కల్పన, స్థానిక పరిశ్రమలు, తయారీ రంగం అభివృద్ధి కి ఈ బడ్జెట్ ద్వారా చర్యలు తీసుకున్నారని అన్నారు. చిన్న తరహా వ్యాపారానికి రుణ సౌకర్యాలు పెంపు ఇవన్నీ దేశ ప్రజల సమగ్ర అభివృద్ధి కి దోహదం చేస్తుందని, వినోద్ రావు అన్నారు. తాను మెదక్ కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) చైర్మన్ గా ఉన్నపుడు రైతులకు బయో ఇన్‌పుట్స్ అందజేసిన ఫలితాలను ప్రత్యక్షంగా పరిశీలించి పంచాయతీల వారీగా బయో ఇన్‌పుట్స్ రైతులకు అందజేసే చర్యలను బడ్జెట్ లో తీసుకొన్నందుకు నిర్మల సీతారామన్ కు బీజేపీ నేత తాండ్ర వినోద్ రావు తన కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానంగా కేంద్ర బడ్జెట్ ప్రగతిదాయకంగా, దీర్ఘకాలిక దృష్టితో రూపొందిందని అయన ప్రశంసించారు. రాబోయే మూడు దశాబ్ధాలకు ఈ బడ్జెట్ రోడ్‌మ్యాప్ అందించిందని బీజేపీ నేత తాండ్ర వినోద్‌రావు అన్నారు. కీలకమైన ఉపాధి కల్పనపై బడ్జెట్ ప్రత్యేకంగా దృష్టిసారించడం అభినందనీయమని తాండ్ర వ్యాఖ్యానించారు. భారతదేశంలోని సహజ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేశారని కీర్తించారు. టూరిజం, ఎంఎస్‌ఎంఈ, స్టార్టప్‌లు, స్పేస్ వంటి భిన్న రంగాల ద్వారా ఉద్యోగాలను అందుబాటులోకి తీసుకురావడంపై దృష్టి సారించారని ఇది నిజంగా అభినందించ దగిన బడ్జెట్ అని హర్షం వెలిబుచ్చారు. నగరీకరణ, నూతన పారిశ్రామిక కారిడార్‌లు, గ్రోత్ సెంటర్లు వృద్ధికి కీలకంగా మారతాయని తాండ్ర వినోద్‌రావు పేర్కొన్నారు. పేద, మధ్యతరగతికి రూ. 17,500 వరకూ పన్ను ఆదా అవడం స్వాగతించదగిన పరిణామమని పేర్కొన్నారు. దేశం అన్ని విధాలుగా వృద్ధి చెందితే పేద, మధ్యతరగతి వృద్ధి చెందుతుందని, దేశం ఎదిగితే మధ్యతరగతి కూడా ఎదుగుతుందని తాండ్ర పేర్కొన్నారు. అందుకే ఈ బడ్జెట్ ద్వారా దేశ వృద్ధికి ఊతమిస్తూ మధ్యతరగతికి ప్రయోజనం అందించే ప్రయత్నం జరిగిందని వివరించారు.

# తిరుమలాయపాలెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్







విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన అదనపు కలెక్టర్...

ఖమ్మం/ తల్లాడ జూలై 23( అక్షరంన్యూస్)

మంగళవారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తిరుమలాయపాలెం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన అదనపు కలెక్టర్, విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పార్య పుస్తకాలు, యూనిఫామ్ అందించారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన, కాస్మెటిక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యాలయం లోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను పరిశీలించారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ అన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్న తెలిపిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం /తల్లాడ జూలై 23 (అక్షరంన్యూస్)

మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టర్, ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలోని నాలెడ్జి సెంటర్ లో ఇందిరా మహిళా డైరీపై నిర్వహించిన సదస్సులో పాల్గొని, మహిళా సమైక్య సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రారంభించే వ్యాపారంపై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. వ్యాపారం ఎక్కువ కాలం కొనసాగేలా సమిష్టి సహకారంతో ముందుకు సాగాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమం ద్వారా, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులచే పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టి, విజయవంతంగా పూర్తి చేసుకుంటున్నామన్నారు. 85 శాతం పనులు పూర్తయ్యాయని, మిగులు పనులు త్వరితగతిన పూర్తి చేసి జిల్లాకు మంచిపేరు తేవాలన్నారు. మహిళా సంఘాలచే మహిళా శక్తి కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసి, పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ ల తయారుచేసుకున్నామన్నారు. మహిళల కోసం మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ పథకాల కార్యాచరణ చేపట్టామన్నారు. మహిళలు వ్యాపారాన్ని ప్రారంభించే ముందు, ఉత్పత్తి అయ్యే వస్తువుకు సంబంధించి డిమాండ్, మార్కెటింగ్ కు సంబంధించి కార్యాచరణపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. మహిళా సంఘాలన్నీ ఒకేచోట ఒకే విధమైన వ్యాపారాలను నిర్వహించడం కాకుండా, ఆయా ప్రదేశాల డిమాండ్, మార్కెటింగ్ పరిస్థితులకు అనుగుణంగా వ్యాపారాలను ప్రారంభించాలన్నారు. వ్యాపారాన్ని సమిష్టిగా నిర్వహించడమే కాకుండా, వ్యాపార వృద్ధి కూడా సంపూర్ణ సహకారంతో, పరస్పర అవగాహనతో, ఎలాంటి అపోహలకు తావులేకుండా చేపట్టినప్పుడే అద్భుతమైన విజయాన్ని చవిచూడగల్గుతామన్నారు. స్వయం సహాయక సంఘాలచే చేపట్టిన వ్యాపారాలు అనుకున్న విజయాలు సాధించినప్పటికి, కొంతకాలానికి వ్యాపారం మానేస్తారని, కొంతకాలం నడిపించామా, తర్వాత మూసివేసాం అన్న చందంగా కాకుండా మంచి నాణ్యతతో, డిమాండ్ కు తగ్గ సరఫరా అందిస్తూ, వినియోగదారుల విశ్వాసాన్ని చూరగొని, వ్యాపారాన్ని దినదిన అభివృద్ధి చేసుకోవాలన్నారు. వ్యాపారాన్ని ఎక్కడ ప్రారంభించాలనుకున్న మన సామర్థ్యం, తోటివారి సహకారం, నిజాయితీ గురించి స్పష్టమైన అవగాహన పొందాలన్నారు. వ్యాపారాన్ని సునాయాసంగా లాభసాటిగా మార్చుకోగలిగే ధీమాతో, మహిళా సంఘాలన్నీ సమన్వయంతో ఆదర్శంగా ముందుకు సాగాలన్నారు. మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో మీ సేవా కేంద్రాలు, ఈవెంట్ మేనేజ్మెంట్, డైరీలు, డైరీ వ్యాపారాలు, క్యాంటీన్ల ఏర్పాటు, బ్యూటీ పార్లర్ ల ఏర్పాటు తదితర అన్నిరకాల ఉపాధికల్పనకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించడంతో పాటు రుణ సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన తెలిపారు. డిమాండ్ ప్రాతిపదికన యూనిట్లు ఎంచుకుంటే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మహిళలతో అభిప్రాయాలు, వారి అనుభవం, ఆలోచనలను కలెక్టర్ పంచుకున్నారు.

అంతకుముందు కలెక్టర్ మీనవోలు గ్రామంలో మిల్క్ డైరీ నడుపుతున్న కేంద్ర నిర్వాహకులు మహబూబ్ తో ముచ్చటించారు. డైరీ వ్యాపారం నిర్వహణ, లాభనష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. డైరీ వ్యాపారానికి అనువైన పరిస్థితి గురించి, అభివృద్ధి గురించి ఆరా తీశారు. నాలెడ్జి కేంద్రం వద్ద మొక్కలు నాటారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. ఎర్రుపాలెం లో ప్రస్తుతం నడుస్తున్న చిల్లింగ్ కేంద్రాన్ని భవనంలోకి మార్చడానికి, మిల్క్ సీలింగ్ సెంటర్ ఏర్పాటుకు అనుకులతను పరిశీలించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వేణు మనోహర్, డీఎల్డీవో కె.కిషోర్, అడిషనల్ డిఆర్డీవో మహ్మద్ నూరుద్దీన్, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ ఉషాశారద, ఎంపిడిఓ సురేందర్, ఖమ్మం విజయ డైరీ మేనేజర్ సిద్దేశ్వర్, గౌతమి జిల్లా సమైక్య అధ్యక్షురాలు టి. సుహాసిని, ఇందిరా డైరీ అధ్యక్షురాలు అన్నపూర్ణ, డిపిఎం, ఏపీఎంలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల పేపర్ లెస్ బడ్జెట్ ఒక హెల్ప్ లెస్ బడ్జెట్..

కుర్చీ కాపాడుకోవడం కోసమే మిత్రపక్షాలకు బడ్జెట్ వడ్డింపు..

మోడీ ఊత కర్రలకు ఆర్థిక ఊతం..

బడ్జెట్ కేటాయింపులో జాడరాని తెలంగాణ రాష్ట్రం..

సామాన్యుడికి భరోసా లేని బడ్జెట్.. బీపీ నాయక్..

ఖమ్మం/వైరా జూలై 23 (అక్షరంన్యూస్)



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్, ఆశాజనకంగా లేదని, తెలంగాణ విషయంలో ఒక్క రూపాయి కేటాయించాలంటే బిజెపి నాయకులకు మనసు ఒప్పదని కాంగ్రెస్ నేత బీపీ నాయక్ అభిప్రాయపడ్డారు.నరేంద్ర మోడీ కేవలం తన కుర్చీ కాపాడుకోవడం కోసం, గత పది ఏళ్లలో అనేక ప్రభుత్వాలను పడగొట్టిన పాపం తన ప్రభుత్వానికి వస్తుందేమో అన్న భయంతో కేవలం ఊతమిచ్చే రెండు పార్టీలకు ఆయా రాష్ట్రాలకు ఆర్థిక ఊతం ఇవ్వాలనేది ఈ బడ్జెట్ సారాంశం తప్ప, సామాన్యుల బతుకులకు భరోసా ఇచ్చే విధంగా లేదని, రాష్ట్రాలకు అభివృద్ధి పంచే మార్గంగా లేదని తీవ్రంగా విమర్శించారు. జాతీయ మొత్తం స్థూల ఆదాయం 32 లక్షల కోట్లు అయితే, కేవలం పన్నుల నుండే 29 లక్షల కోట్లు రాబడుతున్నారని, ఇది సామాన్యుడి నడ్డి విరిచే విధానం అని, ఉద్యోగస్తులు, చిరు వ్యాపారులకు గండి కొట్టే విధానమని అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రధాని,కేంద్ర మంత్రులను పలుమార్లు కలిసి తెలంగాణకు రావలసిన నిధులపై, నడుస్తున్న ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఇచ్చిన, వాటి యొక్క ఆవశ్యకతను తెలియజేసిన కూడా

బయ్యారం స్టీల్ ప్లాంట్, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా, హ్యాండ్లూమ్ పార్క్, టెక్స్టైల్ పార్క్, కొత్త రైల్వే ట్రాక్ల పునరుద్ధరణ లాంటి అంశాలు ఏమీ లేకుండాలి తెలంగాణకు దారుణంగా అవమానించి వివక్షత చూపారని మండిపడ్డారు.

# వచ్చే ఆగస్టు మొదటి వారంలో స్కాలర్షిప్ ఫీజ్ విడుదల చేయాలి

- లేకుంటే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం
- -పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న పట్టించుకోని ప్రభుత్వం
- -రేపటి బడ్జెట్ లో 30% నిధులు కేటాయించాలి
- -విద్య శాఖ మంత్రుని నియమించాలి
- -ప్రభుత్వాన్ని హెచ్చరించిన బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూలై 23 (అక్షరం న్యూస్): వచ్చే నెల ఆగస్టు ఐదో తారీకు లోపు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేకుంటే జిల్లా కార్యాలయాన్ని ముట్టడిస్తామని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ విలేకరుల సమావేశంలో రవి గౌడ్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు మరియు రియంబర్స్మెంట్ ఫీజును వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలు మొదలై రెండు నెలల గడుస్తున్న ఇంతవరకు విద్యార్థుల సమస్యల మీద విద్య వ్యవస్థ పైన ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అధికారంలోకి రాకముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్న విద్యశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గు చేటని అన్నారు. కొన్ని కళాశాల యజమాన్యాలు విద్యార్థులకు టీసీలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పై చదువుల కొరకు టీసీలు లేక సతమతమవుతున్నారని అన్నారు. రేపు నిర్వహించబోయే బడ్జెట్ సమావేశాలలో విద్యార్థులకు బడ్జెట్ లో 30% కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరిస్తూ వచ్చే నెల ఆగస్టు ఐదు తారీకు లోపు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని చేయకపోతే జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు కోడం వెంకటేష్, రుద్రవేణి సుజిత్, వావిలాల సాయి, శ్రీనివాస్, కోడి రోహిత్ సాయి, మూడం సాయి, బైరాగిని హర్షిత్, మిర్యాల సంపత్, సిద్ధార్థ, కరోల అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ టు తెలంగాణకు మొండి చెయ్యి



కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ బిజెపి ఎంపీలు అంత వెంటనే రాజీనామా చేయాలి

బలహీన ప్రధానమంత్రి, ఏపీ, బీహార్ సీఎం లకు భయపడి అధిక నిధులు. బిజెపి పక్షపాత వైఖరిని ఖండించండి

పరిమి శ్రీనివాసరావు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భద్రాచలం

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జూలై 23 /అక్షరం న్యూస్ : . దేశ పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపినందుకు, విభజన హామీల సందర్భంగా ఇచ్చిన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, మరియు అధిక నిధులు రాబట్టడంలో విపులమై నందుకు వెంటనే కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి బండి సంజయులతోపాటు బిజెపి పార్లమెంటు సభ్యులు వెంటనే రాజీనామా చేయాలని పరిమి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. దేశములో అన్ని ప్రాంతాలను రాష్ట్రాలను సమానంగా, సమపాళ్లలో చూడవలసిన దేశ ప్రధాని ఆర్థిక మంత్రులు ఆంధ్రప్రదేశ్ బీహార్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు భయపడి పదవి కాపాడుకోవడానికి, వారు కోరిన కోరికలు అన్నింటిని బడ్జెట్లో పెద్ద సంఖ్యలో నిధులు కేటాయిండాన్ని, విభజన హామీలో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను పూర్తిగా వదిలేయడన్ని, బిజెపి రాష్ట్ర నాయకుల తెలంగాణ వ్యతిరేక వైఖరిని రాష్ట్ర ప్రజలు ప్రజాస్వామిక వాధులు అర్థం చేసుకోని ఖండించాలని, నిరసన తెలిపాలని ఆయన కోరారు

# ఎన్టిపిసిలో ఘనంగా బిఎంఎస్ 70వ ఆవిర్భావ దినోత్సవం



జ్యోతి నగర్ జులై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ భారతీయ మజ్దూర్ సంఘ్ 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎన్టిపిసి కార్మిక సంఘం ఆధ్వర్యంలో జ్యోతి నగర్ టౌన్షిప్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్ర హాజరై బి ఎం ఎస్ జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికుల కోసం పనిచేసే యూనియన్ బి ఎం ఎస్ అని అన్నారు. అత్యధిక కార్మికుల సంఖ్య కలిగిన బిఎంఎస్ కార్మికుల న్యాయమైన కోరికలను సాధించడంలో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి కార్మిక కార్యదర్శి సాగర్ రాజు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ ఆపరేషన్స్ కోసం రంగంలోకి దిగిన చైనా ఇంజినీర్ల బృందం..





ఖమ్మం/తల్లాడ జూలై 23 (అక్షరంన్యూస్)

నేడు పంప్ హౌస్ 2 పూసుగూడెం వద్ద మోటార్లను ట్రయల్ రన్ కు సిద్ధం చేస్తున్న చైనా ఇంజనీర్ల బృందం.సీతారామ ప్రాజెక్టు మెయిన్ కెనాల్ పనులు

జూలై 30వ తేదీ వరకు పూర్తి చేసి ఏన్కూర్ కెనాల్(18%వా%) ద్వార సాగు నీరు సరఫరా చేయుటకు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే సీతారామ ప్రాజెక్టు నందు 3

పంపుహౌస్ నిర్మాణాలు పూర్తి చేశామని, అందులో %దీ.+% కొత్తూరు వద్ద గల మొదటి పంపుహౌస్ నందు మోటార్ ట్రయల్ రన్ తేది 27.06.2024 నాడు విజయవంతంగా పూర్తి చేశామని మంత్రి తెలిపారు. అలాగే పూసులగూడెం వద్ద గల 2వ పంపుహౌస్ లోని పంపులను జూలై 30వ తేదీన మరియు కమలాపురం వద్ద గల 3వ పంపుహౌస్ లోని పంపులను ఆగస్టు 9వ తేదీన ట్రయల్ రన్ చేసేలా పనులు కొనసాగుతున్నాయని తెలియజేశారు.అయితే 18%వా% డిస్ట్రిబ్యూటరి కెనాల్ వద్ద %+ఝా% వారి గ్యాస్ పైపులైను కాలువను దాటుతున్నదని, కాబట్టి %+ఝా% గ్యాస్ పైపులైను క్రాసింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ గారితో పాటు ఆంధ్రప్రదేశ్ మరియు గుజరాత్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీలను కోరినట్లు గౌరవ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు తెలిపారు.

సీతారామ ప్రాజెక్ట్ కు సంబంధించి నిర్మాణ పనులు చేపట్టిన గుత్తేదారులు, ఉపగుత్తేదారులు చైనాకు చెందిన సాంకేతిక సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం చెల్లింపులు చెయ్యకపోవడం వలన గత రెండు సంవత్సరాలలో ఒక్కసారి కూడా సందర్శన చేయలేదు. దానితో మంత్రి విషయాన్ని సెక్రటరీ ఇరిగేషన్ రాహుల్ బొజ్జ కి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, తెలంగాణ ప్రభుత్వ ఢిల్లీ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉత్పల్ కి మరియు విదేశి మంత్రిత్వ శాఖకు, చైనా సాంకేతిక బృందానికి విసా మంజూరి కోసం ఇరు దేశాలకు చెందిన ఎంబసి అధికారులతో రెండు నెలల నుండి నిరంతరం సమన్వయం చేసుకుంటు వారికి వీసా అనుమతులు ఇప్పించేలా చేయడంలో,

ఇప్పటికి ఆ బృందాలు ప్రాజెక్ట్ కు వచ్చి ప్రత్యక్షముగా పర్యవేక్షిస్తున్నారు.

అనుకున్న ప్రకారం సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లో పంపుహౌస్ లతో పాటు, వైరా లింక్ కెనాల్ పనులు త్వరితతిన పూర్తి చేసి ఈ వానాకాలంలో వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు లిఫ్ట్ చేసి సాగర్ ఆయకట్టు స్థిరీకరణ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పనులు త్వరగా పూర్తయ్యేలా నిధులు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డి కి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలియజేశారు. ఆగస్టు మాసంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా దీనిని ఆరంభించేందుకు నిర్విరామంగా కృషిచేస్తున్నామన్నారు.

అదేవిధంగా చైనా సాంకేతిక నిపుణులు బృందం వీసాల కోసం కృషి చేసిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మరియు ఇతర అధికారులకు కూడా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతును రాజు చేయడమే మోడీ ప్రభుత్వ లక్ష్యం

**వికసిత భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్**

**ప్రజలకు అండగా మోడీ 3.0 బడ్జెట్**

**బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్**



హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 23(అక్షరం న్యూస్):

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవ సారి ఏర్పడ్డాక కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో బడ్జెట్ ప్రవేశ పెట్టడంపై బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం వికసిత భారత్ లక్ష్యంగా పనిచేస్తుందని, దానికి అనుగుణంగా మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా కేంద్ర బడ్జెట్ రూపొందించారని, ముఖ్యంగా దేశానికి అన్నం పెట్టే రైతన్నను రాజు చేయాలనే ఉద్దేశంతో, వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకరావడానికి బడ్జెట్ లో పెద్దపీట వేయడం జరిగిందని సంతోషించారు. మహిళా సాధికారత దిశగా మహిళలను ప్రోత్సహించడం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపారని, బడ్జెట్ లో మహిళలకు అత్యధిక నిధులు కేటాయించడం అందుకు నిదర్శనమన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, మానవ వనరుల అభివృద్ధి, సామాజిక న్యాయం, ఉత్పత్తి సేవలు, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక వసతులు, పరిశోధన అభివృద్ధి, అత్యధిక సంస్కరణలు, తదితర అనేక విషయాలను పరిధిలోకి తీసుకొని కేంద్ర బడ్జెట్ ను రూపొందించాలని, దీని ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేసిన ప్రభుత్వంగా చరిత్రలో నిలుస్తుందని అన్నారు. ఈ బడ్జెట్ ను దేశ ప్రజలు సంతోషంగా స్వాగతిస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు.

# నైపుణ్యానికి పెద్దపీట పేరుతో కార్పొరేట్ల అవసరాలను తీర్చే కుట్ర

**3.06 శాతం నిధులు విద్యారంగానికి సరిపోవు**

**ఉన్నత విద్యను అభ్యసించే వారికి 3 శాతం వడ్డీని ఎత్తివేసి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి.**

**జిల్లా ఉపాధ్యక్షులుయస్. భూపేందర్**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 23/ అక్షరం న్యూస్ : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయాన్ని నిరసిస్తూ రేపు జిల్లా వ్యాప్త నిరసనలకు పిలుపునిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యస్. భూపేందర్ తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు విద్యార్థి లోకానికి తీవ్ర నిరాశ మిగిల్చాయనీ, యువతకు ఉపాధి, నైపుణ్యానికి పెద్ద పీట పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ అవసరాలను తీర్చే మానవ వనరులను తయారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోంది, వృత్తి విద్యా కోర్సులను ప్రోత్సహించడం నూతన జాతీయ విద్యా విధానంలో భాగమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో దేశంలో 1000 ఐటీఐ లను అభివృద్ధి చేసి, కోర్సుల కంటెంట్ కార్పోరేట్ అవసరాలకు తగ్గట్టుగా మార్చి, కార్పోరేట్ కంపెనీల సహకారంతో రానున్న ఐదు సంవత్సరాలలో 20 లక్షల మంది యువతను నైపుణ్యవంతులుగా చేసి ఉపాధి కల్పిస్తామని కేంద్రం చెబుతోందన్నారు. 3 శాతం వడ్డీతో ఉన్నత విద్యను అభ్యసించే వారికి 10 లక్షల రూపాయలు, లక్ష మంది విద్యార్థులకు ఇ-వోచర్లు అందించనున్నట్లు చెబుతున్న ప్రభుత్వం రుణాలకు అర్హత సాధించేందుకు నిర్ధిష్టమైన ప్రమాణాలేంటో తెలిపాలన్నారు. ఉన్నత విద్యను అభ్యసించే వారికి వడ్డీలేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోటి మంది యువతకు 500 టాప్ మల్టీ నేషనల్ కంపెనీలలో ఇంటర్న్షిప్ లకు సిఎస్ఆర్ నిధుల నుండి 5000 నెలవారీ స్టైఫండ్ ఇస్తామని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందని ఇది కార్పోరేట్ అవసరాలను తీర్చే మానవ వనరులను సమకూర్చే కుట్ర అన్నారు. ఉద్యోగాలే ఆర్థికాభివృద్ధికి పునాది అంటూనే ప్రభుత్వరంగలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా ప్రైవేటును ప్రోత్సహించడం సరైంది కాదన్నారు. బడ్జెట్ కేంద్ర విశ్వవిద్యాలయాలు, ఐఐటీలు, కేంద్ర ప్రభుత్వ పాఠశాలలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. బడ్జెట్ పూర్తిగా విద్యార్థులు, యువత భవిష్యత్తును కార్పోరేట్లకు తాకట్టు పెట్టే విధంగా ఉందన్నారు.

## వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి : కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 23/ అక్షరం న్యూస్ : ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఏడవ వార్డులో విజయవంతం చేసేందుకు చొరవ చూపుతున్నామని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. కార్పోరేషన్‌లో ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని ఏడవ వార్డు పద్మశ్రీ హిల్స్ కాలనీలో నిర్వహించిన వన మహోత్సవంలో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. వన మహోత్సవం కార్య క్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని వివరించారు. ఈ మేరకు ప్రజలు సైతం సహకరించి మొక్కలను నాటి సంరక్షించి వృక్ష సంపదను పెంపొందించాలన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్, రాజు యాదవ్, వార్డు అధికారి ఇమ్రాన్, పద్మశ్రీ హిల్స్ కాలనీ ప్రెసిడెంట్ కిషోర్ రెడ్డి, కాలనీవాసులు షోరెడ్డి, మల్లారెడ్డి, సావర్కర్, రాజశేఖర్ రెడ్డి, ప్రదీప్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ ఏడవ వార్డులో బోనాల ఉత్సవాలకు సర్వం సిద్ధం : కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 23/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఏడవ వార్డులో బోనాల ఉత్సవాలకు సర్వం సిద్ధం చేస్తున్నామని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్‌లో బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని పద్మశ్రీ హిల్స్ శ్రీ పోచమ్మ తల్లి ఆలయం వద్ద తగిన ఏర్పాట్ల పనులను చేయించారు. ఈ మేరకు పనులను కార్పొరేటర్ పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బోనాల ఉత్సవాలకు సర్వం సిద్ధం చేస్తున్నామన్నారు. రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ మురుగునీరు, వర్షపునీరు నిలిచిపోకుండా చర్యలు వంటి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ కాలనీ ప్రెసిడెంట్ కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో ప్రజలు భాగస్వాములు కావాలి : మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 23/ అక్షరం న్యూస్ :

నార్సింగి మున్సిపల్ పరిధిలో వన మహోత్సవంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో వన మహోత్సవం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో వృక్ష సంపదను పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ మేరకు ప్రజలందరి భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మెన్ రేఖ యాదగిరి, సీనియర్ నాయకులు మైలారం ప్రదీప్ కుమార్, సాయి కుమార్, విక్రమ్, రాము, అభిలాష్, అధికారులు లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం రైల్వే లైన్ విస్మరించిన కేంద్ర బడ్జెట్

**పోలవరం నిర్వాసితులను పట్టించుకోని కేంద్ర బడ్జెట్.**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూలై 23/అక్షరం న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రాన్ని కనీసం పరిగణలోకి తీసుకోలేదని, కేంద్రం వివక్షతో కూడిన రాజకీయ బడ్జెట్ను ప్రవేశపెట్టిందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు. గత అనేక బడ్జెట్లో అన్యాయం చేసినట్టుగానే, కేంద్ర బీజేపీ సారథ్యంలో ప్రవేశపెట్టిన ఈ మూడవ యూనియన్ బడ్జెట్ లో కూడా భద్రాచలం కొవ్వూరు రైల్వే లైను పట్టించుకోకపోవడం దురదృష్టమని, పక్షపాతానికి నిదర్శనం అని అన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు పరిధిలో ఉన్న నిర్వాసితుల గురించి ఎటువంటి స్పష్టమైన, నిర్దిష్టమైన హామీ లేకపోవడం నిర్వాసితులకు అన్యాయం చేయడమేనని అన్నారు. పోలవరానికి కొన్ని నిధులు కేటాయించడం స్వాగతించ తగిన పరిణామం అన్నారు. అలాగే పోలవరం జాతీయ ప్రాజెక్టుగా గతంలోనే నిర్ణయం జరిగిందనీ, ఆ నిర్ణయంలో భాగంగా కొన్ని నిధులను విడుదల చేయటం అర్షించదగ్గ పరిణామం. కానీ పోలవరం నిర్మాణంలో అత్యంత కీలకమైనటువంటి సమస్య పోలవరం పరిధిలో నిర్వాసితులుగా ఉన్న వారికి నష్టపరిహారం ఇవ్వటంలో కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిర్దిష్టమైన హామీ ఇవ్వలేదని అన్నారు . ఈ సమస్యతో గతం నుండి పోలవరం నిర్వాసిత బాధితులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అలాగే పోలవరం బ్యాక్ వాటర్ వలన భద్రాచలం నియోజకవర్గం, పినపాక నియోజకవర్గం పరిధిలోని మండలాలు, గ్రామాలు ముంపుకి గురవుతున్నాయని, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించడంలో కేంద్రం ఎటువంటి సూచనలు గాని, సలహాలు గాని పాటించలేదని అన్నారు. ఈ విషయమై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చర్చల సందర్భంగా భద్రాచలాన్ని ఆనుకొని ఉన్న ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణ రాష్ట్రం భద్రాచలానికి అనుసంధానం చేసే విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తామని వచ్చిన వార్తల్లో ఎటువంటి స్పష్టత లేదన్నారు. ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రెండు తెలుగు ప్రభుత్వాలు ప్రజల ప్రయోజనాలను పరిరక్షించాలని ఆయన కోరారు. అలాగే ఈ బడ్జెట్ పేదలను కొట్టి పెద్దలకు పెట్టేదిగా ఉన్నదని విమర్శించారు. లాభాలన్నీ కార్పొరేట్ సంస్థలకు, భారాలన్నీ పేద, మధ్యతరగతి ప్రజానీకం పైన వేసేదిగా ఉన్నదని అన్నారు.విభజన చట్టంలో ఉన్న హామీలను పట్టించుకోలేదని విమర్శించారు. పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణ ఆంధ్రప్రదేశ్

రెండో రాష్ట్రాల్లో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఎటువంటి ప్రయత్నాలను ఈ బడ్జెట్ లో ప్రస్తావించలేదని విమర్శించారు. తెలంగాణలో ఉన్న బిజెపి ఎంపీలు తెలంగాణ ప్రజలకు బడ్జెట్లో నిధుల కేటాయింపుకి, పక్షపాతానికి ఏమి సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు.

## వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ

ఖమ్మం/ వైరా జూలై 23 (అక్షరంన్యూస్)



వైరా లయన్స్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ లయన్ చింతోజు నాగేశ్వరరావు సీత దంపతులు వైరాలోని

రెండోవ వార్డులో ఉన్న ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న కీర్తన నాలుగో తరగతి చదువుతున్న శ్యామల ధార్మిక . విద్యార్థిన లను దత్తత తీసుకున్నారు. అందులో భాగంగా మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పిల్లలకు బుక్స్ పెన్నులు అందించారు. 45 మంది పిల్లలకు స్నాక్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకోవడంలో లయన్స్ సభ్యులందరూ ముందుకు రావాలని వారి చదువులకు తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో సెక్రటరీ అబ్బూర్ రమేష్ నూకల శ్రీనివాసరావు చెరుకూరి శ్రీనివాసరావు హనుమాయమ్మ తాటికొండ రాము ఏడు నూతల బుచ్చి రామారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీచర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి





మున్సిపల్ కమిషనర్ వేణు

కౌన్సిలర్ మాదినేనిసునీత

ఖమ్మం వైరా జూలై 23 అక్షరంన్యూస్

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ వేణు ఆధ్వర్యంలో మంగళవారం డ్రై డే కార్యక్రమాన్ని ఐదో వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు బారిన పడకుండా మన పరిసర ప్రాంతాలని శుభ్రంగా ఉంచుకొని మన ఇళ్లల్లో ఉన్న పాత కూలర్లు మరియు ట్యూబులు లో మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి మన పరిసర ప్రాంతాల్లో చెత్త వేయకుండా మనమే జాగ్రత్త వహించాలని ఖాళీ స్థలాలు మురికి నీరు ఉండకుండా చూడాలని డెంగ్యూ మరియు మలేరియా బారిన పడకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. కాలిప్లాట్ లో ఉన్న ముళ్ళకంచులు చెత్త చెదలు తొలగించాలని యాజమాన్యులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్ సైదులు ఐదో వార్డు జవాన్ శ్రీను ఆర్పీ నాగమణి ఆశా వర్కర్ రేణుక మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు

## గుట్కా ప్యాకెట్లు పట్టివేత




హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 23(అక్షరం న్యూస్):

హుజురాబాద్ నుంచి ఆటోలో గుట్కా ప్యాకెట్లను తీసుకొస్తుండగా మంగళవారం భీమదేవరపల్లి క్రాస్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామానికి చెందిన కాసగోని యాకయ్య(ఆటో డ్రైవర్), కందిమల్ల వేణుగోపాల్(కిరాణా షాప్ యజమాని) కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నుంచి ప్రభుత్వం నిషేధించిన గుట్కా ప్యాకెట్లు ఆటోలో తీసుకొస్తుండగా భీమదేవరపల్లి క్రాస్ వద్ద వాహన తనిఖీల్లో భాగంగా పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన గుట్కా ప్యాకెట్ల విలువ సుమారు రూ.18 వేలు ఉంటుందన్నారు. ఆటోను, గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సాయిబాబు తెలిపారు.

## లంబాడీల ఐక్యవేదిక భద్రాద్రి జోనల్ ఇంచార్జి గా బాలు నాయక్..



లైవ్ భద్రాద్రి జోనల్ ఇన్చార్జిగా బాలు నాయక్ ను నియామక పత్రం అందించిన రాష్ట్ర కోఆర్డినేటర్ రమేష్ జాదవ్..

బాలు నాయక్ ను శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు, నేతలు..

ఖమ్మం/ తల్లాడ జులై 23 (అక్షరంన్యూస్)

లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడుడాక్టర్ రాజ్ కుమార్ జాధవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త (చీఫ్ కోఆర్డినేటర్) రమేష్ జాదవ్ గుగులోత్ జాతి వేదికలో భద్రాద్రి జోనల్ (మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం) ల ఇంచార్జి బాధ్యతలు కారేపల్లి మండలానికి చెందిన బాలు నాయక్ కు ఇస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో భద్రాద్రి జోనల్ ఇన్చార్జి బాధ్యతల నియామక పత్రాన్ని రాష్ట్ర కోఆర్డినేటర్ రమేష్ జాదవ్ మంగళవారం మూడు జిల్లాల ఇన్చార్జి బాలు నాయక్ కు నియామక పత్రాన్ని అందజేశారు. గత మూడు సంవత్సరాలుగా ఖమ్మం జిల్లా లైవ్ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన బాలు నాయక్ కు భద్రాద్రి జోనల్ ఇన్చార్జిగా నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లంబాడిల ఐక్యవేదిక భద్రాద్రి జోనల్ ఇన్చార్జి బాలు నాయక్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో మూడు జిల్లాల బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కోఆర్డినేటర్ రమేష్ జాదవ్,రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాధవ్, వివిధ హోదాలో ఉన్న రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. భద్రాద్రి జోనల్ పరిధిలోని ఉన్న మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో అత్యధికముగా గిరిజనులు ఉండడం వలన గిరిజన లంబాడి బిడ్డలంతా ఐక్యమత్యంగా ఉండి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. లంబాడి బంజారా భాషను రాష్ట్ర భాష గా గుర్తించాలని, దేశంలోనే లంబాడి భాషకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని కోరారు.లంబాడీలు జరుపుకునే గోర్ ధర్మ పండగలకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సెలవు దినాలుగా ప్రకటించాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లైవ్ నివేదన పై భవిష్యత్ లో చేయబోయే కార్యక్రమాలకు యువత అండగా ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో లంబాడి ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేయబోయే కార్యక్రమాలపై యువత విస్తృతముగా భాగస్వాములు అవ్వడం పై అవగాహన కలిగించి వారిని జాతి పునర్నిర్మాణం లో బాగాస్వాములను చేసే విధంగా జిల్లా,నియోజకవర్గ, మండల కోఆర్డినేటర్లు, ఇన్చార్జిలు బాధ్యతలు చేపట్టాలని కోరారు. భద్రాద్రి జోనల్ లంబాడిల ఐక్యవేదిక ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన బాలు నాయక్ కు జిల్లా, నియోజకవర్గ, మండల ప్రజాప్రతినిధులు,నాయకులు, యువకులు, లంబాడి బిడ్డలు, గ్రామస్తులు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు..



## అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డు, ఇండ్లు మంజూరు చేయాలి...

### పోడు సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలి...

### కట్టెబోయిన శ్రీనివాస్ సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు...




మహబూబాబాద్ /గార్ల /జులై 23/అక్షరం న్యూస్...

కార్మిక రైతాంగ సమస్యలు పరిష్కరించాలని,నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికి రేషన్ కార్డులు,నిరు పేదలకు ఇచ్చిన మాట ప్రకారంగా ఇడ్లు ఇవ్వాలని,అర్హులైన వారికి పించిన్లు, పోడురైతులకు పోడు హక్కు పత్రాలు ఇవ్వాలని పలు డిమాండ్లతో సిపిఐ పార్టీ గార్ల మండల సమితి ఆద్వర్యంలో స్తానిక తహసిల్దార్ కార్యాలయం ముందు దర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ రవీందర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా పేద ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, గత ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పి మాయ మాటలతో ప్రజలను మోసం చేసిందని అన్నారు.గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని పరిస్థితి మనం చూశాం అన్నారు.ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీ ఆరు గ్యారెంటీలను అర్హులైన వారందరికీ అందించే విధంగా ముఖ్యమంత్రి చొరవ చూపాలని కోరారు. కొంతమంది అధికారులు నిర్లక్ష్యంతో పేద ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అటువంటి వారిపై ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గార్ల మండలంలోని గార్లకు కూతవేటు దూరంలో ఉన్న రాంపురం పాకాల ఏటి పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గత ప్రభుత్వంలో అనేక రాస్తారోకోలు,ధర్నాలు, వినతి పత్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య రాంపురం,మద్దివంచ గ్రామపంచాయతీ ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని బ్రిడ్జి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జంపాల వెంకన్న,పోతుల నరసిమహా రావు, లావుద్య భీముడు, మాగం లోకేష్, శివ,నగేష్,సాయి, దనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 7 వార్డు లో మంగళవారం డ్రైడే కార్యక్రమం..

పాల్గొన్న కౌన్సిలర్ పాణితి ఉషా సైదులు..




ఖమ్మం/వైరా జూలై 23 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 7 వార్డ్ లో మంగళవారం డ్రైడే కార్యక్రమాన్ని అ వార్డు కౌన్సిలర్ పాణితి ఉషా సైదులు మున్సిపల్ సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో పలు ప్రాంతాల్లో తిరిగిన కౌన్సిలర్

ఉషా సైదులు ఇంటి పరిశుభ్రలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎలాంటి వస్తువులలో డబ్బాలలో గుంటలలో పాత టైర్ లలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలని అన్నారు. మన ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉంటే వాటి ద్వారా వ్యాధులు ప్రబులుతాయని దోమలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మంగళవారం డ్రైడే కార్యక్రమంలో భాగస్వామిలై ఇంటి పరిసరాలతో పాటు వార్డును కూడా పరిశుభ్రంగా మనందరం ఉంచుకుందామని

ఉషా సైదులు తెలిపారు. ఈ కార్యక్రమంలోవార్డు అధికారి పద్మా, రజిని, గంట సుజాత, పలువురు మునిసిపాలిటీ సిబ్బంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బడ్జెట్ ప్రతిపాదనలపై కాంగ్రెస్ పెదవి విరుపు

- కాపీ పేస్ట్ బడ్జెట్ అంటూ విమర్శలు
- మిత్రపక్షాలను సంతోష పెట్టే యత్నాలు
- కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ కొట్టబోయారు
- కాంగ్రెస్ నేతలు రాహుల్, ఖర్గే తదితరుల విమర్శలు



న్యూఢిల్లీ,జూలై23( (అక్షరంన్యూస్)

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ నిప్పులు చెరిగారు. ఇది కుర్చీని కాపాడుకునే బడ్జెట్ అని దుయ్యబట్టారు. ఈబడ్జెట్ తన మిత్రపక్షాలను సంతోషపెట్టేలా ఉందని ఆరోపించారు. ఇతర రాష్ట్రాలను పణంగా పెట్టి.. బడ్జెట్‌లో తమ మిత్రపక్షాలకు బూటకపు వాగ్దానాలు చేశారని మండిపడ్డారు. తన స్నేహితులను సంతోషపెట్టడం కోసమే ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారని.. దీని నుంచి అదానీ, అంబానీ ప్రయోజనం పొందుతారని పేర్కొన్నారు. ఎప్పట్లాగే ఈసారి కూడా సామాన్య భారతీయుడికి ఎలాంటి ఉపశమనం లభించలేదని చెప్పారు. ఇదొక కాపీ పేస్ట్ బడ్జెట్ అని.. కాంగ్రెస్ మేనిఫెస్టో, గత బడ్జెట్‌లను కాపీ కొట్టారని ఎక్స్ వేదికగా ఆయన విమర్శించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ తరహాలోనే.. దీనిని ఓ కాపీ పేస్ట్ బడ్జెట్‌గా అభివర్ణించారు. ఈ మోదీ ప్రభుత్వ కాపీక్యాట్ బడ్జెట్.. కాంగ్రెస్ న్యాయ అజెండాను కూడా సరిగ్గా కాపీ చేయలేకపోయిందని ఖర్గే వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. కూటమి భాగస్వాములను మోసం చేసేందుకు, ఎన్డీఏ మనుగడ సాగిచేందుకు మోదీ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో అరకొర డబ్బులు పంచుతోందని ఆరోపించింది. ఇది దేశ ప్రగతికి ఉద్దేశించిన బడ్జెట్ కాదని.. మోదీ ప్రభుత్వాన్ని కాపాడే బడ్జెట్ అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మరో కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం కూడా ఇదొక కాపీక్యాట్ బ్జడెట్ అని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రసంగంలో భాగంగా కాంగ్రెస్ మేనిఫెస్టోని చదివినందుకు నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలను సెటైరికల్ కామెంట్ చేశారు. అప్రెంటిస్‌షిప్ పథకాన్ని కూడా కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 11వ పేజీ నుంచి తీసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలని బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కాపీ కొట్టిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ సీనియర్ నేతలు శశిథరూర్, పి.చిదంబరం అన్నారు. తమ మేనిఫెస్టో నుంచి నిర్మలా సీతారామన్ 'అప్రంటీస్ స్కీమ్'ను కాపీ కొట్టారని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. నిర్మలా సీతారామన్ 'ఇంటెర్న్‌షిప్ స్కీమ్'ను ప్రకటించారు. ఈ స్కీమ్ కింద ఫార్మల్ సెక్టార్‌లో ఫస్ట్‌టైమ్ ఉద్యోగులకు ఒక నెల వేతనం లభిస్తుంది. ఉద్యోగాన్వేషణలో ఉన్న వారు 500 టాప్-కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేయవచ్చు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టే-2024ను ఆర్థిక మంత్రి చదివారని, అందుకు ఆమెను అభినందిస్తున్నానని పి.చిదంబరం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 30వ పేజీలో పేర్కొన్న ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెన్టివ్ (ఇఎఎ)ను నిర్మలా సీతారామన్ బ్జడెట్‌లో చేర్చడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో పేజ్-11లో చెప్పిన 'ఎంప్రటీస్ స్కీమ్'ను కూడా ఆర్థిక మంత్రి బ్జడెట్‌లో ప్రవేశపెట్టారని చెప్పారు. కాంగ్రెస్ మరికొన్ని ఐడియాలను కూడా బ్జడె?ట్‌లో చేర్చారని ఆయన తెలిపారు. అయితే బ్జడెట్‌లో 'ఏంజెల్ టాక్స్'ను నిర్మలా సీతారామన్ రద్దు చేయడాన్ని ఆయన అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లుగా 'ఏంజెల్ టాక్స్'ను రద్దు చేయాలని కోరుతోందని, కాంగ్రెస్ మేనిఫెస్టో 31వ పేజీలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఇదని చెప్పారు. కాగా, సామాన్య ప్రజానీకం సమస్యలపై బ్జడెట్‌లో పరిష్కారం కనిపించలేదని శశిథరూర్ పేర్కొన్నారు. ఎంఎన్ఆర్ఈజీఏ ఊసే లేదన్నారు. ఆదాయ అసమానతల పరిష్కారానికి బ్జడెట్‌లో చేసింది కూడా చాలా తక్కువ అని అన్నారు. ఏంజెల్ ఇన్వెస్టర్లపై పన్ను రద్దు చేయడాన్ని మాత్రం తాము స్వాగతిస్తున్నట్టు చెప్పారు

# అన్ని వర్గాలకు మేలు చేకూర్చేలా బడ్జెట్

### రైతులు, పేదలను ఆదుకునేలా ప్రతిపాదనలు

### ప్రధాని మోడీ ప్రశంసలు



న్యూఢిల్లీ,జూలై23( (అక్షరంన్యూస్)

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ 2024-25 పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. సీతారామన్ పద్దుపై ప్రశంసలు కురిపించారు. మధ్యతరగతి ప్రజలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు స్పష్టం చేశారు. రైతులు, పేదలను దృష్టిలో పెట్టుకుని నిర్మలా సీతారామన్ ఈ పద్దుని రూపొందించారని వెల్లడించారు. ఈ పద్దుతో యువతకు భారీ స్థాయిలో ఉద్యోగావకాశాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. గత పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని,మధ్య తరగతి వర్గం సాధికారత సాధించే విధంగా ఈ బడ్జెట్ ఉందని తెలిపారు. విద్యారంగంతో పాటు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టినట్టు స్పష్టం చేశారు. ఉద్యోగాల కల్పనలో భాగంగా ఎంఎ÷-లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్‌ని తీసుకురావడం చాలా గొప్ప విషయమని అన్నారు. 'గత పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ఈ సారి బ్జడెట్ పూర్తిగా మధ్యతరగతి వర్గానికి మేలు చేసే విధంగా ఉంది. విద్య, నైపుణ్యాభివృద్ధిపై బడ్జెట్లో ప్రాధాన్యత దక్కింది. మహిళలు, వ్యాపారులు, ఓ÷ూఓఇలకూ ఊతం అందించే పద్దు ఇది. యువతకు మేలు చేసే విధంగా ప్రత్యేకంగా ఇన్సెంటివ్ స్కీమ్‌ని తీసుకురావడం చాలా గొప్ప విషయం అని అన్నారు. యువత కోసం ప్రత్యేకంగా రూపొందించిన స్కీమ్‌తో లబ్ది చేకూరుతుందని ప్రధాని వెల్లడించారు. ఈ పథకంలో భాగంగా కొత్తగా ఉద్యోగంలో చేరిన వాళ్లకి ఓ నెల జీతం అడ్వాన్స్‌గా ఇస్తారు. అయితే..ఈ డబ్బుని ఖఈ లో జమ చేస్తారు. రూ.లక్షలోపు జీతం ఉన్న వాళ్లు ఈ స్కీమ్‌కి అర్హులుగా కేంద్రం ప్రకటించింది. దీంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువత దేశంలోని బడా సంస్థల్లో పని చేసే విధంగా ఈ స్కీమ్ ప్రోత్సహించనుంది. మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరవాత ప్రవేశపెట్టిన తొలి బ్జడెట్ ఇది. ఈ పద్దుపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే...ఐటీ శ్లాబ్‌ల విషయంలో మాత్రం పెద్దగా ఊరట ఏమీ దక్కలేదు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

### ఎపి, బీహార్‌ల కోసమే బడ్జెట్ పెట్టారు

### మండిపడ్డ కాంగ్రెస్ తెలంగాణ ఎంపిలు





న్యూఢిల్లీ,జూలై23 (అక్షరంన్యూస్)

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేశారని కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, కడియం కావ్య, గడ్డం వంశీకృష్ణలు అన్నారు. ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల కోసమే బడ్జెట్ పెట్టినట్లు ఉందని విమర్శించారు. వాళ్ల ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకే రెండు రాష్ట్రాలకు కేటాయింపులు చేశారని మండిపడ్డారు. ఢిల్లీ వేదికగా మల్లు రవి మీడియాతో మాట్లాడుతూ... విభజన చట్టం గురించి చాలసార్లు ప్రస్తావించారు కానీ తెలంగాణ అన్న పదం కూడా వాడలేదని ధ్వజమెత్తారు. హైదరాబాద్ మినహా 9 జిల్లాలు వెనుకబడిన జిల్లాలుగా గుర్తించినప్పటికి తెలంగాణకు కేటాయింపులు లేవని.. ఈవిషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించడంలో తమకు అభ్యంతరం లేదు, కానీ తెలంగాణకు కేటాయింపులు లేకపోవడం బాధాకరమని చెప్పారు. పాలమూరు జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి పూర్తిచేయాలని సీఎం, మంత్రులు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని అన్నారు. విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీల ప్రస్తావన లేకపోవడం దారుణమని మండిపడ్డారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని, ఇద్దరు మంత్రులు ఉన్నారు అయిన తెలంగాణకు దక్కింది ఏం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎంపీలు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి బుద్ధిచెప్పాలని అన్నారు. తెలంగాణ హక్కుల సాధనకు అందరూ ఎంపీలు కలిసికట్టుగా పోరాడేందుకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఎంఐఎం ఎంపీలను కలిసి ఉమ్మడి పోరటాలపై చర్చిస్తామని తెలిపారు. తెలంగాణ హక్కుల సాధనకు అలుపులేని పోరాటం చేస్తామని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. తెలంగాణకు కేటాయింపుల్లో కేంద్రంలోని బీజేపీ పూర్తిగా విఫలమైందన్నారు వంశీకృష్ణ. తెలం గాణ ప్రజలకు బీజేపీ ఎంపీలను సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన హామీలపై ఎలాంటి కేటాయింపులు లేవని అన్నారు. బ్జడెట్ లో తెలంగాణ విభజన హామీల ప్రస్తావన లేకపోవడం బాధాకరం అన్నారు.

గత పదేండ్లలో బీజేపీ, బీఆర్ ఎస్ లు రాష్ట్రానికి తీరని అన్యాయం చేశాయన్నారు ఎంపీ వంశీకృష్ణ. మంగళవారం ప్రవేశపెట్టిన బ్జడెట్? పూర్తి పొలిటికల్ బ్జడెట్ అ న్నారు ఎంపీ వంశీకృష్ణ.బీజేపీకి మద్దతిస్తున్నందుకే ఆంధప్రదేశ్,బీహార రాష్ట్రాలకు నిధులు వరద పారించారన్నారు. దేశంలో నిరుద్యోగం భారీగా పెరిగిపోయిం దన్నారు. బడ్జెట్ లో యువతను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. పార్లమెంట్ లో కొట్లాడి తెలంగాణకు నిధులు తెస్తామన్నారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.

# నియంతల పాలనకు లోక్‌పాల్‌తోనే చెక్ !

హైదరాబాద్, జూలై 23 అక్షరంన్యూస్)
తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు విపక్షంలో ఉన్న బిఆర్ఎస్, వైకాపాల తీరు ఒక్కటిగానే ఉంది. ప్రభుత్వంలో ఉండగా అలానే ఉండేది. ఇద్దరి మనస్థత్వాలు ఒక్కటే అన్నది మెల్లగా ఇప్పుడు జనాలకు అర్థం అవుతోంది. అధికారంలో ఉండగా అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించారు. చరిత్రలో నియంతలను చూడకున్నా.. ఎలా ఉంటారో ఈ ఇద్దరినీ చూసిన వారికి అర్థం అయివుంటుంది. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని నయా నియంతలా వ్యవహరించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, వ్యవస్థలను భ్రష్టు పట్టించి.. ఇప్పుడు ఎదురుదాడి విమర్శలో తప్పులను కప్పి పుచ్చుకునే తంటాలు పడుతున్నారు. అందుకే అధికార రుచి మరిగిన ఈ ఇద్దరూ ..మరోమారు అధికారంలో ఉండేలా పథకాల రచన చేసి రాష్ట్రాలను దోచేశారు. ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. పథకాల పేరుతో నగదును దోచి పెట్టారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాల రూపకల్పనతో నగదు బదిలీలు చేశారు. అభివృద్ది పేరుతో అప్పులు చేసి సంపద సృష్టించామని గొప్పలు చెప్పారు. ప్యాలెస్‌లు కట్టుకున్నారు. పేదవాడికి ఓ డబుల్ ఇల్లుకు నానా తంటాలు పడ్డా, తమకు మాత్రం రాజప్రసాదాలు కావాలని భావించారు. ఇంతగా డబ్బును వినియోగించి, ప్రజల చెమటను విలాసాలకు ఉపయోగించేశారు. కరిమింగిన వెలగపండులా ఇప్పుడు పరిస్థితి అంతా డొల్లగా మారింది. ఇద్దరూ అధికారం కోల్పోయారు. కొంత వ్యవధి తేడాల ఇద్దరూ విపక్షం లోకి వచ్చారు. ఇప్పుడు కూడా ఈ ఇద్దరి మనస్తత్వం, కార్యక్రమాలు ఒకేరీతిన ఉన్నాయి. మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిందన్న సామెతలా..చేసిన తప్పులన్నీ చేసినానాయాగీ చేస్తున్నారు. ఎపిలో జగన్ అక్కడంతా అక్రమాలు, అహింస రాజ్యమేలుతున్నాయని గగ్గోలు పెడుతున్నారు. 40 రోజుల్లోనే ఏదో జరిగినట్లు నల్లగుడ్డలు కప్పుకుని మొక్కుబడిగా అసెంబ్లీకి రావడం,పోలీస్ అధికారులపై జులుం ప్రదర్శించ డం కూడా జరిగిపోయాయి. తనకు విపక్ష హోదా ఇవ్వడానికి భయపడుతున్నారని కూడా ఓ రాయి విసిరారు. అధికారంలో ఉన్నా, లేకున్నా హుందాతనం ప్రదర్శించడంలో అటు కెసిఆర్, ఇటు జగన్ ఇద్దరూ విఫలం అయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికార మార్పిడి జరిగిన తర్వాత అప్పట్లో పరిస్థితులు ఎలా ఉండేవో ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలకు అర్థం అవుతోంది. ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు ఇంతగా ఎందుకు దిగజారిపోయారా అని అనుమానం కలుగుతోంది. ఎపిలో జగన్ అధికారంలో ఉండగా ఒక రకమైన భయానక వాతావరణం ఉండింది. బయటకు విమర్శలు చేస్తే....యూ ట్యూబర్లపైనా కేసులు పెట్టి వేధించిన ఘటనలు చూశాం. ప్రజలంతా భయం గుప్పిట్లో బతికారు. జగన్‌తో పాటు ఆయన కోటరీలో ఉన్న వారి వల్ల అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూసింది. తెలంగాణలో కూడా అధికార వ్యవస్థ భ్రష్టుపట్టి పోయింది. ఫోన్ ట్యాపింగ్‌తో ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేశారు. అధికార దుర్వినియోగం విపరీతంగా సాగింది. ప్రగతి భవన్ పేరిట ప్యాలెస్‌ను పోలిన భవనాన్ని నిర్మింపజేసి అందులో నుంచి కాలు బయటపెట్టకుండా కనుసైగలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. అయినా ఆయనతో పాటు కొడుకు, అల్లుడి తీరులో మార్పు కనిపించడం లేదు. పాశ్చాత్తాపం కానరావడం లేదు. బటన్లు నొక్కడం వల్ల మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ నమ్మి అడ్డగోలు పనులు చేశారు. అందుకే జగన్‌ను జనం కసిగా ఓడించినా.. కారణాలు తెలుసుకోలేక పోతున్నారు. ఆత్మ విమర్శల చేసుకోవడం లేదు. రోడ్డెక్కి నానా హంగామా చేయాలని చూస్తున్నారు. అందుకే ప్రజలతో పాటు, అణచివేతకు గురైన నేతలు తమకు ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకుంటూ పగ తీర్చుకోవాలని రగిలిపోతున్నారు. ఇప్పుడు ఘోర పరాజయం పాలయ్యాక కూడా గుణపాఠం నేర్చుకోకుండా నోటికి పని చెబుతున్నారు. ఈ క్రమంలోనే

అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ ఢిల్లీలో ధర్నాకు దిగడానికి వెళ్లారు. పల్నాడులో జరిగిన ఓ వ్యక్తిగత హత్యను తనకు అనుకూలంగా మార్చుకోవాలని చేస్తున్న ప్రయత్నంతో ప్రజల్లో భంగపడ్డారు. ఈ హత్యపై గగ్గోలు పెడుతున్న జగన్ సొంత చిన్నాన్న హత్యను పట్టించుకోవడం లేదు. విచారణకు అడుగడు గునా అడ్డు పడ్డారు. వివేకానంద రెడ్డిని హత్య చేయించిన వారిని ముఖ్యమంత్రిగా జగన్ రక్షించారని ప్రజలు నమ్ముతున్నారు. సొంత చెల్లెళ్లు వైఎస్ షర్మిల, డాక్టర్ సునీతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం లేదు. అందుకే ఆయన సొంత జిల్లా కడపలో కూడా మూడే స్థానాలు వచ్చాయి. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంటి వారు కూడా చావుతప్పి కన్ను లొట్టబోయిన చందంగా ఆరేడు వేల స్వల్ప మెజారిటీ తో గెలిచారు. ఇంత జరిగినా జగన్ వైఖరిలో మార్పు రాకపోవడం ఆశ్చర్యంగా ఉంది. రాజకీయం గా వేసిన తప్పటడుగులను సరిచేసుకోవాలన్న ధ్యాస కానరావడం లేదు. ఇది కెసిఆర్ విషయంలోనూ వర్తిస్తుంది. చేసిన తప్పులను పక్కన పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పార పట్టే పనిలో పడ్డారు. శాసనసభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన జగన్ సభా కార్యక్రమాల్లో పాల్గొనకుండా నియంతలా వ్యవహరి స్తున్నారు. సభకు హాజరయ్యే విషయంలో కెసిఆర్, జగన్‌ల తీరు ఒకేలా ఉంది. తాము ఇద్దరమూ శాశ్వతంగా అధికారంలో ఉంటామని కలలు కన్నారు. అందుకే ప్యాలెస్‌లు కట్టుకున్నారు. ప్రజల ధనంతో విలాసాలు అనుభవించారు. సమాజంలో కల్బెదురుగా హత్యలు చేసిన, చేయించిన ఘటనలు చూశాం. ప్రభుత్వ వ్యతిరేకత ఆధారంగా నే ఇటీవలి కాలంలో ప్రజలు తీర్పు ఇస్తున్నారనడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పు నిదర్శనంగ ఆచూడాలి. అలాగే ఏకపక్షంగా వెళ్లిన మోడీకి కూడా ఓటమి ఎలా ఉంటుందో రుచి చూపారు. గత ఐదేళ్ల పాలనా అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్, జగన్‌లు తమ విధానాలు మార్చుకోవాలి. పాశ్చాత్తాపం ప్రకటించాలి. చేసిన తప్పులకు పడే శిక్షలకు సిద్దంగా ఉండాలి. అధికారంలో ఉండగా చేసిన తప్పులకు శిక్షలు పడాలి. అవి త్వరగా నిర్ధారణ కావాలి. లోక్‌పాల్ వంటి వ్యవస్థను ఏర్పాటు చేస్తేనే పాలకుల అవినీతిని అరికట్టగలం. వ్యవస్థను గాడిలో పెట్టుకోగలం.

# జగన్ ఢిల్లీ టూర్ వెనక రాజకీయ కోణం

**జాతీయ స్థాయిలో నిలబడేందుకు యత్నం**

**ఊతకర్ర కోసం విపక్షాల వైపు చూపు**

అమరావతి,జూలై23(అక్షరంన్యూస్)
ఇంతకాలం ఎపిలో అరాచకాలు జరిగినా పట్టించుకోని జగన్, ఇప్పుడు పల్నాడులో ఓ హత్యతో ఢిల్లీలో తన గళం వినిపించాలని బయలుదేరారు. అయితే ఇందులో ఆయన తన రాజకీయ భవిష్యత్‌ను కూడా వెతుక్కుంటున్నారని అర్థం అవుతోంది. ఉన్న 11 సీట్లతో ఎపిలో ఇప్పటి కిప్పుడు చేసేదేమీ లేదు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను అధిగమించడం కూడా ఇప్పట్లో కష్టమే ఈ క్రమంలో జాతీయ రాజకీయాల్లో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. అలాగే వైసీపీ అధినేత జగగన్ ఇప్పుడు జాతీయ స్థాయిలో తనకు అండగా నిలబడే ఓ పార్టీ కోసం చూసుకుంటున్నారు. ఇప్పటి వరకూ ఆయన కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటిస్తూ వచ్చారు. కానీ ఇప్పుడు బీజేపీ టీడీపీ, జనసేనలతో కలిసిపోవడంతో తనను ఇబ్బంది పెడుతుందని తెలుసు. వివిధ కేసుల విషయంలో టిడిపి వదలబోదు. వచ్చే కొద్ది రోజుల్లో జగన్ పై కేసుల విచారణ ఊపందుకోవడం.. వివేకా హత్య కేసులోనూ కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. అలాగే తనపై కొత్త విచారణలు జరిగే అవకాశం ఉందని కూడా అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో జాతీయ పార్టీ అండ తనకు



అవసరమని నమ్ముతున్నగా చెబుతున్నారు. ఇంతకాలం ఆయన బెయిల్‌పై ఉన్నారు. ఈ కేసుల్లో బెయిల్ ఉంటుందో కూడా తెలియదు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యేందుకు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారని ఢిల్లీ వర్గాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. పార్లమెంట్ సమావేశాలకు ముందు రాజ్ నాథ్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో వైసీపీ ప్రత్యేకహోదా కావాలని అడిగిందని జైరాం రమేష్ ప్రచారం చేశారు. హోదా కోసం వైసీపీ ప్రయత్నిస్తోందని చెప్పేందుకు ప్రయత్నించారు. వైసీపీకి ఆయన పబ్లిసిటీ చేసి పెట్టారు. మరో వైపు గతంలో రాహుల్ గాంధీని, కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తూ రాజ్యసభలో ప్రసంగించే విజయసాయిరెడ్డి ఇప్పుడు పల్లెత్తు మాట అనడం లేదు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడం లేదు.. ఏపీలో షర్మిలను కాంగ్రెస్‌తో కలపకుండా.. ఆమె చంద్రబాబుతో కుమ్మక్కయ్యారని ఆరోపిస్తున్నారు. ఇక్కడే అసలు రాజకీయం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

జగన్ ఢిల్లీ పర్యటనకు ఎంచుకున్న అంశం జాతీయ రాజకీయాలకు సంబంధం లేనిది కానీ మోదీని కలుస్తానని జగన్ చెబుతున్నారు. కానీ తమ ఎన్డీఏ ప్రభుత్వం ఉన్న రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యపై కలుస్తానంటే మోదీ సమయం ఇవ్వడం కుదరదు. రాష్ట్రపతిని కలిసి ఫిర్యాదు ఇచ్చే అవకాశం ఉంది. జగన్ పై సీబీఐ కేసుల్లో విచారణలకు సమయం దగ్గర పడింది. వివేకా హత్య కేసులో సీబీఐ లోతుగా దర్యాప్తు చేస్తే.. ఆయన పేరు కూడా బయటకు వచ్చింది. తాజాగా ఇసుక, మద్యం స్కాముల్లో ఈడీ, సీబీఐ విచారణలకు రంగం సిద్ధమయిందని చెబుతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో మొత్తం అవినీతిని బయట పెట్టి సీబీఐ, ఈడీకి రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఈ కారణంగానే జగన్ తొందరపడుతున్నారని అంటున్నారు. ఢిల్లీలో కలసి వచ్చే పార్టీలని కలుపుకోవాలని జగన్ తన పార్టీ ఎంపీలకు చెప్పారు. జగన్ కు బీఆర్ఎస్ పార్టీ మద్దతు పలుకుతుంది. బీఆర్ఎస్ ను పక్కన పెడితే జాతీయ స్థాయిలో వైసీపీ దగ్గరకు వచ్చి మద్దతు పలికేవారు లేరు. జాతీయ రాజకీయాలకు జగన్ చాలా దూరంగా ఉంటూ వచ్చారు. ఈ కారణంగా ఆయనకు ఢిల్లీలో మిత్రులు లేరు. కానీ కలసి వచ్చే పార్టీల మద్దతు కోరుతామని అంటున్నారు. బహుశా ఇండియా కూటమిలోని పార్టీలే అని ఎక్కువమంది నమ్ముతున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎవరైనా ప్రతినిధి వచ్చి జగన్‌కు మద్దతు పలికే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. జగన్ కాంగ్రెస్ కు దగ్గర అయితే ఎక్కువగా నష్టపోయేది షర్మిలనే. అసలు ఏపీలో రాజకీయ హింస లేదని వారి పార్టీ నేతలే చంపుకున్నారని ఆమె తేల్చేశారు. జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీలో చేయబోయే ధర్నాకు ఇండియా కూటమిపార్టీలు వచ్చి మద్దతిస్తే రాజకీయం సమూలంగా మారినట్లే అనుకోవచ్చు. బీజేపీకి ఆయన ఎదురెళ్లాలని డిసైడయ్యారని భావించవచ్చు. ఆ తర్వాతా ఆయన క్లిష్ట పరిస్థితుల్ని ఎదుర్కొనే అవకాశం ఉన్నా..తనకు సపోర్టుగా ఇతర పార్టీలు ఉంటాయని జగన్ ధైర్యంగా ఉన్నారని చెబుతున్నారు. మొత్తంగా జగన్ రాజకీయం ఇప్పుడు ఏదో వైపునకు మొగ్గాల్సిన పరిస్థితికి వచ్చిందని అనుకోవచ్చు. బిజెపితో కలవడానికి అవకాశం ఎలాగూ లేదు కనుక ..కొంత బలంగా ఉన్న విపక్ష కాంగ్రెస్‌తో కలవడం అనివార్యం కావచ్చు.

# బిఆర్ఎస్ ఎంపిలు బిజెపిలో చేరడం ఖాయమేనా?

**మరోమారు ఊపందుకున్న ప్రచారం**




న్యూఢిల్లీ,జూలై23అక్షరంన్యూస్)
తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన బీఆర్ఎస్ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరిపోయారు. వీరిపై స్పీకర్‌కు, గవర్నర్‌కు ఫిర్యాదు చేసినా లాభం కనిపించడం లేదు. గతంలో టిఆర్ఎస్ చేసిన పనినే ఇప్పుడుఉ కాంగ్రెస్ చేస్తోంది. గతంలో మల్లు భట్టి విక్రమార్కకు విపక్షహోదా లేకుండా చేసి, కాంగ్రెస్ ఎల్పీని విలీనం చేసుకున్నారు. ఇదే నీతిని ఇప్పుడు కాంగ్రెస్ అనుసరిస్తోంది. ఈ క్రమంలో ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో తగులుతున్న షాక్‌లతో కారు పార్టీ కోలుకోలేని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్‌లోకి ఇప్పటికే పదిమంది ఎమ్మెల్యేలు జంప్ అవ్వగా.. మరికొందరు క్యూలో ఉన్నారు. ఇక ఒకేసారి ఇంతమంది ఎమ్మెల్సీలు కారు దిగిపోవడం బీఆర్ఎస్‌కు ఊహించని పరిణామం. ఇవన్నీ ఒకఎత్తయితే.. మరి కొందరు ఎమ్మెల్యేలు ఒకట్రెండు రోజుల్లో గులాబీ పార్టీకి గుడ్ బై చెబుతారని సమాచారం. పార్టీని ఏదో ఒకటి చేసి గాడిన పెట్టాలని అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అనుకున్న ప్రతిసారీ వరుస ఎదురుదెబ్బలే తగులుతుండటం గమనార్హం. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లను చేర్చుకునే పనిలో ఉంటే అటు కేంద్రంలోని బీజేపీ కూడా ఇదే పనిలో పడింది. రాజ్యసభలో బిజెపికి పెద్దగా బలం లేదు. ఈ క్రమంలో లోక్‌సభ ఎంపీలు లేకపోవడంతో ఉన్న రాజ్యసభ సభ్యులను చేర్చుకునే పనిలో నిమగ్నమైంది. ఈ క్రమంలో బీజేపీలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ విలీనం చేయడానికి రంగం సిద్ధమైందని తెలియవచ్చింది. కమలం గూటికి నలుగురు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు చేరుతున్నట్లు ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఒకట్రెండు రోజుల్లో ఈ విలీన పక్రియ ఉంటుందని అంటున్నారు. లోక్‌సభలో బిఆర్ఎస్‌కు ఒక్కటంటే ఒక్క స్థానం కూడా లేదు. విలీనంపై ఢిల్లీలో బీజేపీ పెద్దలతో బీఆర్ఎస్ కీలక నేతలు, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులు ఇటీవల ఒప్పందం చేసుకున్నట్లు బీఆర్ఎస్‌లో చర్చ జరుగు తోంది. ఒకట్రెండు రోజుల్లో విలీనం జరుగుతుందని సమాచారం. ఈ విలీనం తర్వాత ఎమ్మెల్సీ కవిత తీహార్ జైలు నుంచి బయటికి వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బీఆర్ఎస్ నుంచి ప్రస్తుతం రాజ్యసభలో పార్థసారథి రెడ్డి, దామోదర్‌రావు, సురేశ్ రెడ్డి, వద్ధిరాజు రవిచంద్రలు ఎంపీలుగా ఉన్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ నుంచి కేవలం ఇద్దరు రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్‌లు మాత్రమే రాజ్యసభ ఎంపీలుగా ఉన్నారు. దీంతో బీఆర్ఎస్ ఎంపీలును చేర్చుకోవడానికి మంతనాలు చేస్తున్నట్లు ముందే పసిగట్టిన బీఆర్ఎస్.. తమ ఎంపీలను కాంగ్రెస్‌లో చేరకుండా హైకమాండ్ ఎత్తుగడ వేసిందని తెలుస్తోంది. ఇదే జరిగితే బీఆర్ఎస్ బలం పార్లమెంటులో జీరో కానుంది. అయితే ఎంపిలను కాంగ్రెస్‌లోకి వెళ్లకుండా బిజెపిలోకి పంపడం ద్వారా రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నట్లు సమాచారం. ఢిల్లీలో ప్రాతినిధ్యం లేకపోయినా ఫర్వాలేదన్న ఆలోచనలో బిఆర్ఎస్ ఉన్నట్లు చర్చ సాగుతోంది. కవిత కేసును ముగించాలని చూస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

# డీలర్ల ఖాళీల భర్తీకి చొరవ

**కలెక్టర్‌తో చర్చించిన ఎమ్మెల్యే**

కామారెడ్డి,జూలై23(అక్షరంన్యూస్)
రేషన్ షాపులకు డీలర్లు లేక పోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా బియ్యం పంపిణీ చేస్తున్నారు. డీలర్‌కూడా బయోమెట్రిక్ పెట్టాలి. ఎవరి పేరిట షాపు ఉందో వారు బయోమెట్రిక్ చేస్తేనే ఆన్‌లైన్ ఓపెన్‌అవుతుంది. ఇన్‌చార్జి ఉన్న గ్రామాలతో పాటు, రెగ్యులర్‌గా ఉన్న గ్రామాల్లో ఒకే వ్యక్తి బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా బియ్యం పంపిణీకి ఆలస్యం అవుతోంది. ఇన్‌చార్జి ఉన్న షాపుల్లో 2, 3 రోజుల్లో బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈ రోజుల్లో ఎవరైనా లబ్దిదారులు లేక పోతే రేషన్‌తీసుకునే విలులేదు. స్థానికంగా డీలర్ ఉంటే ఉదయం, సాయంత్రం లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేస్తారు. ఇటీవల పలు గ్రామాల ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే రంగంలోకి దిగి ఖాళీల భర్తీకి పూనుకున్నారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో ఖాళీగా ఉన్న 42 రేషన్ షాపుల్లో డీలర్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారు. చాలా గ్రామాల్లో ఏళ్ల తరబడి ఈ సమస్య ఉండగా..లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇన్‌చార్జి డీలర్లతోనే నెట్టుకొస్తుండగా.. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను కలిసి సమస్యను పరిష్కరించాలని సూచించారు. దీంతో పౌరసరఫరాల అధికారులతో మాట్లాడిన కలెక్టర్ ఖాళీగా ఉన్న రేషన్ షాపుల వివరాలను తెలుసుకొని వెంటనే భర్తీ చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం 489 మంది డీలర్లు ఉన్నారు. గతంలో నియమాకమయిన డీలర్ చనిపోవటం, కొందరు వివిధ కారణాలతో వదిలేయటం, అక్రమాలకు పాల్పడిన దృష్ట్యా కొందరిని గతంలో తొలగించటంతో ఖాళీలు ఏర్పడ్డాయి. ఖాళీగా ఉన్న గ్రామాల్లో పక్క గ్రామ డీలర్లకు ఇన్‌చార్జి బాధ్యతలు ఇచ్చారు. కొన్ని షాపులకు 10 ఏళ్లుగా ఇన్‌చార్జి ఉంటున్నారు. స్థానికులు పలుమార్లు డీలర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. కామారెడ్డి, ఎల్లారెడ్డి డివిజన్లలో 2 నియోజక వర్గాలు వస్తాయి. ఈ డివిజన్లలో ఖాళీగా ఉన్న 42 షాపుల డీలర్ల భర్తీ కోసం ఆర్డీవోలు నోటిఫికేషన్ జారీ చేశారు. కామారెడ్డి డివిజన్లో 34, ఎల్లారెడ్డి డివిజన్లో 8 షాపులకు నోటిఫికేషన్ ఇచ్చారు. గ్రామాల వారీగా రిజర్వేషన్లను కూడా ప్రకటించారు. భిక్కనూరు మండలంలో 5, దోమకొండలో 2, కామారెడ్డిలో 8, పాల్వంచలో 2, రాజంపేటలో 5, రామారెడ్డిలో 5, సదాశివనగర్‌లో 4, తాడ్వాయిలో 3, ఎల్లారెడ్డిలో 2, లింగంపేటలో 1, నాగిరెడ్డిపేటలో 5 షాపుల భర్తీకి నోటిఫికేషన్? ఇచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా భర్తీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. బాన్సువాడ రెవిన్యూ డివిజన్ పరిధిలో ని జుక్కల్, బాన్సువాడలో 47 షాపుల్లో కూడా త్వరలోనే భర్తీ చేయనున్నారు.

# చిత్రోదయం

# వరుస ఫ్లాప్‌లతో వరుణ్

**ఫెయిల్యూర్ దర్శకులతో సినిమాలకు ఓకే**



హైదరాబాద్, జూలై 23 ( అక్షరంన్యూస్)

ముకుంద' చిత్రంతో హీరోగా అరంగ్రేటం చేశాడు మెగా హీరో కొణిదెల వరుణ్‌తేజ్. ఆ తరువాత తొలిప్రేమ, ఫిదా వంటి విజయాలతో యూత్‌లో మంచి క్రేజ్‌ను తెచ్చుకున్నాడు. ఇక గద్దల కొండ గణెశిష్‌తో మాస్ హీరో అనిపించుకున్న ఈ కొణిదెల వారసుడు ఎఫ్-2, ఎఫ్-3 చిత్రాలతో మంచి కామెడీ టైమింగ్ వున్న హీరోగా ప్రూవ్ చేసుకున్నాడు. అయితే ఈ మధ్య కాలంలో వరుణ్‌తేజ్ నటించిన ఆపరేషన్ వాలంటైన్, గాండీవధారి అర్జున చిత్రాలు బిగ్గెస్ట్ ఫ్లాప్ చిత్రాలుగా నిలిచాయి. దీంతోపాటు వరుస ఫ్లాప్‌ల తరువాత కూడా ఈ హీరో ఇటీవల ఫ్లాప్ సినిమాలు ఇచ్చిన దర్శకుల సినిమాల్లో నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఆశ్చర్యంగా వుంది. ప్రస్తుతం పలాస దర్శకుడు కరుణ్‌కుమార్ దర్శకత్వంలో మట్కా పేరుతో ఓ సినిమాలో నటిస్తున్నాడు వరుణ్. ఇటీవల శ్రీదేవి సోడా సెంటర్ వంటి డిజాస్టర్ సినిమాను రూపొందించాడు కరుణ్‌కుమార్. దీంతో పాటు వరుణ్ మరో రెండు సినిమాలు అంగీకరించాడు. రవితేజతో టచ్ చేసి చూడు వంటి ఫ్లాప్ సినిమాను తెరకెక్కించిన విక్రమ్ సిరికొండ దర్శకత్వంలో ఓ చిత్రంతో పాటు నితిన్‌తో మ్యాస్ట్రో చిత్రంతో పాటు లైక్ అండ్ షేర్ వంటి ఫ్లాప్ చిత్రాలను రూపొందించిన మేర్లపాక గాంధీ దర్శకత్వంలో సినిమా చేయడానికి అంగీకరించారు. గత మూడేండ్లలో ఎలాంటి హిట్‌లు లేని దర్శకులతో వరుణ్ వరుస సినిమాలు చేయడం అందర్ని ఆశ్చర్యపరుస్తోంది. సాధారణంగా సినీ పరిశ్రమలో హీరోలు సక్సెస్ చుట్టు తిరుగుతుంటారు.

## వరుస సినిమాలతో మీనాక్షి జోరు



హైదరాబాద్, జూలై 23 అక్షరంన్యూస్)

మిస్ ఇండియా మీనాక్షి చౌదరి స్పీడ్ చూస్తుంటే.. వచ్చే ఏడాదికి టాప్ హీరోయిన్ అయి కూర్చునేలా ఉంది. ఆమె లైనప్ అలా ఉంది మరి. 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుపెట్టిన ఈ అందాలభామ.. రెండో సినిమా 'హిట్ 2'తో హిట్ అందుకున్నది. అక్కడి నుంచి అవకాశాలు ఈ ముద్దుగుమ్మకి క్యూ కట్టాయి. తమిళ అగ్రహీరో విజయ్‌కు జోడీగా తాను నటించిన పాన్‌ఇండియా సినిమా సెప్టెంబర్ 5న విడుదల కానుంది. దుల్కర్ సల్మాన్‌కు జోడీగా నటించిన 'లక్కీభాస్కర్' సెప్టెంబర్ 7న విడుదల కానుంది. విశ్వక్‌సేన్‌తో జతకట్టిన 'మెకానిక్ రాకీ' అక్టోబర్ 31న రానుంది. వెంకటేశ్, అనిల్ రావిపూడిల సినిమాలో కూడా మీనాక్షి చౌదరే కథానాయిక. వీటితోపాటు వరుణ్‌తేజ్ 'మట్కా'. ఈ లైనప్ గురించి మీనాక్షిని అడిగితే 'అంతా గాడ్ గ్రేస్. పైగా చేస్తున్నవన్నీ పాన్ ఇండియా సినిమాలే. ఓ వైపు ఆనందంగా.. మరోవైపు భయంగా ఉంది. అటు యంగ్‌స్టర్స్‌తోనూ, ఇటు సీనియర్ హీరోలతోనూ చేసే ఛాన్స్ బహుశా నాకే దక్కిందేమో..' అంటూ ఆనందం వెలిబుచ్చింది మీనాక్షి చౌదరి.

## పాత్రకు ప్రాధాన్యం ఉన్న పాత్రలనే చేస్తా: నటి అంజలి



జూలై 23 అక్షరంన్యూస్)

వరుస సినిమాలు, వెబ్‌సిరీస్‌లతో అలరిస్తున్నారు నటి అంజలి. తాజాగా 'బహిష్కరణ' సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే ఇందులోని ఇంటిమేట్ సీన్స్‌పై స్పందించారు. 'కెరీర్ ప్రారంభం నుంచే నాకు మంచి పాత్రలు వచ్చాయి. నా పాత్రకు ప్రాధాన్యం ఉన్న ప్రాజెక్ట్‌లనే ఎంచుకున్నాను. ప్రతీ సినిమాకు హోమ్ వర్క్ చేస్తాను. కొన్ని సినిమాల కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నాను. యాక్షన్ సన్నివేశాలు కూడా డూప్ లేకుండా చేస్తాను. 'నవరస' సిరీస్ చేసినప్పుడు కాస్ట్యూమ్ కారణంగా కొన్ని గంటలపాటు వాష్‌రూమ్‌కు కూడా వెళ్లలేదు. 'బహిష్కరణ'లో ఇంటిమేట్ సన్నివేశాలు చేసే సమయంలో అందరినీ బయటకు పంపి వాటిని చిత్రీకరించారు. అయినా ఆ సీన్ చేసే సమయంలో కొంచెం గందరగోళానికి గురయ్యాను. ఇప్పటివరకు ఇలాంటివి చేయలేదు. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' మంచి సినిమా. నా పాత్రకు నేను ఎంతవరకు న్యాయం చేయగలను అనేది నా చేతిలో ఉంటుంది. సినిమా ఫలితం విషయంలో నేనేం చేయలేను. నా పాత్రకు అనుకున్నదానికంటే మంచి స్పందన వచ్చింది. 'సోషల్ మీడియాలో వచ్చే నెగెటివిటీ గురించి పట్టించుకోను. నా గురించి ఎవరైనా తప్పుగా రాసినప్పుడు చదివి బాధపడతాను. కానీ వెంటనే మర్చిపోతాను. ఇతరుల కోసం పనులు చేయడం మానేశాను. నా పెళ్లిపై కూడా ఎన్నో వార్తలు వచ్చాయి. అలా వస్తున్నాయని నేను పెళ్లి చేసుకోలేను కదా. సమయం వచ్చినప్పుడు చేసుకుంటాను' అని చెప్పారు.

# ది ఫ్యామిలీ మాన్ మూడో సీజన్‌కు సన్నాహాలు

హైదరాబాద్, జూలై 23 జూలై 23 అక్షరంన్యూస్)

రాజ్, డీకే దర్శకత్వంలో వచ్చిన వెబ్ సిరీస్ 'ది ఫ్యామిలీ మాన్' చాలా పెద్ద విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇంతకు ముందు ఈ వెబ్ సిరీస్ రెండు సీజన్ లు వచ్చింది, ఇప్పుడు మూడో సీజన్ కి సమాయత్తం అవుతోంది. ఇందులో మనోజ్ బాజ్ పాయ్, ప్రియమణి జంటగా నటించిన విషయం కూడా తెలిసిందే. మనోజ్ బాజ్ పాయ్ ఇందులో ఒక స్పై గా కనపడతారు, అతను చేసిన శ్రీకాంత్ తివారి పాత్ర ప్రతి ఇంట్లో సుపరిచితం అయిపోయింది అంటే, ఆ పాత్రలో మనోజ్ అంతగా మమేకం అయిపోయారు. ఈ వెబ్ సిరీస్ రెండో సీజన్ లో సమంత రూత్ ప్రభు ఒక విలన్ పాత్రలో అదరగొట్టింది అనే చెప్పాలి. అలాగే ఇప్పుడు ఈ మూడో సీజన్ లో ఆమె ఉందొ లేదో తెలియదు కానీ, చిత్రీకరణ మాత్రం లండన్ లో చేస్తున్నారని భోగట్టా. ఎందుకంటే తెలుగు నటులు సందీప్ కిషన్, మురళి శర్మలు ఇద్దరూ ఈ మూడో సీజన్ లో కనిపిస్తారని అంటున్నారు. సందీప్ కిషన్ మొదటి సీజన్ లోనే కనిపించాడు, మళ్ళీ ఈ మూడో సీజన్ లో అతని పాత్ర ఎక్కువ ఉంటుందని అంటున్నారు.ఆగస్టు 15 నుండి సందీప్ కిషన్, మురళి శర్మ లు లండన్ ఈ 'ఫ్యామిలీ మాన్' చిత్రీకరణకు వెళుతున్నట్టుగా భోగట్టా. సందీప్ కిషన్ ఇప్పుడు తెలుగు సినిమా 'మజాకా' చిత్రీకరణతో బిజీగా వున్నాడు. అయితే ఇప్పుడు ఆ సినిమాకి కొంతకాలం గ్యాప్ ఇచ్చి, ఈ 'ఫ్యామిలీ మాన్' చిత్రీకరణకు లండన్ వెళుతున్నట్టుగా తెలిసింది. అతనితో పాటు మురళి శర్మ కూడా చిత్రీకరణలో పాల్గొంటున్నట్టుగా తెలిసిందే. రాజ్, డీకేలు సందీప్ కిషన్ కి స్నేహితులు అనే విషయం అందరికీ తెలిసిన విషయమే. సందీప్ కిషన్ నటించిన తమిళ సినిమా 'రాయన్' ఈ నెల 26న విడుదల అవుతోంది. ధనుష్ కథానాయకుడిగా, దర్శకుడిగా చేస్తున్న ఈ సినిమాలో సందీప్ కిషన్ ఒక ముఖ్య పాత్రలో కనపడనున్నాడు. ఇది తమిళం, తెలుగులో ఒకేసారి విడుదలవుతోంది.

# ఎన్టీఆర్ మంచి డ్యాన్సర్

**కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ ప్రశంసలు**



జూలై 23 అక్షరంన్యూస్) ఎన్టీఆర్ అద్భుతమైన డ్యాన్సర్ అంటూ ప్రముఖ కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ ప్రశంసలు కురిపించారు. తాజాగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఎదురైన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆ హీరోను కొనియాడారు. ఎన్టీఆర్‌తో కలిసి పనిచేయడంపై ఆనందాన్ని వ్యక్తంచేశారు. 'దేవర'లోని ఓ గీతానికి నేను నృత్యరీతులు సమకూర్చా. అందులో క్లిష్టమైన స్టెప్పుల్లేవు. చాలా సింపుల్‌గా కంపోజ్ చేశా. ఎన్టీఆర్ స్వీట్ డ్యాన్స్ అదిరిపోతుంది. మీరంతా తప్పక ఎంజాయ్ చేస్తారు' అని అభిమానుల్లో ఆసక్తి రేకెత్తించారు. బాస్కో- సీజర్ ద్వయానికి సినీ అభిమానుల్లో విశేషమైన క్రేజ్ ఉండేది. 'జిందగీ నా మిలేగీ దొబారా'లోని సెనోరిటా పాటకుగానూ 2011లో ఈ ద్వయం జాతీయ అవార్డు అందుకుంది. తెలుగులో 'శ్రీమంతుడు', 'ధ్రువ' తదితర చిత్రాల్లోని పాటలకు కొరియోగ్రఫీ చేశారు. 2016 నుంచి వారిద్దరూ వేర్వేరుగా పని చేస్తున్నారు. ఓవైపు కొరియోగ్రాఫర్‌గా సాగుతూనే 'రాకెట్ గ్యాంగ్' చిత్రంతో దర్శకుడిగా మారారు బాస్కో. ఇటీవల విడుదలై నెట్టింట ట్రెండింగ్‌లో నిలిచిన 'తోబా తోబా' (బ్యాడ్ న్యూజ్) సాంగ్ బాస్కో కొరియోగ్రఫీ చేసిందే. చాలాకాలం తర్వాత తెలుగులో 'దేవర'కు వర్క్ చేశారు. త్వరలోనే ఆ పాట రిలీజ్ కానుంది. ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న పాన్‌ఇండియా చిత్రమిది. జాన్వీ కపూర్ హీరోయిన్. తొలి భాగం సెప్టెంబరు 27న ప్రేక్షకుల ముందుకురానుంది.

# సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ కోడి రామకృష్ణ

**జయంతి సందర్భంగా పలువురు నివాళి**



జూలై 23 అక్షరంన్యూస్) తెలుగు సినిమా చరిత్రలో దర్శకుడు కోడి రామకృష్ణది ఓ ప్రత్యేకస్థానం. ఎన్నో అణిముత్యాల లాంటి చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు. ఆయన చిత్రాల్లో ఎన్నో కమర్షియల్ బ్లాక్ బస్టర్లు వున్నాయి. దర్శకరత్న దాసరి నారాయణరావు శిష్యుడిగా.. గురువుకు తగ్గ శిష్యుడిగా ఆయన ఎంతో పేరు తెచ్చుకున్నారు. ప్రతాప్ ఆర్ట్స్ అధినేత కే.రాఘవ నిర్మించిన తొలిచిత్రం 'ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య' చిత్రంతో దర్శకుడిగా రంగ ప్రవేశం చేశాడు. ఆ తరువాత ఆయన వరుస సినిమాలతో బిజీ అయిపోయారు.ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లతో పాటు, యాక్షన్ చిత్రాలు, రాజకీయ నేపథ్య చిత్రాలు, ఫిక్షన్ పాంటసీ, థ్రిల్లర్ ఇలా అన్ని తరహా చిత్రాల్లో ఎన్నో బ్లాక్‌బస్టర్ రూపొందిచాడు. ఏ జోనర్ అయినా కోడి రామకృష్ణ సినిమా అంటే అప్పట్లో ఓ క్రేజ్.. చిన్న సినిమాలను పెద్ద విజయాలుగా నిలిపిన ఘనత ఆయనది. ఎ.ఎన్.ఆర్, కృష్ణంరాజు, చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున, రాజశేఖర్ వంటి హీరోలతో సంచలన విజయాల సాధించిన చిత్రాలను తెరకెక్కించి? తన దర్శకత్వ మార్క్‌ను అందరి హృదయాల్లో ముద్ర వేశాడు. ఇప్పటి వరకు ఏ దర్శకుడికి లేని విజయాలు కోడి రామకృష్ణకు సొంతం చేసుకున్నాడు.

కేవలం హీరోయిజమే కాకుండా అంకుశం వంటి చిత్రంలో రామిరెడ్డి, భారత్ బంద్ చిత్రంలో కాస్ట్యూమ్ కృష్ణ వంటి వాళ్లతో విలనిజాన్ని సరికొత్త యాంగిల్‌లో ఆవిష్కరించాడు. ఇప్పుడున్న టెక్నాలజీతోనే కాకుండా అప్పట్లోనే ఆయన విఎఫ్ఎక్స్, గ్రాఫిక్స్ అంతంత మాత్రంగా వున్న సమయంలో దేవిపుత్రుడు, అమ్మోరు, అరుంధతి వంటి ఘన విజయాలతో అందర్ని అబ్బురుపడేలా చేశాడు. దాదాపు 120కి పైగా చిత్రాలకు దర్శకత్వం వహించిన కోడి రామకృష్ణ శతాధిక దర్శకుడిగ అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేశాడు. అలాంటి దర్శక దిగ్గజం జయంతి సందర్భంగా ఆయనను నేటి దర్శకులందరూ గుర్తు చేసుకోవాలి. ఇక ప్రస్తుతం కోడి రామకృష్ణ వారసులుగా ఆయన కూతుళ్లు కోడి దివ్య, కోడి ప్రవళిక, దీప్తిలు నిర్మాతలుగా సినిమాలు నిర్మిస్తున్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచి మంచి సినిమాలు నిర్మించాలనే సంకల్పంతో వున్నారు.

# పంద్రాగస్ట్ సినిమాల విడుదల

జూలై 23 అక్షరంన్యూస్)

వరుస సెలవుల కారణంగా నిర్మాతల ఉత్సాహం

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదలయ్యే సినిమాల సంఖ్య పెరుగుతోంది. ఆగస్టు 15న ఇండిపెండెన్స్ డే సెలవు రోజు. ఆ తర్వాత శుక్ర, శని, ఆదివారాలు. సోమవారం రాఖీ పండుగ కావటంతో నిర్మాతలు సినిమాల విడుదలకు మొగ్గుచూపుతున్నారు. తొలుత ఇదే తేదీన అల్లు అర్జున్- సుకుమార్ 'పుష్ప 2 ది రూల్' సినిమా విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే రీ షూట్స్ కారణంగా ఈ సినిమా డిసెంబర్ 6కి వాయిదా పడింది. దీంతో చిన్న, మీడియం రేంజ్ బడ్జెట్ సినిమాలు ఆగస్టు విడుదలకు పోటీ పడుతున్నాయి. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా నటిస్తున్న సినిమా 'డబుల్ ఇస్మార్ట్'. 2019లో ఇచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' మూవీకి ఇది సీక్వెల్. సంజరుదత్ విలన్‌గా నటిస్తున్న 'డబుల్ ఇస్మార్ట్' మూవీ ఆగస్టు 15న విడుదల కానుంది. అలాగే నివేదా థామస్, ప్రియదర్శి ముఖ్యపాత్రల్లో నటిస్తున్న '35 ఇది చిన్న కథ కాదు' మూవీ కూడా అదే తేదీన విడుదల అవుతోంది. 'మ్యాడ్' సినిమాతో తెరంగ్రేటం చేసిన ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ హీరోగా వస్తున్న రెండో సినిమా 'ఆరు' కూడా అదే రోజున విడుదల అవుతోంది. తాజాగా ఈ లిస్టులోకి 'మిస్టర్ బచ్చన్' మూవీ కూడా వచ్చి చేరింది. హరీశ్ శంకర్ దర్శకత్వంలో రవితేజ హీరోగా నటిస్తున్న సినిమా రూపుదిద్దుకుంది. బాక్సా ఫీసు వద్ద రామ్, రవితేజ ఇద్దరూ పోటీపడటం ఇది రెండోసారి. 2021లో రామ్ పోతినేని 'రెడ్' మూవీ, రవితేజ 'క్రాక్' మూవీ కూడా సంక్రాంతికే విడుదలై హిట్టుగానూ బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. కోలీవుడ్‌లో విక్రమ్ హీరోగా తెరకెక్కిన 'తంగలాన్' మూవీ కూడా ఆగస్టు 15నే విడుదలవు తోంది. మాళవిక మోహనన్ ముఖ్యపాత్రలో నటించారు.

